ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

నీటి సమస్యలపై టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు : పొన్నం ప్రభాకర్



● 2లో

ఆదివారం 14 ఏప్రిల్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 23 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# కేంద్రంలో కాంగ్రెస్సే!

**ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చేది మా పార్టీనే**
**బీఆర్ఎస్ ఉనికి చాటే పరిస్థితి కూడా లేదు: రేవంత్‌రెడ్డి**
**ముఖ్యమంత్రి సమక్షంలో జోరుగా పార్టీలోకి చేరికలు**
**బీజేపీ నేతలు పులిమామిడి రాజు, జలంధర్‌రెడ్డి కాంగ్రెస్‌లోకి**
**మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, బీఆర్ఎస్ నేత ముద్దగోని..**
**'ఘట్‌కేసర్' చైర్‌పర్సన్ పావని, మరో కౌన్సిలర్ సైతం**

**హైదరాబాద్, ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్)**
పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ ఢంకా మోగించి అధికారంలోకి రాబోతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ కనీసం ఉనికిని చాటుకునే పరిస్థితి కూడా లేదని వ్యాఖ్యానించారు. శనివారం సీఎం సమక్షంలో కాంగ్రెస్‌లోకి ప్రతిపక్ష పార్టీల నుంచి జోరుగా చేరికలు కొనసాగాయి. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు ఆకర్షితులైన అన్ని వర్గాల వారు పార్టీలో చేరేందుకు మొగ్గు చూపుతున్నారన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని హామీనిచ్చారు. మక్తల్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ నేత జలంధర్‌రెడ్డి, ఆ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి పులిమామిడి రాజు వేర్వేరుగా

➤ మిగతా 2లో..



## మా ఎమ్మెల్యేలకు రూ.50 కోట్లు

# ఆఫర్ చేశారు..

### బీజేపీపై సిద్ధరామయ్య సంచలన ఆరోపణలు



**హైదరాబాద్, ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్)**
భారతీయ జనతా పార్టీపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు దక్షిణాది రాష్ట్రంలో 'ఆపరేషన్ కమలం' చేపట్టాలని బీజేపీ ప్రయత్నిస్తోందన్నారు. ఇందుకోసం రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికి రూ.50 కోట్లు ఆఫర్ చేసిందని ఆరోపించారు. శుక్రవారం ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సిద్ధరామయ్య ఈ వ్యాఖ్యలు చేశారు.గత ఏడాది కాలంగా బీజేపీ నా (కాంగ్రెస్) ప్రభుత్వాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తోంది. మా ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికి రూ.50 కోట్లు ఆఫర్ చేసింది. అయితే, వారి ప్రయత్నాలు విఫలమయ్యాయి. మా ఎమ్మెల్యేలు ఒక్కరు కూడా పార్టీని వీడరు. నా నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్ల పూర్తి పదవీకాలాన్ని పూర్తి చేస్తుంది' అని సిద్ధరామయ్య చెప్పుకొచ్చారు.అదే సమయంలో లోక్‌సభ ఎన్నికల్లో తమకు 400పైగా సీట్లు వస్తాయంటూ బీజేపీ చేస్తున్న ప్రచారంపై కూడా సిద్ధరామయ్య స్పందించారు. ఈ ఎన్నికల్లో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ఎన్డీయేకు తగినన్ని సీట్లు రావని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా విపక్ష 'ఇండియా' కూటమికి పూర్తి మెజారిటీ రాకపోవచ్చన్నారు. కర్ణాటక రాష్ట్రంలో తమ పార్టీ 15 నుంచి 20 లోక్‌సభ స్థానాల్లో విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఇక దుమ్మురేపుడే.. దమ్ము చూపుడే!

### చేవెళ్ల సభతో తడాఖా చూపిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
### కాంగ్రెస్, బీజేపీలకు అల్టిమేటం
### అసలు సినిమా ముందుందని సంకేతమిచ్చిన గులాబీ బాస్

**హైదరాబాద్, ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్)**
'బీఆర్ఎస్ పని అయిపోంది.. అది ఇగ లేసుడు కష్టం' అని సోషల్ మీడియా వేదికగా కొనసాగుతున్న ప్రచారాన్ని, ఆడుతున్న మైండ్‌గేమ్‌ను, జరుగుతున్న దుష్ప్రచారాన్ని చేవెళ్లసభ ద్వారా కేసీఆర్ తునాతునకలు చేశారు. బీఆర్ఎస్ పని అయిపోలేదని, సినిమా ముం దుందనే స్పష్టమైన సంకేతం ఇచ్చారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా తాము ప్రజల గొంతుకగా నిలబడతామని నిరూపించారు. చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో బహిరంగ సభ ద్వారా గులాబీ దళపతి శనివారం ఎన్నికల

➤ మిగతా 2లో..




# విపక్ష నేతలు అజ్ఞానులు

**ఆ మాటంటే ఓ నేతను ఉద్దేశించేనంటారు**
**గేమర్స్‌తో ప్రధాని మాటామంతీ**
**కాంగ్రెస్ పార్టీకి భజన చేస్తున్న ఎంఐఎం**
**బీజేపీ ప్రజాదరణ చూసి ఒవైసీకి భయం**
**అందుకే హస్తంతో దోస్తీ: కిషన్‌రెడి**

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13: ప్రతిపక్ష నేతలు అజ్ఞానులని ప్రధాని మోదీ ఎద్దేవాచేశారు. ఆ మాటంటే... ఒకానొక నాయకుడి (రాహుల్‌గాంధీ)ని ఉద్దేశించే అన్నానని అనుకుంటారని వ్యాఖ్యానించారు. వీడియో గేమ్స్‌కు పలువురు బానిసలు కావడంపై ఆవేదన వ్యక్తం చేశారు. శనివారమిక్కడ ప్రముఖ గేమర్స్ నమన్ మాథుర్ (మోర్టల్), అనిమేశ్ అగర్వాల్ (థగ్), అంశు బిష్ఠ (గేమర్‌ఫ్లీట్), గణేశ్ గంగాధర్ (ఎస్‌క్రాసీ), తీర్థ మెహతా (జిసిటిర్థ్), పాయల్ ధరే (పాయల్ గేమింగ్), మిథిలేశ్ పటాంకర్ (మిత్‌ప్యాట్)తో ఆయన పిచ్చాపాటీగా సంభాషించారు. నైపుణ్య సంబంధ గేమ్స్‌కు, వేగంగా డబ్బు సంపాదించే

➤ మిగతా 2లో..



# జగన్‌పై రాళ్ల దాడి

**ఎడమవైపు కనుబొమ్మపై గాయం**
**ఏపీ సీఎం బస్సుయాత్రలో అగంతకుల చర్య**
**ఖండించిన బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్**
**దోషులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**



**హైదరాబాద్, ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్)**
'మేమంతా సిద్ధం' బస్సుయాత్రలో చురుగ్గా పాల్గొంటున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై గుర్తు తెలియని వ్యక్తులు శనివారం రాళ్లదాడికి తెగబడ్డారు. విజయవాడలోని సింగ్‌నగర్ ప్రాంతంలో దాభాకొట్ల సెంటర్ వద్ద ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో సీఎం జగన్‌కు ఎడమ కంటి పైభాగంలో గాయమైంది. రాయి దెబ్బకు 'వై' ఆకారంలో కనుబొమ్మపైన శరీరం చిట్లిపోయింది. జగన్‌తోపాటు ఆయన పక్కనే ఉన్న ఎమ్మెల్యే వెల్లంపల్లి సైతం గాయపడ్డారు. దుండగులు గుల్లేరుతో గురి తప్పకుండా కొట్టినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. బస్సు పైనుంచి జగన్ ప్రజలకు అభివాదం చేస్తున్నప్పుడు ఈ దాడి జరిగింది. గాయం తగిలిన వెంటనే బస్సులోని వైద్య సిబ్బంది జగన్‌కు ప్రథమ చికిత్స చేశారు.

➤ మిగతా 2లో..

## రెండు రోజుల్లోనే

# ధాన్యం డబ్బులు

**ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి –ఇప్పటికే 6,919 కేంద్రాల ఏర్పాటు**
**అన్నీ సరిగా ఉంటేనే మద్దతు ధర –నిబంధనలు ఉల్లంఘించే మిల్లర్లపై చర్యలు**
**సివిల్ సైప్లై కమిషనర్ డీఎస్ చౌహాన్**

**హైదరాబాద్, ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్)**
రైతులకు ధాన్యం డబ్బులను రెండు రోజుల్లోనే చెల్లించేందుకు ప్రయత్నిస్తున్నట్టు పౌరసరఫరాల సంస్థ కమిషనర్ డీఎస్ చౌహాన్ తెలిపారు. ధాన్యం కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, రైతులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. 7,149 కేంద్రాలకు గానూ ఇప్పటికే 6,919 కేంద్రాలను ప్రారంభించి 1.87 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్టు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లు, ఏర్పాట్లపై శనివారం ఆయన సివిల్‌సైప్లై భవన్‌లో విలేకరులతో

➤ మిగతా 2లో..




## వరికి రూ.500ల బోనస్‌పై విధి విధానాలు రూపొందిస్తున్నాం.. శ్రీధర్ బాబు

**హైదరాబాద్, ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్)**
తెలంగాణ రైతాంగానికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ గుడ్ న్యూ్స చెప్పారు. వరి ధాన్యానికి రూ.500ల బోనస్‌పై విధి విధానాలు రూపొందిస్తున్నామని తెలిపారు. శనివారం మంత్రి శ్రీధర్ బాబు మీడియా ప్రతినిధితో మాట్లాడుతూ ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన గ్యారంటీలన్నీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. కావాలనే ప్రభుత్వంపై బీఆర్ఎస్, బీజేపీలు కుట్ర పూరితంగా బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు.పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కుట్ర చేస్తున్నాయన్నారు. అసలు బీఆర్ఎస్, బీజేపీ మాకు పోటీయే కాదని అన్నారు. రాష్ట్రంలో 12 సీట్లలో తాము జెండా ఎగరేయబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ వేగవంతంగా జరుగుతోందని అన్నారు. ఇందులో ఎవరున్నా బయటకు వస్తారని చెప్పారు. తమ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడబోదని అన్నారు. అలాంటి సంస్కృతి తమకు లేదని వెల్లడించారు.



# ఇక దుమ్మురేపుడే.. దమ్ము చూపుడే!

శంఖారావం పూరించారు. కాంగ్రెస్, బీజేపీకి అల్టిమేటం జారీచేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ చేసిన మార్పు ప్రచార మాయావలలో చిక్కి తామేం కోల్పోయామో ప్రజలు ఇప్పుడిప్పుడే అర్థం చేసుకుంటున్నారని, కొత్తవి ఇయ్యకపోయినా, ఉన్నవి ఊడగొట్టిరి అనే ధర్మాగ్రహం ప్రజల్లో పెల్లుబుకుతున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

నాలుగున్నర నెలలకే

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఈ నాలుగున్నర నెలల కాలంలో వచ్చిన 'మార్పు' పెనుముప్పుగా పరిణమిస్తున్న ఉదంతాలు అనేకం చోటుచేసుకున్నాయని, చేవెళ్ల బహిరంగ సభలో పాల్గొన్న జనాభిప్రాయం కూడా అదేనని చెప్పకనే చెప్పింది. ఒక్క చేవెళ్లలోనే కాదు, యావత్ రాష్ట్ర ప్రజల అభిప్రాయం అదేనని చెప్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లోనే మోసం జరిగిందని, ఈసారి అలా జరగకూడదన్న నిశ్చితాభిప్రాయంతో ప్రజలు ఉన్నారని స్పష్టమైనది. చేవెళ్లలో భూముల ధరలు పడిపోవడం, రియల్ ఎస్టేట్ మందగించడం, అభివృద్ధి ఆగిపోవడం, పరిశ్రమలు రాకపోవడం వంటి అంశాలు తమ ఆదాయ మార్గాలపై ప్రభావం చూపు తున్నాయని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

అసమర్థతపై సమరశంఖం

కరువు పరిస్థితులను అంచనా వేయలేని కాంగ్రెస్ అసమర్థతపై కేసీఆర్ సమరశంఖం పూరించారని, పార్లమెంట్ ఎన్నికల కోడ్‌పేరుతో ప్రభుత్వం తప్పించుకునే ఎత్తుగడపై కేసీఆర్ కత్తిదూశారని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలు విషయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు రోజుకోచోట ఇష్టారీతిగా మాట్లాడి దొరికిపోతున్నారని, రైతుబంధు అడిగితే చెప్పుతో కొడ్తా అనడం, ఆదుకోమంటే అంతుచూస్తామని బెదిరించడం, ఉపాధి కల్పించాలన్న చేనేత కార్మికులను నిరోధ్‌లు అమ్ముకోవాలని అవమానించడం వంటి ఘటనలను ఉదాహరణలుగా చూపిస్తున్నారు. ప్రజలిచ్చిన అధికారాన్ని వారి మేలు కోసం కాకుండా ప్రతీకార రాజకీయాలకు వాడుకుంటున్నారన్న అసంతృప్తి ప్రజల్లో వ్యక్తమవుతున్నది.

మైండ్‌గేమ్‌కు మైండ్‌బ్లాంక్

పార్లమెంట్ ఎన్నికల ప్రచారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలా సుద్దులు చెప్పినట్టు ఉండదని, ముక్కుమీద గుద్దినట్టే ఉంటుందని కేసీఆర్ స్పష్టమైన సంకేతాలు ఇచ్చారని, అలా ఇవ్వడం ద్వారా బీఆర్ఎస్ పార్టీ తన పూర్వపు ఉద్యమ రూపాన్ని పునరావిష్కరణ చేసుకున్నదని తెలంగాణ సమాజం అభిప్రాయపడుతున్నది. అందులో చేవెళ్ల సభ తొలి అడుగు మాత్రమేనని అంటున్నది. ప్రభుత్వ దుష్ప్రచారానికి చేవెళ్ల సభ ద్వారా కేసీఆర్ చెక్‌పెట్టారని, సినిమా ముందుందన్న విషయాన్ని స్పష్టంగా చెప్పారు. అధికారం ఉన్నా, లేకున్నా తెలంగాణ ప్రయోజనాలే తనకు ముఖ్యమని చేవెళ్ల వేదికగా కేసీఆర్ విస్పష్టంగా చెప్పారు. నిజానికి చేవెళ్ల సభకు జనంరారని కాంగ్రెస్ కలలుగన్నది. నగరం చుట్టుపక్కల ప్రాంతాల్లో స్థానిక నాయకులను కాంగ్రెస్ చేర్చుకోవడానికి ప్రయత్నించింది. మాజీ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు ఇతరత్రా నాయకులు వెళ్లినా కార్యకర్తలు తన వెంటే ఉన్నారని చేవెళ్ల సభ నిరూపించింది. తెలంగాణ ప్రజాబలం ముందు, ప్రజల్లో ఆయనకు ఉన్న ఆదరణ ముందు ఎంతమందిపోయినా బీఆర్ఎస్ పార్టీకి ఏమీ కాదని తేలిపోయింది.

కాంగ్రెస్, బీజేపీ గుండెల్లో రైళ్లు

హైదరాబాద్‌ను ఆనుకుని ఉన్న చేవెళ్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు, కేసీఆర్‌కు ఇంత ఆదరణ ఉంటే, ఇక కరువు కోరల్లో చిక్కి అల్లల్లాడుతున్న గ్రామీణ పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఎంత ఉంటుందో ఊహించుకోవచ్చని పరిశీలకులు చెప్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌పైనా, ఆయన కుటుంబంపైనా వ్యక్తిగత విమర్శలు చేసి ఓట్లు, సీట్లు సంపాదించారు కానీ, ఇంకా అవే మాటలు చెప్తే వినేందుకు జనం సిద్ధంగా లేరు. కాలు తొక్కిన నాడే కాపురం చేసే కళ తెలిసిపోతుంది అన్నట్టు కాంగ్రెస్ నాలుగున్నర నెలల పాలనను ప్రజలు చూశారు. కేంద్రంలో పదేండ్ల బీజేపీ పాలనను అనుభవించారు. కేసీఆర్ తొమ్మిదిన్నరేండ్ల పాలనకు, ప్రస్తుతం నడుస్తున్న కాలానికి పోలికపెట్టి చూస్తే కండ్ల ముందు కనిపించే వాస్తవాలను కనికట్టు చేయలేమని చెప్తున్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలు కాంగ్రెస్, బీజేపీ గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయన్న నిజాన్ని చెప్తున్నాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# జగన్‌పై రాళ్ల దాడి

జగన్‌పై రాళ్లదాడి జరిగిందని తెలిసిన వెంటనే వైసీపీ శ్రేణులు విజయవాడలో ఎక్కడికక్కడే ఆందోళనలు చేపట్టారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించి వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. విజయవాడ సిటీలోకి 'మేమంతా సిద్ధం' బస్సుయాత్ర రావడంతో జగన్‌ను చూసేందుకు జనం పోటెత్తారు. అప్రతిహతంగా కొనసాగుతున్న బస్సుయాత్రను, భారీగా వస్తున్న జనాన్ని చూసి ఓర్వలేకనే టీడీపీ వర్గాలు ఈ దాడికి పాల్పడ్డాయని వైసీపీ నాయకులు ఆరోపించారు. ఈ ఘటనపై ఏపీ ఇంటెలిజెన్స్ అధికారులు విచారణ చేపట్టారు. దాడి జరిగిన ప్రాంతంలో అనుమానాస్పదంగా సంచరించిన వారి గురించి ఆరా తీస్తున్నారు. రాళ్ల దాడి జరిగినప్పటికీ.. ప్రాథమిక చికిత్స అనంతరం జగన్ తన బస్సుయాత్రను కొనసాగించారు.

బాధ్యులను వెంటనే శిక్షించాలి..

ఏపీ సీఎం జగన్‌పై జరిగిన దాడిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు, మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్ వేదికగా ఖండించారు. 'జగన్ అన్నా జాగ్రత్తలు తీసుకోండి. మీరు సురక్షితంగా ఉన్నారు సంతోషం. ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డిపై జరిగిన దాడిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రజాస్వామ్యంలో హింసకు స్థానం లేదు. ఎన్నికల సంఘం ద్వారా కఠినమైన చర్యలు చేపట్టాలని నేను ఆశిస్తున్నాను' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. ఇది హేయమైన చర్య అని, ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఘటనకు బాధ్యులైన వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ.. జగన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ సైతం జగన్‌పై దాడిని ఖండించారు. రాజకీయ విభేదాలు ఎప్పుడూ హింసాత్మకంగా మారకూడదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఉన్నప్పుడు సభ్యత, పరస్పర గౌరవాన్ని కాపాడుకోవాలని సూచించారు. జగన్ సోదరి, ఏపీపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందిస్తూ.. రాళ్ల దాడిలో జగన్ గాయపడటం బాధాకరం, దురదృష్టకరమని అన్నారు. ఈ హింసను ప్రతి ప్రజాస్వామిక వాది ఖండించాలని కోరారు. జగన్‌పై దాడిని టీడీపీ అధినేత చంద్రబాబు ఖండించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# విపక్ష నేతలు అజ్ఞానులు

అవకావమున్న గేమ్స్‌కు మధ్య తేడా ఏమిటని ఆరా తీశారు. వారు ఈ సందర్భంగా ఆయనకు 'నమో ఓప్' అని కొత్త పేరు పెట్టారు. 'ఓప్ అంటే.. అత్యంత శక్తిమంతుడు. దేశంలో మీరు అత్యున్నత శక్తిమంతుడు. మాలాగే మీరు కూడా జనరేషన్ జూమర్ (జెన్ జడ్) కాబట్టి.. ఇక నుంచి మా లైవ్‌స్ట్రీమ్ చాట్లలో మిమ్మల్ని నమో ఓప్ అని పిలుస్తాం' అని తెలిపారు. ఆయన వారితో కొన్ని స్వదేశీ గేమ్స్ కూడా ఆడారు. వీటికి తాను బానిస కాకూడదని కోరుకుంటున్నానని మోదీ నవ్వుతూ అన్నారు. థగ్ అగర్వాల్ తనను తాను పరిచయం చూసుకునే క్రమంలో తొట్రుపడ్డారు. కాస్త భయంగా మాట్లాడుతూ.. చాలా చిన్నప్పుడే చదవడం మొదలుపెట్టానని అన్నాడు . అతడి టెన్షన్ పోగొట్టడానికి ప్రధాని ప్రయత్నించారు. అందరూ చిన్నప్పుడే స్కూలుకు వెళ్తారని అనడంతో అందరూ పెద్దగా నవ్వేశారు. భుజ్ నుంచి వచ్చిన మరో గేమర్‌తో ఆయన మాట్లాడుతూ.. భుజ్‌లో ఈ గేమింగ్ ఫీవర్ ఎప్పుడొచ్చిందని ప్రశ్నించారు. 2019లో 'యే పబ్జీ వాలా క్యా హై' అని తాను చేసిన ప్రకటనను ప్రస్తావించారు. ఆయన చమత్కారాన్ని ముచ్చటపడిన గేమర్స్.. ఆయన్ను 'కూలెస్ట్ ప్రధాని', 'దేశంలోనే అతిపెద్ద ఇన్‌ఫ్లుయెన్సర్' అని అభివర్ణించారు. మోదీ తమతో మాట్లాడిన తీరు చూస్తే ఆయనకు, తమకు వయోభేదం ఉన్నట్లు అనిపించలేదని ఇంకో గేమర్ అన్నాడు. ప్రధాని స్పందిస్తూ.. 'వయోభేదం ఉందని ఎవరు అన్నారు? పెద్ద మనిషిలా కనిపించడానికి నేను నా జుట్టుకు తెల్లరంగు వేసుకుంటా' అని చలోక్తి విసరడంతో అందరూ నవ్వారు. కొన్ని గేమింగ్ టెక్నాలజీలను, వాటి పదాలను కూడా వారు ఆయనకు నేర్పించారు. ఈ సందర్భంగానే 'గ్రైండ్ (కష్టించి పనిచేయడం)', 'నూబ్(కంప్యూటర్ పరిజ్ఞానం లేకపోవడం)' వంటి పదాలను ప్రస్తావించారు. 'నూబ్' అనే పదం వినగానే ఆయన నవ్వు ఆపులేకపోయారు. ఆ మాట తానంటే ఓ నాయకుడి(రాహుల్)ని ఉద్దేశించి అన్నానని అందరూ అనుకుంటారని వ్యాఖ్యానించారు. ఓ గేమర్ స్పందిస్తూ... 'సర్! ఈ మాటకు మీకు ముందుగానే అర్థం తెలుసు కదా!' అని అన్నాడు. తన పాలనకు సంబంధించి గేమింగ్ పదాలను కూడా మోదీ వారికి నేర్పించారు. అందులో పీ2జీ2 ఒకటి.. 'ప్రొ పీపుల్.. గుడ్ గవర్నెన్స్' నుంచి ఈ పదాన్ని సృష్టించారు.

# కేంద్రంలో కాంగ్రెస్సే!

సీఎం సమక్షంలో ఆయన నివాసంలో కాంగ్రెసలో చేరారు. మహబూబ్‌నగర్ లోక్‌సభ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జలంధర్‌రెడ్డి పార్టీలో చేరగా.. మంత్రి కొండా సురేఖ, టీపీసీసీ కార్యర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి, మెదక్ అభ్యర్థి నీలం మధు ఆధ్వర్యంలో పులిమామిడి రాజు చేరారు. అలాగే మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, పీఆర్‌టీయూ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు పేరి వెంకట్ రెడ్డి కాంగ్రెసలో చేరారు. సీఎం నివాసంలో మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వీరు కాంగ్రెస్ కండువా కప్పుకొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి ముద్దగోని రామ్మోహన్‌గౌడ్ కూడా సీఎం సమక్షంలో కాంగ్రెసలో చేరారు. హిమాయత్‌నగర్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మిగౌడ్, గన్‌ఫౌండ్రి మాజీ కార్పొరేటర్ మమత గుప్తా కూడా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ కండువా కప్పి కాంగ్రెసలోకి ఆహ్వానించారు. ఇటు బీఆర్ఎసకు చెందిన ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, కౌన్సిలర్ సల్లూరి నాగజ్యోతితో కలిసి కాంగ్రెసలో చేరారు. పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో వారు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో బంజారాహిల్స్ డివిజన్‌కు చెందిన మహిళలు కాంగ్రెసలో చేరారు. వారికి సీఎం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇటు జూబ్లీహిల్స్‌లోని క్యాంపు కార్యాలయంలో సికింద్రాబాద్ కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థి దానం నాగేందర్ సమక్షంలో ఫిలింనగర్ బసవతారకంనగర్‌కు చెందిన ముస్లింలు కాంగ్రెసలో చేరారు.

సీఎంను కలిసిన ఎంఆర్‌పీఎస్ నేతలు

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య, కోర్ కమిటీ సభ్యులు సీఎం రేవంత్‌ను కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు వారు మీడియాకు తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు మద్దతునిస్తామనిసీఎం హామీనిచ్చారని వెల్లడించారు. ఎన్నికల తర్వాత పార్టీలో సముచిత స్థానం, రాజకీయ పదవులు ఇవ్వనున్నట్లు చెప్పారన్నారు.

దార్శనికుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్..

బడుగు బలహీన వర్గాలు, మహిళల సాధికారతకు పాటుపడిన మహోనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని సీఎం రేవంత్ కొనియాడారు. దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి ఆయన భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. అంబేడ్కర్ 133వ జయంతి (ఏప్రిల్ 14)ని పురస్కరించుకొని సీఎం ఆయనను గుర్తు చేసుకున్నారు. అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగమే తెలంగాణకు జవజీవాలు పోసిందన్నారు. ఆయన స్ఫూర్తితోనే ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పాటు పడుతోందని వెల్లడించారు.

ఆస్తులపై కేటీఆర్ లైడిటెక్టర్ పరీక్షకు రావాలి: యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 13: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనకు అంటిన ఫోన్ ట్యాపింగ్ బురదను ఇతరులకు అంటించే ప్రయత్నం చేస్తున్నారని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. పదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసకర పరిపాలన చేశారని ఆరోపించారు. మంత్రుల ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నారని, దీనిపై లైడిటెక్టర్ పరీక్షకు సిద్ధమా అంటూ కేటీఆర్ దిగజారుడుగా మాట్లాడుతున్నారని, తమ మంత్రుల ఫోన్లను ట్యాపింగ్ చేయాల్సిన అవసరం తమకు లేదని చెప్పారు. మీ మనుషులు, మీ కుటుంబ సభ్యులపై నమ్మకం లేక ఫోన్ ట్యాపింగ్ చేసిన నీచ సంస్కృతి మీదని, ఇలాంటి సంస్కృతిని రాష్ట్రంలో ప్రవేశపెట్టిన మీ కుటుంబాన్ని ప్రజలు ఛీకొడుతున్నారన్నారు.

# నీటి సమస్యలపై టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు : పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ లో నీటి సమస్యల కోసం టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. వర్షాభావ పరిస్థితులతో భూగర్భ జలాలు అడుగంటడంతో ఈ వేసవిలో నీటి సమస్య ఏర్పడుతుందన్నారు. ఈ క్రమంమంలో ప్రజలు నీటి కొరత ఏర్పడితే 155313కు ఫోన్ చేయాలని ఆయన సూచించారు. గతంలో హైదరాబాద్‌కు 2300 ఎంఎల్‌డీల నీటిని సరఫరా ఉండేదని, ప్రస్తుతం 2450 ఎంఎల్‌డీల నీటిని అందిస్తున్నామన్నారు. 700 ట్యాంకర్ల ద్వారా సిటీలో నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు.

నాగార్జున సాగర్, ఎల్లంపల్లి, హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్, సింగూరులో నీటి నిల్వలు ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం కంటే ఎక్కువ నీటిని సరఫరా చేస్తున్నామని పొన్నం తెలిపారు. హైదరాబాద్ రింగ్ రోడ్డు పరిధిలో ఎక్కడ నీటి ఎద్దడి ఏర్పడినా టోల్ ఫ్రీ నంబర్ 155313కు ఫోన్ చేయవచ్చని పేర్కొన్నారు.

# రెండు రోజుల్లోనే ధాన్యం డబ్బులు

మాట్లాడారు. నిబంధనల ప్రకారం తీసుకొచ్చిన ధాన్యానికి కచ్చితంగా మద్దతు ధర దక్కేలా చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు పచ్చి ధాన్యాన్ని తీసుకురాకుండా ఆరబెట్టి, తూర్పారబట్టి 17 శాతం తేమ మించకుండా తీసుకురావాలని కోరారు.

కొనుగోలు కేంద్రాల విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జూన్ 30 వరకు కొనుగోలు కేంద్రాలు ఉంటాయని వివరించారు. కొనుగోలు కేంద్రాల వద్ద, మిల్లుల్లో తాలు, తేమ పేరుతో కోతలు పెడితే సహించేది లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రంలో ఎంత తూకం వేస్తే అంతే మొత్తం ట్రక్‌షీట్‌లో ఉండాలని, మిల్లుల వద్ద కోత పెట్టొద్దని ఆదేశించారు. ఇలాంటి వాటిని నియంత్రించేందుకు ఇప్పటికే ఐకేపీ కేంద్రాల నిర్వహకులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. తాను కూడా స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని, సమస్యలను పరిష్కరిస్తానని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, మాయిశ్చర్ మిషన్లు వంటి పరికరాలను అందుబాటులో ఉంచినట్టు వివరించారు. గన్నీ సంచులకు ఎలాంటి కొరత లేదని చెప్పారు.

56 చెక్‌పోస్టుల ఏర్పాటు

ఇతర రాష్ట్రాల ధాన్యం రాష్ట్రంలోకి రాకుండా, ఇక్కడి బియ్యం ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా అడ్డుకునేందుకు 56 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్టు డీఎస్ చౌహాన్ తెలిపారు. డిఫాల్ట్ మిల్లర్ల నుంచి డబ్బును రికవరీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. మిల్లింగ్ ఇండస్ట్రీ కూడా ఇబ్బందుల్లో ఉందని, వారి సమస్యలు కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే వారికి అందాల్సిన రూ. 900 కోట్ల ట్రాన్స్‌పోర్ట్ బకాయిలను విడుదల చేసినట్టు పేర్కొన్నారు. 90 శాతం మిల్లర్లు నిబంధనల ప్రకారం ఉండగా, మిగిలిన మిల్లర్లు అవకతవకలకు పాల్పడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. మంచిగా ఉండే మిల్లర్లకు సహకరిస్తామని, నిబంధనలు అతిక్రమించే మిల్లర్లపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ఈ సీజన్‌లో మొత్తం 75 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటికే 5 లక్షల ఎకరాల్లో వరిసాగు తగ్గడం, కొంత పంట నష్టపోవడంతో ఆ లక్ష్యానికి తగ్గట్టు రాకపోవచ్చని తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్ బ్యాకప్!

**స్టోరేజ్ డివైజ్‌లలో భద్రపరిచిన ప్రణీత్‌రావు!..**
**అవి దొరికితే.. బలమైన ఆధారాలున్నట్లే**
**సీజ్ చేసే పనిలో దర్యాప్తు అధికారులు బిజీ..**
**ఈ కేసులో.. ఇప్పటికి 40 మంది విచారణ**
**ప్రణీత్‌రావు ఇంత చేసినా రిలీవింగ్ సమయంలో ఎస్ఐబీ నుంచి 'నో డ్యూస్'**
**ఎన్నికల్లో పోటీ చేయలే..**
**డబ్బెలా తరలిస్తా: మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డి**


హైదరాబాద్, ఏప్రిల్ 13 : ఫోన్ ట్యాపింగ్ కేసులో శనివారం కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రణీత్‌రావు ఎస్ఐబీలోని తన విభాగంలో ఉన్న 17 కంప్యూటర్ల హార్డ్‌డిస్కులను ధ్వంసం చేసిన విషయం తెలిసిందే..! ఆ హార్డ్‌డిస్క్ శకలాలు లభించినా.. వాటి నుంచి డేటా రికవరీ సాధ్యం కాదు. సీరియస్ కేసు కావడం.. దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన అంశం కావడంతో.. నిందితులకు శిక్ష పడేలా ఆధారాల కోసం అన్వేషిస్తున్న దర్యాప్తు అధికారులు.. ఆ డేటా బ్యాకప్ ఉన్నట్లు గుర్తించినట్లు తెలిసింది. ప్రణీత్‌రావు హార్డ్‌డిస్కులను ధ్వంసం చేయడానికి ముందు.. పెన్‌డ్రైవ్‌లు, ఫ్లాష్‌డ్రైవ్‌లు, ఎక్స్‌టర్నల్ హార్డ్‌డిస్కులలో బ్యాకప్ తీసుకున్నట్లు సమాచారం. ఆ బ్యాకప్ లభిస్తే.. కోర్టుల్లో కేసు ఎక్కడా వీగిపోకుండా, నిందితులకు శిక్షపడేలా చేయవచ్చని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. నిజానికి చట్టబద్ధంగా ఫోన్‌ట్యాపింగ్ చేస్తే.. టార్గెట్ వ్యక్తులు ఏమేం మాట్లాడుకుంటున్నారనేది నేరుగా వినొచ్చు. అలా వింటూనే రికార్డ్ చేయవచ్చు. కానీ, ప్రభాకర్‌రావు అండ్ కో చేసింది అనధికారిక ఫోన్‌ట్యాపింగ్ కావడంతో.. ఈ ప్రక్రియలో కొంత తేడా ఉంటుంది. ప్రత్యేక డివైజ్‌ల ద్వారా చేసే ఫోన్ ట్యాపింగ్‌లో తొలుత టార్గెట్ వ్యక్తుల సంభాషణలన్నీ ఎన్‌క్రిప్టెడ్ ఫైల్స్ రూపంలో సేవ్ అవుతాయి. ఆ ఫైల్స్‌ను డీక్రిప్ట్ చేసి, ఆడియో ఫార్మాట్‌లో సేవ్ చేస్తే తప్ప.. ఇతరులు వినడానికి వీలు ఉండదు. అలా ప్రణీత్‌రావు డీక్రిప్ట్ చేసిన ఫైళ్లను విని, పెన్‌డ్రైవ్‌లలో గత ప్రభుత్వ పెద్దల వద్దకు తీసుకెళ్లేవాడని తెలుస్తోంది. ఇప్పుడు ఆ పెన్/ఫ్లాష డ్రైవ్‌లు, ఎక్స్‌టర్నల్ హార్డ్‌డిస్కులను గుర్తించి, సీజ్ చేసే పనిలో దర్యాప్తు అధికారులు ఉన్నారు. ఈ కేసులో పోలీసు శాఖకు చెందిన నిందితుల అరెస్టులు, సాక్షుల విచారణ పూర్తయినట్లు తెలుస్తోంది. టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ(ఓఎస్డీ) రాధాకిషన్‌రావు, మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు అండ్ కో పరిధిలో పనిచేసే హెూంగార్డు మొదలు.. ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి వరకు ఉన్నారు.

40 మంది సాక్షులే..!

ఈ కోవలో ఉన్న సుమారు 40 మందికి తాము ఏం చేస్తున్నాం? ఎవరికోసం చేస్తున్నాం? అనేదానిపై పూర్తిస్థాయి అవగాహన లేదని దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఆ 40 మందిని సాక్షులుగా విచారించినట్లు తెలిసింది. వారి వాంగ్మూలాలను రికార్డు చేసుకుని, పంపినట్లు సమాచారం. దర్యాప్తులో భాగంగా అవసరమైతే వీరిని మరోమారు విచారించే అవకాశాలున్నాయి. ఇక ఈ కేసులో కీలక పాత్రధారిగా గుర్తించిన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు విషయంలో తదుపరి చర్యలపై దర్యాప్తు అధికారులు న్యాయ నిపుణుల సలహాలను తీసుకుంటున్నారు. కాగా, పోలీసు శాఖలో అధికారుల బదిలీలు జరిగితే.. వారు పాతస్థానంలో రిలీవడ్ అవ్వడంతోపాటు.. 'నో డ్యూస్' సర్టిఫికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. ప్రణీత్‌రావు ఎస్ఐబీలోని తన సెక్షన్‌లో ఉన్న 17 కంప్యూటర్ల హార్డ్‌డిస్కలను ధ్వంసం చేశాక.. వాటి స్థానంలో కొత్తవాటిని బిగించి, ఏమీ తెలియనట్లే నటించాడని సమాచారం. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక.. పోలీసు శాఖను క్రమంగా ప్రక్షాళన చేస్తూ వచ్చింది. ఈ క్రమంలోనే డిసెంబరు 31న జరిగిన డీఎస్పీల బదిలీల్లో ప్రణీత్‌రావుకు స్థానచలనం కలిగింది. హార్డ్‌డిస్కులు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల లెక్క సరిగ్గా ఉండడంతో.. ఉన్నతాధికారులు ఆయనకు 'నో డ్యూస్' సర్టిఫికెట్ ఇవ్వడం గమనార్హం..!

నన్ను ఓడించేందుకు కుట్ర: వెంకట్రామారెడ్డి

తనను రాజకీయంగా ఎదుర్కనే సత్తా లేక.. మీడియాకు లీకులిచ్చి తప్పుడు వార్తలు రాయిస్తున్నారని మెదక్ లోకసభ సెగ్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డి విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్‌పార్టీలు చేతులు కలిపి.. తనను ఓడించేందుకు కుట్ర పన్నుతున్నాయని శనివారం శనివారం ఓ ప్రకటనలో ఆరోపించారు. గత ఎన్నికల్లో పోటీ చేయని తాను.. డబ్బులు తరలించినట్లుగా కథలు అల్లుతున్నారని మండిపడ్డారు. అప్పట్లో తాను ఎమ్మెల్సీగా, పరోక్షరాజకీయాల్లో ఉన్నట్లు గుర్తుచేశారు. బట్టకాల్చి మీద వేసినట్లుగా ఆ రెండు పార్టీలు తనపై కుట్రలు చేస్తున్నాయన్నారు. సిద్ధాంతాలు, విలువలను గాలికి వదిలేసి, ప్రజలను మభ్యపెట్టేలా రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగిగా, కలెక్టర్‌గా ప్రజలకు నిజాయితీగా సేవలందించిన అనుభవంతోనే ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చానన్నారు. ప్రజ ల్లో తనకు వస్తున్న స్పందనను చూసి ఓర్వలేకనే బీజేపీ, కాంగ్రెసలు కుట్ర చేస్తున్నాయని, తన మనోధైర్యాన్ని దెబ్బతీసేయత్నం చేస్తున్నాయని ఆరోపించారు.




# 17ఎంపీ సీట్లను గెలిచి తెలంగాణ పొలిటికల్ లీగ్ కప్ కొడుతున్నాం.. బండి సంజయ్

**400 స్థానాలతో మూడోసారి మోదీ ప్రభుత్వాన్ని ఏర్పాటు తథ్యం**
**17 సీట్లను గెలిచి టీపీఎల్ కప్ ను గెలవబోతున్నం**
**మోదీలేని దేశాన్ని ఊహించుకోగలమా?**
**కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగిన సంజయ్**

"ఐపీఎల్ క్రికెట్ మాదిరిగానే దేశ రాజకీయాల్లోనూ ఇండియన్ పొలిటికల్ లీగ్ (ఐపీఎల్) మ్యాచ్ నడుస్తోంది. ఒకవైపు నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని బీజేపీ టీం బరిలో దిగింది. మరోవైపు ఐఎన్డీ కూటమి పేరుతో గుంట నక్కల పార్టీలన్నీ టీంగా బరిలో ఉన్నయ్%ొా% ఆ కూటమి టీంను చిత్తుగా ఓడించి 400ల స్థానాలతో కేంద్రంలో మోదీ ముచ్చటగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి హ్యాట్రిక్ కొట్టబోతున్నరు%ొా%"అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కరీంనగర్ లోని రాజశ్రీ గార్డెన్ లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ స్థాయి నాయకులతో 'బూత్ విజయ సంకల్ప్ అభియాన్' సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బండి సంజయ్ తోపాటు ముఖ్య అతిథిగా పార్టీ జాతీయ సంస్థాగత సహ ప్రధాన కార్యదర్శి శివ ప్రకాశ్ జీ హాజరయ్యారు.

ఈ సందర్భంగా బండి సంజయ్ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు..దేశంలో మాదిరిగానే రాష్ట్ర రాజకీయాల్లోనూ తెలంగాణ పొలిటికల్ లీగ్ (టీపీఎల్) ఆట మొదలైందన్నారు. "కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నాతోసహా 17 మంది సభ్యుల టీం బరిలోకి దిగినం. అటువైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ గుంట నక్కల టీంలు బరిలో దిగినయ్. వేర్వేరుగా బీజేపీని ఓడించడం సాధ్యం కాదని.. చీకటి ఒప్పందాలతో ఆ రెండు పార్టీలు ఒక్కటైనయ్%ొా% అయినప్పటికీ ఆ రెండు పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించి టీపీఎల్ కప్ ను గెలవబోతున్నాం.. మోదీకి గిఫ్ట్ ఇవ్వబోతున్నాం"అని ధీమా వ్యక్తం చేశారు



# పాలేరుకు ఇద్దరు పీఏలు... కొత్త చరవాణి..

**రెండు మండలాలకు ఒకరి చొప్పున నియామకం**
**పాలేరు నా సొంతిల్లు.. కంటికి రెప్పలా కాపాడుకుంటా...**
**వారానికోరోజు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో..**
**సమస్య ఏదైనా నేరుగా నాకే ఫోన్ చేయొచ్చు..**
**అందుకోసం ప్రత్యేక చరవాణి ఏర్పాటు..**
**పాలేరు ముఖ్య నాయకుల సమావేశంలో మంత్రి పొంగులేటి**





**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 13 (అక్షరంన్యూస్)**

కూసుమంచి : "పాలేరు నా సొంతిల్లు... కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నా పైన ఉంది.... ఎంత పని ఒత్తిడి ఉన్నా ఇక నుంచి వారానికోరోజు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటాను. మిగిలిన సమయాల్లోనూ అందుబాటులో ఉండేందుకు రెండు మండలాలకు ఒకరి చొప్పున ఇద్దరు పీఏలను నియామకం చేయిస్తా. ఈ ప్రక్రియ వారం రోజుల్లోనే అమలవుతుంది. పాలేరు ప్రజలకోసం ప్రత్యేకంగా కొత్త చరవాణి ద్వారా అందుబాటులో ఉండి ప్రతీ సమస్య పరిష్కారానికి చొరవ చూపుతా" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి,

కూసుమంచి మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో శనివారం వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్న అనంతరం ఆయన ప్రసంగించారు.

ఆ వివరాలు మంత్రి మాటల్లోనే....
పాలేరు ప్రజల ఆశీస్సులు... దీవెనలతో
ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిని అయిన నేను వారిని అంటిపెట్టుకునే ఉంటా...! మూడు నెలల పాలన హడావిడిగా గడిచిపోయింది. ఎన్నో సమస్యలు పరిష్కరించినప్పటికీ... పరిష్కారానికి నోచుకోనివి ఇంకా ఉన్నాయి. వాటన్నింటిని
కూడా పరిష్కరించేందుకు కొత్త ప్రణాళికను రూపొందించాను. ఇక నుంచి పాలేరుకు ప్రత్యేకంగా ఇద్దరు పీఏలను నియమిస్తా.
రెండు మండలాలకు ఒక్కరు చొప్పున 24గంటలూ అందుబాటులో ఉంచుతా. రెవెన్యూ, పోలీసు, విద్యుత్, మంచినీరు.. ఇలా సమస్య ఏదైనా
అది వెంటనే పరిష్కారం అయ్యేలా వారు మీకు అందుబాటులో ఉంటారు. పాలేరు నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తల కోసమే ప్రత్యేకించి కొత్త చరవాణిని అందుబాటులోకి తీసుకువస్తాను. కేవలం ఆ చరవాణిని మీ కోసమే వినియోగిస్తాను. ఏ సమయంలోనైనా ఆ చరవాణికి మీరు ఫోన్ చేసి నాతో మాట్లాడొచ్చు. నెలలో నాలుగు రోజులు, వారంలో ఒకరోజు పాలేరులో పర్యటించి మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటాను. ఏ నమ్మకంతోనైతే ఇక్కడి ప్రజలు నన్ను గెలిపించుకున్నారో ఆ నమ్మకాన్ని వమ్ము చేయబోను.... అంటూ మంత్రి పొంగులేటి తన ప్రసంగాన్ని ముగించారు.

# బీజేపీ విధానాలపై 'అలుపెరుగని పోరాటం'..

**ప్రబీర్ పుర్కాయస్థ ' అలుపెరుగని పోరాటం' ..**
**నాటి ఎమర్జెన్సీ నుంచి నేటి దాకా పుస్తక ఆవిష్కరణలో**
**సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు..**



ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 13 (అక్షరంన్యూస్)

నాటి ఎమర్జెన్సీని మించిన నిరంకుశ విధానాన్ని బీజేపీ అవలంబిస్తుందని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు పేర్కొన్నారు. కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ.. రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని సైతం మార్చేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఆగకుండా పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఉందని ప్రబీర్ పుర్కాయస్థ 'అలుపెరుగని పోరాటం' నాటి ఎమర్జెన్సీ నుంచి నేటి దాకా
అవే పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. నవతెలంగాణ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మంలోని మంచికంటి మీటింగ్ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన పుస్తక ఆవిష్కరణ సభలో రాఘవులు మాట్లాడారు. ఎమర్జెన్సీలో జైల్లో ఉండి బయటకు వచ్చి మళ్ళీ పోరాటం.. ఆపై అరెస్టు.. మళ్లీ నిర్బంధం ఆనవాయితీగా పుర్కాయస్థ కొనసాగించారన్నారు. ప్రస్తుతం



ఉపా చట్టం కింద ఆయన జైలు జీవితం గడుపుతున్నారని తెలిపారు. ఎంత కష్టం అయినా ఓ విప్లవకారుడు ఎంత సులభంగా ఎదుర్కొంటాడో ఈ పుస్తకం ద్వారా పరిచయం చేశారని వివరించారు. ఇది అలుపెరుగని పోరాటం కాదు.. ఆగిపోని పోరాటంగా అభివర్ణించారు. కాంగ్రెస్ , బిజెపిల అధికార మార్పిడి జరిగింది తప్పా జైళ్లు, నిర్బంధాలు మారలేదని స్పష్టం చేశారు. కారణం లేకుండా జైళ్లో పెట్టొచ్చని నాటి ఎమర్జెన్సీ పరిస్థితులు చాటగా.. నేటి బిజెపి పాలనలోనూ అంతకు మించిన అత్యవసర పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. భయపడే వారికి
నిరాశ ఉంటుంది... కానీ ఎదురు తిరిగే వాడికి ఆత్మవిశ్వాసం ఉండాలని పుర్కాయస్థ ఈ పుస్తకంలో సూచించారన్నారు. బిజెపి పాలనలో స్వావలంబన కూడా లేకుండా పోతుందన్నారు. దీనిపై అలుపెరుగని పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఉందని పిలుపునిచ్చారు. ప్రముఖ రచయిత ఆనందాచారి అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఈ ఆవిష్కరణ వేడుకలో సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, ప్రముఖ విద్యావేత్త రవి మారుత్, డాక్టర్ ఎంఎఫ్ గోపీనాథ్, జేఎన్ యూ పూర్వ విద్యార్థి నెల్లూరు నరసింహారావు, విజయ్, ఐద్వా నాయకురాలు మాచర్ల భారతి, పుస్తక అనువాదకులు బోడపట్ల రవీందర్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

# నాకు చదువుకోవాలనే కోరిక ఉన్నా చదవలేక పోయా...

**డిగ్రీ డిస్ కంటిన్యూ చేశా..**
**నామ నాగేశ్వరరావు పాత స్మృతులు..**

**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 13 (అక్షరంన్యూస్)**

ముదిగొండ, తనకు బాగా చదువుకోవాలని కోరిక ఉన్నా చదవలేక పోయానని ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఆవేదనగా చెప్పారు. అందుకే తాను చదువుకోలేక పోయినా, ఇప్పటి తరం పిల్లలు ఆర్థిక సమస్యల వల్ల వారి చదువు ఆగిపోవద్దనే ఉన్నతాశయంతో తాను ఎందరో విద్యార్థుల చదువుకు తాను ఆర్థిక సహాయం అందిస్తున్నానని నామ పేర్కొన్నారు. శనివారం మధిర నియోజకవర్గం పరిధిలోని ముదిగొండ మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం లో నామ పాల్గొని ప్రసంగించారు. నామ పార్లమెంటు గ్రంథాలయం ఛైర్మన్ గా దాన్ని బాగా తీర్చిదిద్దారని, దేశంలోని అన్ని రాష్ట్రాల సంస్కృతులతో కూడిన పుస్తకాలను రప్పించి పార్లమెంటు లైబ్రరీలో అందుబాటులో ఉంచారని బీఆర్ఎస్ నాయకులు చెప్పారు. తాము నామ ఆహ్వానం మేర ఢిల్లీ వెళ్లి నామ పార్లమెంటు లైబ్రరీని అభివృద్ధి చేసిన వైనాన్ని తాము స్వయంగా చూశామని బీఆర్ఎస్ నాయకులు చెప్పారు.

నేను గొడ్లకు పోవాల్సి వచ్చింది...
నేను డిగ్రీ డిస్ కంటిన్యూ చేశాను, డిగ్రీ చేయలే... ఇంటర్ మీడియెట్ పాసయ్యాను. అంతే మా నాన్న చెప్పిండు మా నాన్న రైతు. ఇద్దరు పెద్ద జీతగాళ్లు, ఒకరు గొడ్ల జీతగాడు ఉంటాడు ప్రతీ సంవత్సరం 8వతరగతి పాసైనప్పుడు నాకు 19 సంవత్సరాలే. బాలశిక్ష కూడా చదివినా, రెండు సంవత్సరాలు రెండేసి తరగతులు పాసయ్యాను. తర్వాత 5వ సంవత్సరం తీసుకుపోయి గవర్నమెంట్ స్కూలులో వేసింద్రు...నా ఖర్మ కాలి ఆ సంవత్సరం గొడ్ల జీతగాడు దొరకలా. నీవు గొడ్లకు పోవాల్సిందే అని మా నాన్న చెప్పిండు.,అంతే నాన్న వాక్కు వేదవాక్కు. వయసు 13 సంవత్సరాలు 20, 25 ఎకరాల భూమి ఉంది కాని గొడ్ల జీతగాడు దొరకలా...గొడ్లకాడికి వెళ్లాను. ఇద్దరు పెద్ద జీతగాళ్లు, మధ్యతరగతి కుటుంబం ఇబ్బందేమీ లేదు కానీ గొడ్లకు వెళ్లడం మొదలు పెట్టినా..
..బీడు భూములు అక్కడ చేసేదేమీ లేదు...
ఒక రోజు ఆలోచించి 11 సంవత్సరాలకే ఇంట్లో నాన్నకు చెప్పకుండా ఇంట్లో నుంచి పారిపోయాను. చదవాలని కోరిక ఉన్నా చదవలేక పోయినా అదొక చరిత్ర...అలా కష్టపడి ఉన్నత స్థానానికి ఎదిగాను. నా జీవిత చరిత్ర ప్రజలందరికీ స్ఫూర్తి దాయకం కావాలి" అని నామ నాగేశ్వరరావు వివరించారు.

ఓటర్లు కాంగ్రెస్ పాలకులను నిలదీయాలి..
"మీరు ఓటర్లను అడగండి రైతుబంధు 15వేల రూపాయలు ఇచ్చి ఓటు అడుగు అని కాంగ్రెస్ నేతలను నిలదీయాలని నామ కార్యకర్తలకు సూచించారు. కల్యాణ లక్ష్మీ తులం బంగారం అడగండి గ్యారంటీల



మీద అడగండి ఏ బూత్ ఆ బూత్ బూత్ కమిటీ, గ్రామ నాయకులు ఓటర్ల వద్దకు వెళ్లి గ్యారంటీలను అమలు చేయలేదని సర్కారు గురించి వివరించి చెప్పాలని నామ నాగేశ్వరరావు ఉద్వేగంగా కార్యకర్తలను ఉద్దేశించి కోరారు. కేసీఆర్ కి అండగా ఉండాలని కార్యకర్తలను కోరారు. కార్యకర్తల బలంతో ఖమ్మం జిల్లా చరిత్రను తిరగరాయాలని నామ కార్యకర్తలను కోరారు. ఖమ్మం జిల్లా ప్రజల ఆశీర్వాదంతో నేను పార్లమెంటుకు వెళ్లా, నేను ఖమ్మం జిల్లా అభివృద్ధి గురించి, తెలంగాణ గురించి తాను ఆలోచిస్తానని నామ చెప్పారు. తాను ఎంపీ కాకముందు ఖమ్మం జిల్లాలో ఒక్క హైవే లేదని, కానీ తాను ఎంపీ అయ్యాక తాను రాసిన లేఖలు, పార్లమెంటులో చేసిన పోరాటంతోనే జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందన్నారు. కేంద్ర



మంత్రుల వద్దకు వెళ్లి పోరాడి జాతీయ రహదారులను నిర్మించానని నామ పేర్కొన్నారు. ఈ సమావేశం లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్సీ, జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మండల పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, ఎంపీపీ సామినేని హరిప్రసాద్, నాయకులు పోట్ల ప్రసాద్, మీగడ శ్రీనివాస్ యాదవ్, బంకా మల్లయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, అనంతరెడ్డి, ఎర్ర వెంకన్న, తోట ధర్మ, కొమ్మూరి స్వాతి, వీరారెడ్డి, భిక్షం, కోడే బాబు, పర్సా సీతారామయ్య, పంది శ్రీను, రాజా సహ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# నేడు అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదానం శిబిరం..

**రక్త దానం చేయండి..! ప్రాణదాతలు కాండీ...**
**మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత.**



**ఖమ్మం/ వైరా ఏప్రిల్ 13 (అక్షరంన్యూస్)**

అంబేద్కర్ జయంతి సందర్భంగా వైరా మండలం గన్నవరం గ్రామంలో
ఈ రోజు ఏప్రిల్ 14వ తేదీ ఆదివారం తలసేమియా పిల్లల సహాయం కోరకు ఉదయం 8 గంటల నుండి 11 గంటలవరకు బ్లడ్ డొనేషన్ క్యాంపు జరుగుతుందని మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత తెలిపారు. శనివారం గుడిమెట్ల రజిత మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మొత్తం 280 పైగా తలసేమియా చిన్నారులు ఉన్నారని, తలసేమియా చిన్నారులు బ్రతికి ఉన్నంతకాలం ప్రతి 20 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించవలసి ఉంటుందని, ప్రస్తుత ఎండాకాలం సీజన్ లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటం వలన పిల్లలు రక్తం దొరకక చాలా యిబ్బంది పడుతున్నారని, కొంతమంది చిన్నారులు చనిపోతున్నారని, ఒకరు రక్తదానం చేయడం వలన తలసేమియా చిన్నారులకు 20 రోజుల జీవితాన్ని ప్రసాదించిన వారు అవుతారని అన్నారు. రక్త దాతలు రక్త దానం చేసి, ఇతరుల ద్వారా చేపించి తలసేమియా బాధిత పిల్లలకు సహకారాన్ని అందించాలని, మనం చేసే రక్తదానం చిన్న పిల్లల ప్రాణాలను కాపాడుతుందని అన్నారు. కావున ప్రతి ఒక్కరు మానవత్వంతో స్పందించి రక్తదానం చేసి చిన్నారుల జీవితాల్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. వివరాలకు సెల్ నెంబర్ 8309633034 సంప్రదించాలని కోరారు.

# ట్రాఫిక్ పోలీసులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణి... ట్రాఫిక్ ఏసీపీ



**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 13 (అక్షరంన్యూస్)**

ఖమ్మం నగరంలో కొద్దిరోజులుగా ఎండ తీవ్రత అధిక మవుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ విధుల్లో ఉన్న పోలీసులకు ఉపశమనం కల్పించేందుకు విఎన్ఆర్ డైరీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం వేళల్లో మజ్జిగ అందించే కార్యక్రమాన్ని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రారంభించారు. రోజుకి 100 మజ్జిగ ప్యాకెట్లు చొప్పున నెల రోజులు పాటు ట్రాఫిక్ సిబ్బందికి అందజేసేందుకు సమాజిక దృక్పథంతో ముందుకు వచ్చిన విఎన్ఆర్ డైరీ చెందిన బి.లింగరాజు, కమలకర్, నరసింహారావు లను ఏసీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు, ఎస్సై రవి, సాగర్ పాల్గొన్నారు.

# హఫీజ్ కు మంత్రి పొంగులేటి ఆత్మీయ పలకరింపు..





**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 13 (అక్షరంన్యూస్)**

కూసుమంచి : కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ నాయకుడు హఫీజ్ ఇంటికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం వెళ్లి ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా హఫీజ్ ,
వారి కుటుంబ సభ్యులు మంత్రికి ఆహ్వానం పలికి అతిథి మర్యాదలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఏప్రిల్ 13: కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం తీసుకొచ్చె రైతులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండ నిర్వహకులు చూడాలని తహాసీల్దార్ యుగేందర్ అన్నారు. మండలంలోని శ్రీమన్నారాయణపురం, ఇబ్రహీంపూర్ లక్ష్మితండా సోమయ్యకుంటతండా, వెల్ది గ్రామాల్లో ఏర్పాట చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన శనివారం సందర్శించి రైతులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు అర బెట్టినా ధాన్యాన్ని, తూర్పారబట్టాకనే కేంద్రానికి తీసుకొని రావాలని అప్పుడే గిట్టుబాటు ధర వస్తుందని బస్తాకు 41కిలో మాత్రమే తూకం వేస్తారని సూచించారు. ఏ గ్రేడ్ ధర 2203 /– కామన్ గ్రేడ్ ధర 1883/– ఉందని దీని పై రైతులకు అవగహనకల్గి ఉండాలని అన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి మోస పోవద్దని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్, బాగ్యలక్ష్మి, మొగుళ్ల రినవతి, స రోజని, వివోఏలు, కమిటీ సభ్యులు శోభ, కావ్య,, మౌనిక, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రజల హక్కులు కాపాడాలి అంటే బీ.ఆర్.యస్ ఎంపీలు పార్లమెంట్ లో ఉండాలి...

**రానున్న రోజుల్లో బీ.ఆర్.యస్ పార్టీదే భవిష్యత్, కేసీఆర్ గారి పాలన మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు..**
**పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలందరీ సహకారం తో ఖమ్మం లో బీ.ఆర్.యస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం...**
**మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది..**
**ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది..**
**రైతులకు 25వేల నష్టపరిహారం తో పాటుగా వరి పంటకు రూ. 500 రూపాయలు బోనస్ ప్రభుత్వం వెంటనే ఇవ్వాలి..**
**-సాగునీరు, తాగునీరు ప్రజలకు ఇవ్వకపోవడం తో పాటుగా రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయని కాంగ్రెస్ కి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలి...**
**పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటాం..**
**వేంసూరు మండల బీ.ఆర్.యస్ పార్టీ ముఖ్య నాయకులతో జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు**
**పాల్గొన్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య**







ఖమ్మం/తల్లాడ వేంసూరు, 13 ఏప్రిల్ (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కులను కాపాడాలి అంటే బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీలు పార్లమెంట్ లో ఉండాలని అలానే కష్టకాలం లో పార్టీకి అండగా నిలబడుతానని ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు. రానున్న రోజుల్లో బీ.ఆర్.యస్ పార్టీదే భవిష్యత్ అన్నారు. శనివారం నాడు వేంసూరు మండలం మర్లపాడు గ్రామం లో బీ.ఆర్.యస్ పార్టీ మండల ముఖ్య నాయకులతో జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశం లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ,మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలసి పాల్గొన్న ఆయన మాట్లాడుతూ

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో బీ.ఆర్.యస్ జెండా ఎగరడం ఖాయమ్మన్నారు. శాసనసభ ఎన్నికల ముందు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు.

ఆరు గ్యారెంటీలను నమ్మి కాంగ్రెస్ కు ఓటేసి తప్పు చేశామని రైతులు, ప్రజల నుండి వినిపిస్తుందని తెలంగాణ ప్రజలు తిరిగి కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. సాగునీరు, తాగునీరు లేక రైతాంగం తో పాటుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. రైతులకు ఎకరాకు 25 వేలు పంట నష్టపరిహారం తో పాటుగా కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు పండిన వరి పంటకు రూ. 500/- వందల రూపాయలు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో పార్టీ శ్రేణులు ప్రజల వద్దకు వెళ్లి కేసీఆర్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందించిన తీరును వివరించాలని కోరారు, రైతుల కోసం రైతు బంధు, రైతు బీమా లాంటి విప్లవాత్మక పథకాలు దేశం లోనే ఎక్కడ లేవని అలాంటి పథకాలను తెలంగాణ రాష్ట్రం లో అమలు చేసి రైతుకు పెట్టుబడి సహాయం, పుష్కలంగా సాగునీరు, ఉచిత విద్యుత్, పంట కొనుగోలు చేసి రైతు కుటుంబాలకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు కేసీఆర్ అన్నారు. తను ఎంపీ గా గెలవకముందు ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఒక్క నేషనల్ హైవే కూడా ఉండేది కాదని తరువాత కేంద్రం పై పోరాడి పలు రోడ్లను నేషనల్ హైవే లాగా మార్చడం తో పాటుగా వందల కోట్ల నిధులు కేంద్రం నుండి తీసుకువచ్చి ఎన్నో గ్రామాల మధ్య లింక్ రోడ్లను బీటీ రోడ్లగా మార్చమని గుర్తు చేశారు అలానే రైల్వే పనులు కూడా పూర్తి చేసుకున్నమన్నారు. పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని ఆయన బరోసా ఇచ్చారు. ఈ సమావేశం లో డిసిసిబి డైరెక్టర్ గోర్ల సంజీవరెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు పాలా వెంకటరెడ్డి , ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు , జడ్పిటిసి మారోజు సురేష్ , బి ఆర్ స్ పార్టీ ప్రధాన కార్యదర్శి కండె వెంకటేశ్వరరావు , టెలికం డైరెక్టర్ మిరియాల ప్రసాద్ , దొడ్డ వెంకటకృష్ణారెడ్డి , నల్లగొండ్ల అంజిరెడ్డి , గాదె శ్రీనివాసరావు , సొసైటీ అధ్యక్షులు కాటే జమలరావు సహా పలువురు ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు, నాయకులు తదితరులు ఉన్నారు.

## బస్వేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న మంత్రి పొంగులేటి..





**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 13 (అక్షరంన్యూస్)**

తిరుమలాయపాలెం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తిరుమలాయపాలెం మండలంలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా హైదర్ సాయిపేట గ్రామంలో జరిగిన శ్రీశ్రీశ్రీ లింగా బస్వేశ్వరస్వామి విగ్రహ పునః ప్రతిష్ఠాపనలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు.



## గోదావరిఖనిలో మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీ పాదరావు వర్ధంతి సందర్భంగా అన్నదానం



**జ్యోతి నగర్ ఏప్రిల్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:-**

గోదావరిఖని పట్టణంలోని ప్రధాన చౌరస్తా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వద్ద శనివారం దివంగత నాయకులు, మాజీ శాసనసభాధిపతి, స్వర్గీయ శ్రీపాదరావు వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి శ్రీపాద రావు గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజల హృదయాల్లో సేవకుడిగా నాయకుడిగా కర్తకుడిగా కార్షకుడిగా చెరగని ముద్ర వేసిన అజాతశత్రువు శ్రీపాద రావు అని, ప్రజల్లో ఒక్కడిగా ప్రజల హృదయాల్లో దేవుడిగా మిగిలిన ఏకైక నాయకుడు అని అన్నారు. అనంతరం శ్రీపాద రావు జయంతి సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పెద్దపెల్లి పార్లమెంటు అభ్యర్థి దివంగత నాయకులు, కాకా వారసులు గడ్డం వంశీకృష్ణ తో పాటు పాల్గొని పలువురికి అన్నదాన వితరణ చేపట్టినారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ తో పాటు ఎమ్మెల్యేలు గడ్డం వినోద్ గడ్డం వివేక్ కాంగ్రెస్ పార్టీ పార్టీ పెద్ద పెల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ మాజీ ఎమ్మెల్సీ వెంకట్రావు హాజరయ్యారు.కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ మహంకాళి స్వామి బొంతల రాజేష్ తిప్పారపుశ్రీనివాస్ పాతపల్లి ఎల్లయ్య కాల్వ లింగస్వామి ,కార్పొరేటర్లు, ప్రముఖ నాయకులతో పాటు కార్యకర్తలు, ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కరెంట్ షాక్‌తో మరణిస్తే 5 లక్షలు పరిహారం

**నెల రోజుల్లోపు దరఖాస్తు చేసుకోవాలి**
**సంబంధిత పత్రాలన్నీ జతపర్చాలి**



హైదరాబాద్, ఏప్రిల్ 13: విద్యుత్తు షాక్‌లతో మరణిస్తే ప్రభుత్వం రూ.5లక్షలు నష్టపరిహారం చెల్లిస్తుంది. చిన్నా, పెద్దా అన్న తేడాలేకుండా అందరికీ రూ.5 లక్షలు ఇస్తుంది. విద్యుత్తు స్తంభాలను ముట్టుకోవడం, స్టే వైర్ (పోల్ సపోర్ట్ తీగలు), విద్యుత్తు లైన్ల కింద, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద సంభవించే మరణాలకు ఈ నష్టపరిహారం అందజేస్తుంది. అలాగే వర్షాలు, గాలులతో తీగలు తెగి రోడ్ల మీద పడినప్పుడు చూడకుండా తొక్కి మరణించినా లేదా తీగల మీద నుంచి వాహనాలు వెళ్లడంతో మరణాలు సంభవించినా నష్టపరిహారం ఇస్తుంది.

పంట పొలాల్లో కరెంటు తీగలు తగిలి మరణాలు చోటుచేసుకున్నా నష్టపరిహారం చెల్లిస్తుంది. ఒకవేళ పశువులు మరణించినా కూడా రూ.40,000 పరిహారాన్ని విద్యుత్తు శాఖ అందజేస్తుంది. అయితే శాఖ పరమైన తప్పిదం వల్ల ప్రమాదాలు చోటుచేసుకొని మరణాలు సంభవిస్తేనే పరిహారం చెల్లిస్తుంది. లేకుంటే ఇవ్వద్దు. ఉదాహరణకు ఇంట్లో అంతర్గత వైరింగ్ కారణంగా షాక్ తగిలి మరణం సంభవిస్తే పరిహారం అందజేయదు.

ఎలా దరఖాస్తు చేయాలంటే..

కరెంటు షాక్ మరణం సంభవించిన నాటి నుంచి నెల రోజులలోపు అన్ని రకాల డాక్యుమెంట్లను జతచేసి దరఖాస్తు సమర్పించాలి.

అసిస్టెంట్ ఇంజినీర్(ఏఈ) ప్రాథమిక విచారణ జరుపుతారు. సంబంధిత డివిజినల్ ఇంజినీర్ (డీఈ) సమగ్ర విచారణ జరిపి పై అధికారులకు నివేదికను సమర్పిస్తారు.

నష్టపరిహారాన్ని సంబంధిత డీఈ కార్యాలయం నుంచి పొందవచ్చు.

కావాల్సిన డాక్యుమెంట్లు..

పోలీసు ఎఫ్ఐఆర్, పంచనామా నివేదిక, డెత్ సర్టిఫికెట్, తాసిల్దార్ జారీచేసిన చట్టపరమైన వారసుల ధ్రువీకరణ పత్రం, సంఘటన ఫొటో, సంఘటన లోకేషన్.

# కాంగ్రెస్ టికెట్ తేలేది నేడే

**– హైదరాబాద్‌లో నేతల భేటీ– సాయంత్రానికి ప్రకటించే అవకాశం**

కాంగ్రెస్ పార్టీ తన కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గ అభ్యర్థి ఎవరో ఆదివారం ప్రకటించే అవకాశం ఉన్నది. నామినేషన్ల ఘట్టం ప్రారంభం కావడానికి మరో నాలుగు రోజులు మాత్రమే ఉండడడంతో ఆ పార్టీ పెద్దలు తెలంగాణలో మిగిలిపోయిన మూడు స్థానాలకు ఆదివారం అభ్యర్థులను ప్రకటిస్తారని తెలిసింది. కరీంనగర్ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్‌రావు, ప్రవీణ్‌రెడ్డి పేర్లు పరిశీలనలో ఉండగా, రాజేందర్‌రావుకే అభ్యర్థిత్వం దక్కే అవకాశం ఉందని తెలుస్తున్నది. రెడ్డి సామాజిక వర్గం అభ్యర్థుల సంఖ్య ఇప్పటికే ఎక్కువ కావడంతో ప్రవీణ్‌రెడ్డికి టికెట్ ఇవ్వడం లేదని సమాచారం. ఈ నెల 13న ఢిల్లీలో జరిగే కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో తుది నిర్ణయం తీసుకుని కరీంనగర్ అభ్యర్థి పేరును ప్రకటిస్తారని ప్రచారం జరిగింది. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ హైదరాబాద్‌లోనే ఉండడంతో రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న మూడు స్థానాల అభ్యర్థుల విషయంలో చర్చించలేదని సమాచారం. ఆదివారం దీపాదాస్ మున్షీ కరీంనగర్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ బీజేపీకి వ్యతిరేకంగా చేపడుతున్న దీక్షలో పాల్గొంటారు. ఆమె సాయంత్రానికి హైదరాబాద్ తిరిగి వెళ్లిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కమిటీ సభ్యులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, రోహిత్‌చౌదరి, తదితర కమిటీ సభ్యులతో సమావేశమై తెలంగాణ పెండింగ్ అభ్యర్థుల గురించి మరోసారి చర్చించి తుది జాబితా ప్రకటిస్తారని సమాచారం.

ప్రచారానికి నెల రోజులే సమయం

ప్రచారానికి కేవలం నెల రోజులు మాత్రమే మిగిలి ఉండడం బీజేపీ, బిఆర్ఎస్ అభ్యర్థులు నెల రోజులుగా నియోజక వర్గ పరిధిలోని అసెంబ్లీ నియోజక వర్గాలలో రెండేసి సార్లు పర్యటించి సమావేశాలు నిర్వహించడం అన్ని హంగులు సమకూర్చుకోవడం పూర్తి చేశారు. అభ్యర్థిని ఆదివారం ప్రకటించినా అన్ని వ్యవస్థలు సమకూర్చుకోవడానికి వారం రోజులు పడుతుందని కేవలం 20 రోజులు మాత్రమే ప్రచారానికి మిగిలి ఉంటుందని ఆశావహులు ఆందోళన పడుతున్నారు. అధిష్ఠానం ఆఖరి క్షణం వరకు నాన్చుతూ వచ్చి తమను పోటీ చేయమని పేర్లు ప్రకటిస్తే ఏం లాభమనే అభిప్రాయాన్ని కూడా ఆశావహులు వ్యక్తం చేస్తున్నారని తెలుస్తున్నది. అధిష్ఠానం చేస్తున్న జాప్యం పట్ల పార్టీ నేతలు, శ్రేణులు కూడా అగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. నెల రోజుల వ్యవధిలో ప్రజలను కలవడం సాధ్యమవుతుందా ప్రచారం పూర్తి చేయగలుగుతామా అంటు వారు అనుమానాలు వ్యక్తం చేస్తుండడంతో టికెట్ ఆశిస్తున్న వారు డీలా పడుతున్నారని సమాచారం.

# గంజాయి గ్యాంగ్‌లపై పోలీసుల ఉక్కు పాదం

**గంజాయి అమ్మినా.. కొనుగోలు చేసినా.. కఠిన చర్యలు**
**ఐదుగురు నిందుతుల అరెస్ట్, సుమారు 2 కిలోల సీజ్**
**వివరాలు వెల్లడించిన వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి**

వేములవాడ,: గంజాయి గ్యాంగ్‌లపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. గంజాయి సేవించినా, రవాణా చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి పేర్కొన్నారు. వేములవాడ రూరల్ సర్కిల్ కార్యాలయంలో గంజాయి నిందితులకు సంబంధించిన అరెస్ట్ వివరాలను ఆయన వెల్లడించారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ%%ా% మంచిర్యాల జిల్లా అల్లూరి సీతారాంనగర్‌కు చెందిన, ప్రస్తుతం వేములవాడ పట్టణం శాస్త్రీనగర్‌లో నివాసముంటున్న పరిగిపండ్ల అన్వేష్ అలియాస్ బన్నీ, వేములవాడ పట్టణం సుభాష్ నగర్‌కి చెందిన మర్రిపల్లి సురేష్ అనే ఇద్దరు వ్యక్తులు శుక్రవారం సాయంత్రం సుమారు 3.30 గంటల సమయంలో వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగాయపల్లి గ్రామం శివారులో రైతు వేదిక వెనుకాల ఇద్దరు వ్యక్తులు నిషేధిత గంజాయిని అమ్ముతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి తన సిబ్బందితో వెళ్లారన్నారు.అక్కడ ఉన్న ఇద్దరు వ్యక్తులు పోలీస్ వాహనాన్ని చూసి పారిపోయేందుకు ప్రయత్నంచగా వెంటేనే ఎస్ఐ తన సిబ్బందితో వారిని వెబడించి పట్టుకొని వారి వివరాలు సేకరించారన్నారు. అన్వేష్ చేతిలో ఉన్న బ్యాగ్ ఓపెన్ చేయగా టేప్‌తో చుట్టబడిన గంజాయి ప్యాకెట్ ఉందని, 1 కిలో 270 గ్రాముల గంజాయిని సీజ్ చేసి వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. అలాగే గతంలో గంజాయి వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్‌లో ఐస్ క్రీమ్ బండి నడిపే శ్యామ్ దివాకర్, కుమ్మరి మల్లికార్జున్, భానుల వద్ద కొనుగోలు చేసి గంజాయి తాగడానికి అలవాటు- పడ్డారన్నారు. వారి దగ్గర గంజాయి కొని అమ్మగా వచ్చే డబ్బులతో జల్సాగా జీవించవచ్చనే ఉద్దేశంతో గంజాయి తాగుడుకు అలవాటు పడిన వేములవాడలోని సుభాష్‌నగర్‌కి చెందిన భూమేష్, అంబేద్కర్ నగర్‌కి చెందిన సచిన్, అగ్రహారంకి చెందిన సాయిలకు అమ్మేవారన్నారు.

## రామాలయానికి ఎయిర్ కర్టెన్స్ బహూకరణ



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఏప్రిల్ 13 /అక్షరం న్యూస్ : శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంకు భద్రాచలం పట్టణానికి చెందిన విష్ణు మెడికల్స్ అన్నె చరిత్, వైష్ణవి, అన్వేష్, కిషోర్, మధుసూదన్ రావులు ఎయిర్ కర్టెన్స్ బహూకరించారు. రామాలయం కార్యనిర్వహణాధికారి రమాదేవి కి వీటిని శనివారం అందజేశారు. వీటి విలువ రూ.55,500 ఉంటుందని తెలిపారు

## క్షేత్రస్థాయిలో పార్టీని నిర్మించడమే కామ్రేడ్ కాపుల వెంకటేశ్వర్లుకు ఇచ్చే ఘన నివాళి

**కాపుల వర్ధంతి సభలో నాయకుల ఉద్ఘాటన**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఏప్రిల్ 13 /అక్షరం న్యూస్

క్షేత్రస్థాయిలో పార్టీని నిర్మించడమే అమరజీవి కామ్రేడ్ కాపుల వెంకటేశ్వర్లు మనం ఇచ్చే ఘన నివాళి అని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి నర్సారెడ్డి లు అన్నారు.అమరజీవి కామ్రేడ్ కాపుల వెంకటేశ్వర్లు 9వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ముందుగా కాపుల చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ కాపుల వెంకటేశ్వర్లు పేదలు, కార్మికుల సమస్యలపై ప్రజా ఉద్యమాలు నిర్మించారని అన్నారు. సామాజిక సమస్యల పైన ఆయన పని చేశారని గుర్తు చేశారు. కామ్రేడ్ కాపుల వెంకటేశ్వర్లు సిపిఎం పార్టీ విధానాలకు లోబడి నిస్వార్థంగా, నిజాయితీగా కడవరకు ఎర్ర జెండా నీడలోనే సాగారని అన్నారు. నేడు దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజా, కార్మిక ,రైతాంగ వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని, ఎలక్టోరల్ బాండ్స్ పేరుతో లంచాలు తీసుకొని కార్పొరేట్లకు అనుకూలమైన నిర్ణయాలు చేస్తోందని ఆ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకువెళ్లి బిజెపిని ఓడించడమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని అన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు.నేడు పార్టీ ఎదుర్కొంటున్న ప్రతికూల పరిస్థితులలో క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై ప్రజలను కదిలించి ప్రజా ఉద్యమాలు నిర్వహించి పార్టీని క్షేత్రస్థాయిలో నిర్మించాలని అదే కామ్రేడ్ కాపుల వెంకటేశ్వర్లుకు మనం ఇచ్చే ఘన నివాళులు అని అన్నారు. ఈ వర్ధంతి సభలో పార్టీ సీనియర్ నాయకులు బి జి తిలక్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, లీలావతి పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి యు జ్యోతి, ఎం నాగరాజు, ఎస్ . డి.ఫిరోజ్, ఎస్ భూపేంద్ర, కోరాడ శ్రీనివాస్, నాయకులు ఎం వి ఎస్ నారాయణ, కాపుల లక్ష్మి ,డి కనక శ్రీ, డి జానకమ్మ,కాపుల దుర్గారావు, రాయల వెంకటేశ్వర్లు, చాట్ల శ్రీనివాస్, అప్పారి రాము తదితరులు పాల్గొన్నారు.

## కువైట్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు



హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 13(అక్షరం న్యూస్):

కువైట్ దేశంలో యునైటెడ్ మాస్ మీడియా టీం వారి ఆధ్వర్యంలో శనివారం అంగరంగ వైభవంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మన అంబేద్కర్ ను స్మరించుకుందాం రండి.. అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి పార్టీ ఎన్ఆర్ఐ కో కన్వీనర్ మహేశ్వర్ రెడ్డి, టిడిపి పార్టీ ఎన్ఆర్ఐ కో కన్వీనర్ వెంకట్ కోడూరి, ఇండియన్ ఎంబసీ కార్యనిర్వాహక సభ్యులు సోముశేఖర్, బిఆర్ఎస్ పార్టీ ఎన్ఆర్ఐ ప్రెసిడెంట్ అభిలాష, ప్రజా సేవకులు జీలకర్ర మురళి రాయల్, వేణు డ్యాన్సర్, గంగై గోపాల్, తమిళ్ రోలెక్స్ సినిమా హీరో జెర్రీ, తమిళ్ పెరియార్ టీమ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్రియేటివ్ మాస్ మీడియా మస్తాన్ మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి వేడుకలకు సహకరించిన రాజంపేట అస్లం షేక్, కే ఎస్ పి ప్రకాష్, యార్లగడ్డ చిన్న, షేక్ జలాల్, అమ్ము ముబారక్, ఫిలిప్ తెన్నేటి, హైపర్ హైదర్, మహ్మద్ రఫీ, మస్తాన్ మామ, షేక్ మహబూబ్ బాషా, ఉస్మాన్ ఘనీ, హాజీ ఖలీల్, చరణ్ చెర్రీ, షేక్ దౌలత్, కళ్యాణి, షేక్ ఖాజా, శాలం విష్ణు, రాము కు అభినందనలు తెలియజేశారు. భారతీయులందరికీ, ముఖ్యంగా తెలుగు ప్రజలందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు.

# శ్రీరామనవమి ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్

**శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో జరిగే రాములవారి కళ్యాణానికి పట్టాభిషేకానికి విచ్చేయు భక్తుల కోసం ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా....**

**రాముల వారి కళ్యాణానికి విచ్చేసే విఐపి భక్తులతోపాటు సాధారణ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఏప్రిల్ 13 /అక్షరం న్యూస్ : ఈనెల 17, 18వ తేదీన భద్రాచలంలో జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం మరియు పట్టాభిషేకం వేడుకను తిలకించడానికి వివిధ రాష్ట్రాల నుంచే కాక ,వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున భద్రాచలం వచ్చే భక్తుల కోసం చలువ పందిళ్లు, త్రాగునీరు, ప్రత్యేక వసతి తో పాటు కళ్యాణ మండపం వద్ద సెక్టార్ల ఏర్పాట్లు సోమవారం సాయంత్రం వరకు పూర్తి కావాలని, విధులకు కేటాయించిన సిబ్బంది 16వ తేదీ ఉదయం 8 గంటల వరకు వారి వారి ప్రదేశాలలో సిద్ధంగా ఉండాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా సంబంధిత అధికారులకు ఆదేశించారు. శనివారం నాడు భద్రాచలంలోని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి సంబంధించి ఆలయం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా అధికారులతో కలిసి ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళ్యాణం తిలకించడానికి వచ్చే భక్తులకు కళ్యాణ మండపానికి నేరుగా రావడానికి భక్తులకు తెలిసేలా ముఖ్యమైన ప్రదేశాలలో ఫ్లెక్సీలు రూట్ మ్యాప్ లు ఏర్పాటు చేయాలని, అలాగే భక్తులు కళ్యాణమండపంలోకి వెళ్లడానికి ఏర్పాటు చేసిన సెక్టార్లలో ప్రత్యేక అధికారులను నియమించినందున వారు ఉదయం ఎనిమిది గంటల వరకు వారి కేటాయించిన ప్రదేశాలలో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే ప్రతి సెక్టార్కు ఇద్దరు శానిటేషన్ సిబ్బంది అందుబాటులో ఉండాలని, అలాగే వాహనాలు పార్కింగ్ చేయడానికి వీఐపీలకు మరియు ప్రజలకు వేరువేరుగా ఏర్పాట్లు చేయాలని, పార్కింగ్ ప్రదేశాలలో మంచినీరు, టాయిలెట్లు మెడికల్ కి సంబంధించిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. అదేవిధంగా పోలీసు, సమాచార శాఖ, మెడికల్ సంబంధించిన స్టాల్స్, హెల్ప్ డేస్కులు సంబంధించిన బ్యానర్లు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎండాకాలం నడుస్తున్నందున భక్తులకు వారు బసచేసే ప్రాంతం నుండి కళ్యాణ మండపానికి రావడానికి రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని, అలాగే 25 లొకేషన్ ల నుండి నడవలేని భక్తులకు ప్రత్యేక వాలంటీర్స్ ద్వారా వీల్ చైర్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు. భక్తులు గోదావరిలోకి స్నానానికి వెళ్ళినప్పుడు ఎక్కువ లోతుకి వెళ్లకుండా ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని, అలాగే గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, మరియు భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా మైకులు ద్వారా సమాచారం అందిస్తూ ఉండాలని అన్నారు. ఐ టి సి మరియు మిషన్ భగీరథ అలాగే స్వచ్ఛంద సంస్థల ద్వారా భక్తులకు సమయానుకూలంగా మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు, మెడికల్ క్యాంపు ల ద్వారా ఓఆర్ఎస్ పాకెట్లు, మందులు సరఫరా చేయాలని అన్నారు. గోదావరి ప్రాంతానికి వెళ్లలేని భక్తుల కొరకు తాత్కాలికంగా 200 పంపులు ఏర్పాటు చేయాలని, మిషన్ భగీరథ ఎస్సి కి ఆదేశించారు. ఎవరైనా భక్తులు అస్వస్థతకు గురి అయితే సంబంధిత మెడికల్ సిబ్బంది వైద్య పరీక్షలు చేయడానికి కళ్యాణం జరుగు ప్రాంతంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు అంబులెన్సును కూడా సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. భక్తులు సేదతీరడానికి ప్రత్యేకమైన కుడళ్ళలో చలువ పందిళ్ళను ఏర్పాటు చేయాలని, అక్కడ మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు భక్తులకు అందించడానికి సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. కళ్యాణ మండపం మరియు భక్తులు అధికంగా ఉన్న ప్రదేశాలలో ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా చెత్తను తొలగించాలని ఈవో గ్రామపంచాయతీకి ఆదేశించారు. అగ్నిమాపక శాఖ ద్వారా భద్రాచలంలోని భక్తులు సెద తీరే ప్రాంతాలలో మరియు కళ్యాణం జరుగు ప్రదేశాలలో తప్పనిసరిగా ఫైర్ ఇంజన్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం ఉచిత తలంబ్రాలు కౌంటర్లు 60, ప్రసాదం కౌంటర్లు 19 ఏర్పాటు చేయాలని, అలాగే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పూర్తిస్థాయిలో సమాచారం అందించడానికి 25 సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. భక్తులంతా అధిక సంఖ్యలో వచ్చి స్వామివారి కళ్యాణము మరియు పట్టాభిషేకము తిలకించి స్వామివారిని దర్శించుకొని కళ్యాణ తలంబ్రాలు మరియు ప్రసాదము తీసుకొని సురక్షితంగా వారి వారి ప్రాంతాలకు తిరిగి వెళ్ళడానికి సంబంధిత అధికారులు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని, అధికారులంతా వారి సిబ్బందితో సమన్వయంతో పనిచేసి కళ్యాణము, పట్టాభిషేకము విజయవంతం అవ్వడానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్, దేవస్థానం ఈవో రమాదేవి, ఆర్డిఓ దామోదర్ రావు, డి ఆర్ డి ఓ విద్యా చందన ,ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ తిరుమలేష్, డి ఎం హెచ్ ఓ శిరీష, ఇరిగేషన్ డి ఈ శ్రీనివాస్, ఎస్ డి సి సుమా, డి ఏ ఓ బాబురావు, తాసిల్దార్ శ్రీనివాస్, జిపిఈఓ శ్రీనివాస్ మరియు వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగం రక్షణకు బిజెపిని ఓడించాలి..సిఐటియు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఏప్రిల్ 13/ అక్షరం న్యూస్ : భారత రాజ్యాంగం రక్షణ కోసం బిజెపిని ఓడించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి కార్మికులకు మృతి చేశారు సిఐటియు ఆధ్వర్యంలో సామాజిక న్యాయ వారోత్సవాల్లో భాగంగా హమాలి యూనియన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సభను నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు పట్టణ నాయకులు నాగరాజు అధ్యక్షతన జరిగిన సభలో బ్రహ్మచారి మాట్లాడారు బిజెపి అనుసరిస్తున్న మనువాద భావజాలంతో రాజ్యాంగానికి ప్రమాదం వచ్చిందని 400 ఎంపీ సీట్లు గెలిపిస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తామని మను ధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగంగా అమలు చేస్తామని బిజెపి పార్లమెంటు సభ్యులు బరంగంగా ప్రకటిస్తున్నారు రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు ప్రజాస్వామికి హక్కుల పైన కేంద్ర బీజేపీ ప్రభుత్వం దాడి చేస్తుందని సిఐటియు విమర్శించింది బిజెపి పాలనలో అవినీతి చట్టబద్ధం చేయబడిందని అందుకు ఎన్నికల బాండ్లు అనే పథకమే నిదర్శనమని సిఐటియు పేర్కొన్నది కులం మతం సామాజిక ఆర్థిక అనుచవేతలు బిజెపి పాలనలో తీవ్ర రూపం దాల్చాయని సిఐటియు పేర్కొన్నది అంటరానితనానికి వ్యతిరేకంగా ఆర్థిక సామాజిక సాంస్కృతిక సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషిని నేటి తరమంతా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు భారతదేశంలో ఆర్థిక అసమానతలు రోజు రోజుకి తీవ్రమవుతున్నాయని సంపద కొద్దిమంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకరించబడుతుందని సిఐటియు పేర్కొన్నది భూములు పరిశ్రమలు సహజ వనరులు ప్రభుత్వం ఆధీనంలో ఉండాలని రాజ్యాంగ మౌలిక స్వరూపానికి వ్యతిరేకంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశ ప్రజల సకల సంపదను ప్రైవేటు కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతుందని విమర్శించారు ప్రభుత్వ రంగాన్ని బలహీన పరచటం ద్వారా భవిష్యత్తు తరాలకు ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తుందని పేర్కొన్నారు నిరుద్యోగం తీవ్రమైన సమస్యగా ముందుకొచ్చిందని ఎందుకు బిజెపి ప్రభుత్వం అనుసరించిన కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలే కారణమని సిఐటియు పేర్కొన్నది రిజర్వేషన్లు సైతం రద్దు చేస్తామని బాహాటంగా ప్రకటిస్తున్న బిజెపిని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఓడించటమే అంబేద్కర్ ఇచ్చే నివాళి అని పేర్కొన్నారు సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ మతోన్మాదం బిజెపి కార్మిక హక్కులపై దాడి చేస్తుందని కార్మిక చట్టాలను రద్దు చేస్తుందని విమర్శించారు కార్మిక హక్కులు ఉండాలంటే బిజెపిని ఓడించాలని కృప చేశారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు సభలో చెన్నుపాటి హమాలి యూనియన్ సిఐటియు నాయకులు సాయి శ్రీను సత్యం నాగయ్య వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీఎస్ యుటిఎఫ్ 11వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఏప్రిల్ 13 /అక్షరం న్యూస్ : యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం, భద్రాచలం నందు టి ఎస్ యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు టీఎస్ యుటిఎఫ్ భద్రాచలండివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా యూటీఎఫ్ రిటైర్డ్ సీనియర్ నాయకులు అడప. రామగోపాలరావు చే పతాకావిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి యు టి ఎఫ్ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ టీఎస్ యుటిఎఫ్ ఏర్పడి దశాబ్ద కాలంగా ఎన్నో ఉద్యమాలు ద్వారా ప్రభుత్వ రంగాన్ని కాపాడుతుందని, అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని, ఇదే ఒరవడితో పెండింగ్ డీఏలసాధన, పిఆర్సి అమలు, సిపిఎస్ రద్దు, ఆగిపోయిన బదిలీలు, పదోన్నతులు కొనసాగింపు తదితర సమస్యలపై సంఘటితం కావలసిన సమయం ఆసన్నమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్ విజయకుమార్ దుమ్ముగూడెం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరుణ కుమార్ సంఘం.శ్రీనివాస్ భద్రాచలం అధ్యక్షులు జే.శ్రీను సీనియర్ నాయకులు రాజ శ్రీనివాస్, విజయబాబు, భద్రాచలం ఉపాధ్యక్షులు ఎస్ ఆశాలత దుమ్ముగూడెం ఉపాధ్యక్షులు అనసూయ, రిటైర్డ్ సీనియర్ నాయకులు జి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు రాంబాబు, రమణమూర్తి,భాష్య,మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# అసభ్యపదజాలంతో సీఎం రేవంత్ రెడ్డిని ట్రోల్ చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

**సిరిసిల్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గడ్డం మధుకర్**



రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఏప్రిల్ 13 (అక్షరం న్యూస్): సీఎం రేవంత్ రెడ్డిని అసభ్య పదజాలంతో దూషించిన నల్ల బాలు ఐడి కలిగిన వ్యక్తి అసభ్యకరమైన వీడియోను తీసి ట్విట్టర్ ఎక్స్ లో పోస్ట్ చేశాడని ఇతనిపై చట్టపరమైన తగు చర్యలు తీసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం మధుకర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా గడ్డం మధుకర్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హైదరాబాద్ గాంధీ భవన్ లో ప్రెస్ కాన్ఫరెన్స్ లో మాట్లాడిన వీడియో ను అసభ్య పదజాలంతో ట్రోల్ చేస్తూ ట్విట్టర్ లో పోస్ట్ చేసినా వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నల్ల బాలు అనే వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఎక్స్( ట్విట్టర్) ఐడిని బ్లాక్ చేయాలని పట్టణ సీఐ రఘుపతి కి పిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి గడ్డం మధుకర్ చోటు తో పాటు యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు చిందం శ్రీనివాస్, పైసా ఆంజనేయులు, గడ్డం కిరణ్, అకేని సత్తిష్, ముస్తఫా, నల్ల శ్రవణ్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ జడ్పీటిసి మాలోతు ప్రియాంక కాంగ్రెస్ పార్టీలో చేరిక...

**మంత్రి తుమ్మల నాగేశ్వరావు సమక్షంలో జడ్పీటిసి ప్రియాంక చేరిక..**



ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 13 (అక్షరంన్యూస్)

రఘునాథపాలెం మండలం జడ్పీటిసి మాలోత్ ప్రియాంక బి.ఆర్.ఎస్ పార్టీ నుండి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గ ప్రసాద్ ,నగర పార్టీ అధ్యక్షులు జావేద్ , సీనియర్ నాయకులు గుత్తా వెంకటేశ్వర్ రావు , కార్పొరేటర్లు మల్లీదు జగన్ , దుద్దుకూరి వెంకటేశ్వర్లు, సైదులు , దిరిశాల చిన్న వెంకటేశ్వరావు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మునేరు సీసీ వాల్ ప్రొటెక్షన్ నిర్మాణ పనులపై సంస్థ ప్రతినిధులతో మంత్రి తుమ్మల సమీక్ష...



ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 13 (అక్షరంన్యూస్)

శనివారం: మున్నేరు సీసీ వాల్ ప్రొటెక్షన్ నిర్మాణ పనులపై నిర్మాణ సంస్థ ప్రతినిధులతో రాష్ట్ర వ్యవసాయ, సహకార,చేనేత, మార్కెటింగ్ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అయిన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులకు పలు సీసూచలు చేశారు ముఖ్యంగా

ఈ ప్రాజెక్ట్ రెండు నియోజకవర్గాల ప్రజలకు సంబంధించినదని, ఇరువైపులా ప్రజలను ఆహ్లాదపరిచే విధంగా నిర్మించాలని,వీలైతే బోటింగ్ కూడా ఏర్పాటు చేయాలని,భవిష్యత్తులో వాల్ ఎత్తు పెంచుకోవడానికి వీలుగా నిర్మాణం చేపట్టాలని సూచించారు.అంతే కాకుండా వర్షాకాలంలో ఎంత వరద వచ్చినా మురుగు కాలువల ద్వారా పట్టణంలోకి బ్యాక్ వాటర్ రాకుండా ప్రతిష్టమైన డ్రైనేజీ సిస్టం ను ఏర్పాటు చేయాలని,ప్రాజెక్ట్ మొదలైన ప్రాంతం నుండి ప్రకాష్ నగర్ క్రింద ప్రాంతం వరకు ఎపుడూ నీళ్ళు నిలువ వుండే విధంగా ఏర్పాట్లు చేయాలని అవసరమైతే కొత్త చెక్ డ్యాంల నిర్మాణానికి ప్రపోజల్స్ తయారు చేసి ఖమ్మం పట్టణానికి త్రాగు నీరు ఎద్దడి రాకుండా చూడాలని కోరారు.....అదేవిధంగా నదిలో చెత్త పడేయకుండా రెయిలింగ్ ఏర్పాటు చేయాలని, వైకుంఠ ధామం దగ్గర స్నానాలు చేయడం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని,అవసరమైన చోట మెట్లు కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందని అన్నారు.ప్రాజెక్ట్ కి సంబంధించిన భూసేకరణ విషయంలో ఏదైనా సమస్య తలెత్తితే నా దృష్టికి తీసుకువస్తే కలక్టర్ తో మాట్లాడి సమస్య పర్యారానికి కృషి చేస్తానని నిర్మాణ సంస్థ ప్రతినిధులకు హామీ ఇచ్చారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని...

**జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు చేసి నివాళులర్పించిన..కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ**





ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 13 (అక్షరంన్యూస్)

రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్డీ మహాత్మ జ్యోతిరావు పూలే పుట్టినరోజు 1827 ఏప్రిల్ 11 సందర్భంగా జనులందరికీ ఇవే మా 198 వ జయంతి ఉత్సవ శుభాకాంక్షలు బోధిసత్వ బాబాసాహెబ్ డాక్టర్

బి ఆర్ అంబేద్కర్ ... తన ముగ్గురు గురువుల్లో మహాత్మ జ్యోతిరావు పూలే కూడా ఒక గురువుగా స్వీకరించారు పూలే అంబేద్కర్ల భావజాలం కలిసిందే అంబేద్కర్ ఇజం ... చదువు తల్లి సావిత్రిబాయి పూలే సహకారం తోడు... మాన్యవర్ కాన్సిరాం ఆచరణ కూడా... ఇంకా బుద్ధిజంతో సహా నేటి భారత రాజ్యాంగం మన విముక్తికి తొలిమెట్టు. ముఖ్యమైనది కూడా . మరువకు సుమ...పైన వాటిని సాధించడమే ఆచరించటమే నేటి మహాత్మ పూలే నిజమైన వారసుల కర్తవ్యం

విద్య అంటే కేవలం చదవటం రాయటం మాత్రమే కాదు సామాజిక స్పృహను కూడా కలిగి ఉండటం...

ముఖ్యంగా ఓబీసీ సమాజమా మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో ధర్మచక్రాన్ని ముందుకు నడిపించండి అని పిలిపించిన కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ మహిళ రాష్ట్ర కన్వీనర్ బెల్లంకొండ శ్యామల రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిశాల వెంకన్న మాదిగ జిల్లా ప్రచార కార్యదర్శి కనకపొడి వీరస్వామి మాదిగ జిల్లా నాయకులు వెంకన్న మాదిగ కొమ్ము రాజేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల హక్కులు కాపాడాలి అంటే బీ.ఆర్.యస్ ఎంపీలు పార్లమెంట్ లో ఉండాలి...

- రానున్న రోజుల్లో బీ.ఆర్.యస్ పార్టీదే భవిష్యత్, కేసీఆర్ గారి పాలన మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు..
- పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలందరీ సహకారం తో ఖమ్మం లో బీ.ఆర్.యస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం...
- మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది..
- ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విపలం అయింది
- రైతులకు 25వేల నష్టపరిహారం తో పాటుగా వరి పంటకు రూ. 500 రూపాయలు బోనస్ ప్రభుత్వం వెంటనే ఇవ్వాలి..
- సాగునీరు, తాగునీరు ప్రజలకు ఇవ్వకపోవడం తో పాటుగా రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయని కాంగ్రెస్ కి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలి...
- పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటాం..
- వేంసూరు మండల బీ.ఆర్.యస్ పార్టీ ముఖ్య నాయకులతో జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు
- పాల్గొన్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య





ఖమ్మం/తల్లాడ వేంసూరు, 13 ఏప్రిల్ (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కులను కాపాడాలి అంటే బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీలు పార్లమెంట్ లో ఉండాలని అలానే కష్టకాలం లో పార్టీకి అండగా నిలబడుతానని ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు. రానున్న రోజుల్లో బీ.ఆర్.యస్ పార్టీదే భవిష్యత్ అన్నారు. శనివారం నాడు వేంసూరు మండలం మర్లపాడు గ్రామం లో బీ.ఆర్.యస్ పార్టీ మండల ముఖ్య నాయకులతో జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశం లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ,మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలసి పాల్గొన్న ఆయన మాట్లాడుతూ

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో బీ.ఆర్.యస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. శాసనసభ ఎన్నికల ముందు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు.

ఆరు గ్యారెంటీలను నమ్మి కాంగ్రెస్ కు ఓటేసి తప్పు చేశామని రైతులు, ప్రజల నుండి వినిపిస్తుందని తెలంగాణ ప్రజలు తిరిగి కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. సాగునీరు, తాగునీరు లేక రైతాంగం తో పాటుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. రైతులకు ఎకరాకు 25 వేలు పంట నష్టపరిహారం తో పాటుగా కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు పండిన వరి పంటకు రూ. 500/- వందల రూపాయలు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో పార్టీ శ్రేణులు ప్రజల వద్దకు వెళ్లి కేసీఆర్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందించిన తీరును వివరించాలని కోరారు, రైతుల కోసం రైతు బంధు, రైతు బీమా లాంటి విప్లవాత్మక పథకాలు దేశం లోనే ఎక్కడ లేవని అలాంటి పథకాలను తెలంగాణ రాష్ట్రం లో అమలు చేసి రైతుకు పెట్టుబడి సహాయం, పుష్కలంగా సాగునీరు, ఉచిత విద్యుత్, పంట కొనుగోలు చేసి రైతు కుటుంబాలకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు కేసీఆర్ అన్నారు.

తను ఎంపీ గా గెలవకముందు ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఒక్క నేషనల్ హైవే కూడా ఉండేది కాదని తరువాత కేంద్రం పై పోరాడి పలు రోడ్లను నేషనల్ హైవే లాగా మార్చడం తో పాటుగా వందల కోట్ల నిధులు కేంద్రం నుండి తీసుకువచ్చి ఎన్నో గ్రామాల మధ్య లింక్ రోడ్లను బీటీ రోడ్లగా మార్చమని గుర్తు చేశారు అలానే రైల్వే పనులు కూడా పూర్తి చేసుకున్నమన్నారు. పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని ఆయన బరోసా ఇచ్చారు. ఈ సమావేశం లో డిసిసిబి డైరెక్టర్ గోర్ల సంజీవరెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు పాలా వెంకటరెడ్డి , ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు , జడ్పీటిసి మారోజు సురేష్

, బి ఆర్ స్ పార్టీ ప్రధాన కార్యదర్శి కండె వెంకటేశ్వరరావు , టెలికం డైరెక్టర్ మిరియాల ప్రసాద్ , దొడ్డ వెంకటకృష్ణారెడ్డి , నల్లగొండ్ల అంజిరెడ్డి , గాదె శ్రీనివాసరావు , సొసైటీ అధ్యక్షులు కాటే జమలరావు సహా పలువురు ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు, నాయకులు తదితరులు ఉన్నారు.



# రామ్, జాన్వీలతో జగదేకవీరుడికి సీక్వెల్

- నేను చేయలేని పాత్రను తేజ చేశాడు
- చిరంజీవి మనోగతం

13 ఏప్రిల్ (అక్షరంన్యూస్)
సౌత్ ఇండియా ఫిల్మ్ ఫెస్టివల్ 2024లో భాగంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మెగాస్టార్ చిరంజీవి హాజరయ్యారు. ఈ ఈవెంట్లో రాజీవ్ మసంద్ అడిగిన పలు ప్రశ్నలకు చిరు సమాధానం కూడా చెప్పాడు. ఈ నేపథ్యంలోనే 'జగదేక వీరుడు.. అతిలోక సుందరి' సీక్వెల్ గురించి మాట్లాడుతూ చిరు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'రామ్ చరణ్ ఈ మధ్య ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సాన తో ఒక మూవీ ప్రారంభించాడు. ఈ మూవీలో హీరోయిన్‌గా శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ నటిస్తుంది. అయితే మూవీ లాంచ్ ఈవెంట్‌లో జాన్వీతో మాట్లాడుతున్నప్పుడు కొంచె భావోద్వేగంగా అనిపించింది. అమెని చూస్తున్నప్పుడు శ్రీదేవి గుర్తుకువచ్చింది. ఇండస్ట్రీ మంచి నటిని కోల్పోయింది. రామ్‌చరణ్, జాన్వీ కపూర్ 'జగదేక వీరుడు.. అతిలోక సుందరి' సీక్వెల్ తీస్తే చూడాలని ఉంది.' అంటూ చిరు వెల్లడించాడు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అలాగే హనుమాన్ ఫేమ్ తేజ సజ్జానిని ప్రశంసించాడు. తేజాను చూపిస్తూ 25 ఏళ్ల క్రితమే బాలనటుడి సినిమాలోకి రంగ ప్రవేశం చేశాడని, ఇంద్ర చిత్రంలో నటించాడని, ఇప్పుడు హనుమాన్ సినిమాలో నటించి అందరి ప్రేమలను పొందాడని కొనియాడారు. అతడికి టాలీవుడ్ లో ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేదని, తనని అభిమానిస్తూ, తన చిత్రాల్ని స్పూర్తిగా తీసుకొని హీరో అయ్యాడని, హనుమాన్ తో తనని తాను నిరూపించుకున్నాడని పేర్కొన్నారు. 'నేను కూడా హనుమాన్ పై ఎప్పటి నుంచో సినిమా చేయాలని కున్నానని, కాను కుదరలేదని', తన ప్రయాత్నానికి ముందే తేజా చేసి చూపించాడని చిరు మెచ్చుకున్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే.. చిరు ప్రస్తుతం విశ్వంభర సినిమాలో నటిస్తున్నాడు. బింబిసార ఫేమ్ వశిష్ఠ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రంలో త్రిష కథనాయికగా నటిస్తుంది.

# అపజయాల గురించి ఆలోచించను: రష్మిక





13 ఏప్రిల్ (అక్షరంన్యూస్)
వరుస విజయాలు అందుకుంటూ జోష్ మీద ఉన్నారు రష్మిక ఇటీవల 'యానిమల్'లో తన నటనతో మెప్పించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తాను విజయాలను పెద్దగా పట్టించుకోనన్నారు. దానికి గల కారణాన్ని వివరించారు. నాకంటే అందమైన, తెలివైన అమ్మాయిలు చాలామంది ఉన్నారు. వాళ్లు నటనలోనూ ప్రతిభావంతులే. మనల్ని మనం నిరూపించుకునే అవకాశం కొద్దిమందికే వస్తుంది. నాకు అలాంటి అవకాశాలు వచ్చాయి కాబట్టే ఈ స్థానంలో ఉన్నాను. నన్ను గుర్తించిన దర్శక, నిర్మాతలకు కృతజ్ఞతలు చెప్పాలి. కెరీర్‌లో సాధించిన జయాపజయాలను పట్టించుకోకూడదు. ఏ రంగంలోనైనా అవి సాధారణం. ఇటీవలే ఈవిషయాన్ని తెలుసుకున్నాను. మనం చేసే ప్రతీ పనిని ప్రేక్షకులు గమనిస్తారు. ప్రశంసలు, విమర్శలు ఎదురవుతాయి. వాటి గురించి ఆలోచిస్తే మానసికంగా కుంగిపోతాం. జీవితంలో ముందుకుసాగలేం. అందుకే వాటిని పట్టించుకోను అని చెప్పారు. ప్రస్తుతం రష్మిక తెలుగు, హిందీల్లో వరుసగా సినిమాలు చేస్తున్నారు. అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ తెరకెక్కిస్తున్న 'పుష్ప2'లో నటిస్తున్నారు. అందులో శ్రీవల్లిగా అలరించేందుకు సిద్ధమవుతున్నారు. 'పుష్ప' బాక్సాఫీసు వద్ద అత్యధిక వసూళ్లు రాబట్టడం, అందులోని నటనకుగాను అల్లు అర్జున్‌కు జాతీయఅవార్డు రావడం, దేవిశ్రీ ప్రసాద్‌కు ఉత్తమ సంగీత దర్శకుడిగా జాతీయ పురస్కారం దక్కడంతో ఈ సీక్వెల్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆగస్టు 15న ఇది విడుదల కానుంది. ఇటీవల విడుదల చేసిన రష్మిక లుక్‌కు మంచి ప్రేక్షకాదరణ వచ్చింది.

# ధర్మవరపు మేనల్లుడితో మ్యాకప్ మ్యాన్

13 ఏప్రిల్ (అక్షరంన్యూస్)
అభిరామ్ మూవీస్ బ్యానర్ పై సీనియర్ మేకప్ మ్యాన్ కుమార్ మెట్టుపల్లి నిర్మాతగా, దివాకర్ యడ్ల దర్శకుడిగా పరిచయం అవుతున్న చిత్రం మ్యాకప్ మ్యాన్. దివంగత ప్రముఖ నటుడు ధర్మవరపు సుబ్రహ్మణ్యం గారి మేనల్లుడు శ్రీకాంత్ అవుటూరి ఈ చిత్రంతో హీరోగా పరిచయం అవుతున్నారు. పోలూరు ఘటిక చలం డైలాగ్స్, ఎం ఎం శ్రీలేఖ సంగీతం అందిస్తున్నారు. శనివారం ఈ చిత్ర ప్రారంభోత్సవం హైదరాబాద్ లోని ఫిల్మ్ ఛాంబర్ లో గ్రాండ్ గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దర్శకుడు రవి కుమార్ చౌదరి, నిర్మాతలు లయన్ సాయి వెంకట్, భరత్ పారేపల్లి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. దర్శకుడు రవి కుమార్ చౌదరి క్లాప్ కొట్టారు. లయన్ సాయి వెంకట్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా, భరత్ పారేపల్లి తొలి షాట్ కు గౌరవ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్ లో... అతిథిగా హాజరైన ప్రముఖ దర్శకులు రవి కుమార్ చౌదరి మాట్లాడుతూ..'నేను దర్శకుడిగా పరిచయం అయినప్పుడు మా గురువు సాగర్ గారు ఎంత హ్యాపీగా ఫీల్ అయ్యారో, ఇప్పుడు కూడా నేను అంతే ఆనందం గా ఉన్నాను. నా దగ్గర అసిస్టెంట్ గా వర్క్ చేసిన దివాకర్ మంచి స్టోరీ టెల్లర్. చాలా ప్యాషన్ తో పని చేస్తాడు. ఈ కథను చాలా అద్భుతంగా రాశాడు. తనతో పాటు చిత్ర యూనిట్ అందరికీ ఈ చిత్రం మంచి పేరు తెచ్చిపెట్టాలని కోరుకుంటున్నా' అని అన్నారు.

లయన్ సాయి వెంకట్ మాట్లాడుతూ..'ప్రతి చిత్రానికి మేకప్ మ్యాన్ పాత్ర చాలా కీలకం గా ఉంటుంది. అలాంటి మేకప్ మ్యాన్ ప్రాముఖ్యతను ఈ చిత్రంలో చూపించడం చాలా ఆనందంగా ఉంది. ఈ చిత్రం మంచి విజయం సాధించాలని భగవంతుని ప్రార్థిస్తున్నా' అని అన్నారు. భరత్ పారేపల్లి మాట్లాడుతూ..'దర్శకుడు దివాకర్ మంచి కథతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. మంచి విజయం సాధించి దర్శకుడుగా మరిన్ని చిత్రాలు తెరకెక్కించాలని కోరుతున్నా' అని అన్నారు.

చిత్ర హీరో శ్రీకాంత్ కవుటూరి మాట్లాడుతూ.. 'నాకు కామెడీ అంటే చాలా ఇష్టం. చిన్నప్పట్నుంచీ మామయ్యను చూసి పెరగడం తో సినిమాలపై ఆసక్తి కలిగింది. ఇలాంటి మంచి కాన్సెప్ట్ తో హీరోగా పరిచయం అవడం చాలా ఆనందంగా ఉంది' అని అన్నారు. చిత్ర దర్శకుడు దివాకర్ యడ్ల మాట్లాడుతూ..'చిత్ర పరిశ్రమలో మేకప్ మ్యాన్ ప్రాముఖ్యత చాలా కీలకంగా ఉంటుంది. అలాంటి మేకప్ మ్యాన్ ల జీవితాలను ఇందులో చూపిస్తాము. వాళ్ళ లైఫ్ స్టైల్, వాళ్ళు ఎదుర్కొంటున్న సమస్యలను ఇందులో చూపించబోతున్నాం. త్వరలో షూటింగ్ మొదలు పెడుతున్నాం' అని చెప్పారు.

చిత్ర నిర్మాత కుమార్ మెట్టుపల్లి మాట్లాడుతూ..'సినిమా నిర్మించాలని ఎప్పటినుంచో ప్లాన్ చేస్తున్నా. ఇన్నాళ్లకు మంచి కథతో ప్రొడక్షన్ స్టార్ట్ చేయడం హ్యాపీ గా ఉంది' అని చెప్పారు. సీనియర్ రచయిత ఘటిక చలం, నటులు కట్టా రంజిత్ ఆనంద్ భారతి చిట్టిబాబు, రచయిత నాగరాజు చిత్ర యూనిట్ కు తమ అభినందనలు తెలియజేశారు.

# జాతీయ అగ్నిమాపక దినోత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ఏప్రిల్ 13 (మెట్రో ఉదయం):
నేషనల్ ఫైర్ సర్వీస్ వీక్ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14నుంచి 20 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది. అగ్నిమాపక సిబ్బంది త్యాగాలను, విజయాలను, ధైర్యసాహసాలను గుర్తించడం, అగ్నిమాపక శాఖ ద్వారా అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కలిగించి, తద్వారా అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించడం జాతీయ అగ్నిమాపక దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం. ఫైర్ సర్వీస్ వీక్ లో భాగంగా ప్రమాద%శీ% సంభవించకుండ, సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన పోస్టర్స్, కరపత్రాలను ఓయూ లో ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ ప్రొఫెసర్ రవీందర్ యాదవ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో ఉన్నటువంటి అన్ని విద్యాసంస్థలను, విద్యార్థులను భాగస్వాములను చేసి అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రచారం నిర్వహిస్తామని ఓయూ విసీ తెలిపుతూ అగ్నిమాపక సిబ్బంది యొక్క సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి మధుసూదన్ రావు, ఏడిఎఫ్ ఓ సురేష్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, ఎస్ ఎఫ్ ఓ. కె. రామకృష్ణారెడ్డి, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# 'భజే వాయు వేగం' మోషన్ పోస్టర్ విడుదల




13 ఏప్రిల్ (అక్షరంన్యూస్)
గతేడాది 'బెదురులంక' సినిమాతో ప్రేక్షకులను అలరించాడు టాలీవుడ్ నటుడు కార్తికేయ. ఈ సినిమా కమర్షియల్‌గా మంచి విజయాన్ని అందుకుంది. ఇక ఈ సినిమా అనంతరం కార్తికేయ యూవీ క్రియేషన్స్‌లో ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. 'భజే వాయు వేగం' అనే టైటిల్‌తో వస్తున్న ఈ సినిమాకు ప్రశాంత్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్ విడుదల చేసిన విషయం తెలిసిందే. తాజాగా మూవీ నుంచి మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్.స్పీడుగా దూసుకుపోయే కారు, డిక్కీలో డబ్బుల మూటలతో ఫుల్ యాక్షన్ ప్యాక్‌డ్‌గా సాగింది. ఇక ఈ సినిమాలో కార్తికేయ సరసన ఐశ్వర్య మీనన్ కథానాయికగా నటిస్తోంది. రాహుల్ టైసన్, తనికెళ్ల భరణి, రవిశంకర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి రథన్ సంగీతాన్ని అందిస్తున్నారు. షూటింగ్ కూడా పూర్తయ్యింది. త్వరలోనే విడుదల తేదీని అనౌన్స్ చేయనున్నారు మేకర్స్.

# మనోజ్ దంపతులకు పాప



13 ఏప్రిల్ (అక్షరంన్యూస్)
టాలీవుడ్ స్టార్ హీరో మంచు మనోజ్‌అభిమానులకు శుభవార్త. మంచు మనోజ్ దంపతులు తల్లిదండ్రులయ్యారు. శనివారం ఉదయం మంచు మౌనిక పండంటి పాపకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని మంచు లక్ష్మి సోషల్ మీడియాలో రాసుకోస్తూ.. మా ఇంట్లోకి చిన్న దేవత వచ్చింది. మనోజ్ -మౌనిక దంపతులు పాపకి జన్మనిచ్చారు. అన్నగా ధైరవ్ సంతోషంగా ఉన్నాడు. అప్పుడే తనకి ఎంఎం పులి అనే నిక్ నేమ్ కూడా పెట్టాము. శివుడి ఆశీస్సులు ఈ ఫ్యామిలీపై ఉండాలని కోరుకుంటున్నాను అని మంచు లక్ష్మి రాసుకోచ్చింది.

# సత్యం రాజేశ్..టెనెంట్ ఫ్యామిలీ



13 ఏప్రిల్ (అక్షరంన్యూస్)
సత్యం సినిమాతో అద్భుతమైన కమెడియన్‌గా గుర్తింపు తెచ్చుకున్న టాలీవుడ్ నటుడు సత్యం రాజేశ్ ఆ తర్వాత కామెడియన్‌గా తనకంటూ సెపరేట్ ఇమేజ్ సంపాదించుకున్నాడు. ఇక ఈ కామెడియన్ హీరోగా మారిన విషయం తెలిసిందే. గతేడాది 'మా ఊరి పొలిమేర' 2 అంటూ వచ్చి సూపర్ హిట్ అందుకున్నాడు. 'మా ఊరి పొలిమేర'కు సీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం బ్లాక్ మేజిక్ కాన్సెప్ట్‌తో తెరకెక్కి మంచి విజయాన్ని అందుకుంది. ఇక ఈ సినిమా అనంతరం సత్యం రాజేష్ వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు. తాజాగా రాజేష్ నటిస్తున్న తాజా చిత్రం టెనంట్ ఫ్యామిలీ ఎమోషనల్ థ్రిల్లర్‌గా వస్తున్న ఈ చిత్రానికి వై.యుగంధర్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు తాజాగా మూవీ నుంచి మేకర్స్ రిలీజ్ ట్రైలర్ విడుదల చేశారు. ప్రస్తుత సమాజంలో మహిళలు ఎంత అప్రమత్తంగా ఉండాలో తెలియజేసేలా ఈ ట్రైలర్ సాగింది. ఇక ఈ సినిమాను శ్రీరామనవమి కానుకగా ఏప్రిల్ 19న విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ చిత్రాన్ని మహాతేజ క్రియేషన్స్ బ్యానర్ పై మోగుళ్ళ చంద్రశేఖర్ రెడ్డి నిర్మిస్తున్నారు. రవీందర్ రెడ్డి .ఎన్ సహా నిర్మాత. మేఘా చౌదరి, చందన పయావుల, భరత్ కాంత్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సాహిత్య సాగర్ సంగీతం అందిస్తున్నారు.

## దళిత జనోద్ధరణకు రామానుజుల శ్రీకారం

**సంస్కరణ వాది ఆచార్య రామానుజులు**

**ఆళ్వారుల్లో దళితలకు పెద్దపీట**



హైదరాబాద్,ఏప్రిల్13( ((అక్షరంన్యూస్)

ఇటీవల హైదరాబాద్ ముచ్చింతల్‌లో సమతామూర్తి రామానుజల విగ్రహావిష్కరణతో ఆయన గొప్పతనమేంటో ప్రపంచానికి తెలిసే అవకాశం వచ్చింది. నిజానికి తమిళనాట అప్పట్లో కులాచారాలు బలంగా ఉండేవి. ఆ కాలంలోనే దళితజనోద్ధరణకు రామానుజులు విశేషంగా కృషి చేశారు. చాపకూడు సహా దళితులను ఆళ్వారులుగా స్వీకరించి వారికి మంత్రోపదేశం ఇచ్చారు. అలా చేరిన వారిలో అగ్రగణ్యులు దళితులే. ఇలా రామానుజా చార్యుల వారు ఆనాడే సంఘసంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఎప్పుడూ విభిన్నంగా ఆలోచించే ఆయన ఓ రకంగా సంస్కరణ వాది. ఆనాడే అస్పృశ్యతను వ్యతిరేకించారు. ఆయన నిర్మించిన ఆచార్య పరంపరలో దళితులుకూడా ఉన్నారు. చాపకూడు అంటే సహపంక్తి భోజనాన్ని ఆనాడే ఏర్పాటు చేసి ఆచరించి చూపారు. నేర్చుకోవాలన్న తపన ఉన్నవారు ఎవరైనా కులాలకు అతీతంగా ఆహ్వానించారు. అలా వచ్చిన వారు ఎందరో ఆయన శిష్యగణంగా ఉండిపోయారు. ఆకాలంలో ఆడవారికి, బ్రాహ్మణేతరులకి ఉపదేశం అనేదే లేదు. విలువైన మంత్రాలను ఇతరకుల ఉపదేశించకుండా ఉంటే, విలువైనవి మన వద్ద ఉండి కూడా నష్టం ఎందుకు పొందాలి అని రామానుజాచార్యుల వారు ఆనాడే ఆలోచన చేశారు. రుచి ఉన్న వారికి, మేము కూడా బాగుపడతాం, నాకూ తెల్సుకోవాలని ఉంది అనే వారందరికీ అందించాలి అని ఆచార్య పరంపర ఏర్పాటు చేసారు. అలా ఆయన సంస్కరణలకు శ్రీకరాం చుట్టారు. తనవరకు తీసుకుంటే సుమారు 40 సంవత్సరాలు దాటి, సన్యాసాశ్రమాన్ని స్వీకరించిన జ్ఞాని అయి ఉన్నప్పటికీ చరమ శ్లోకలో ఉన్న గంభీరమైన తాత్పర్యాన్ని తెలుసుకోవడానికి 300 మైళ్ల దూరంలో ఉన్న ఆచార్యుడి వద్దకి నడిచి 18 సార్లు వెళ్తే కానీ అవకాశం లభించలేదు. నాలాంటికే అంత కష్టంగా లభిస్తే సామాన్యులకు మంత్ర ఉపదేశం జరిగే ప్రశ్నే రాదు. అందుకే రామానుజాచార్యుల వారు ఇంత కష్టంగా ఉన్నా మనకే లభించకపోతే మనకు జరిగే నష్టం ఏంతో కదా అని ఆలోచన చేశారు. అట్లా అష్టాక్షరీ, ద్వయ మంత్రం, చరమ శ్లోకాన్ని ఒకేసారి ఉపదేశంగా అందేట్టు చేసారు. రామానుజులకు ముందు ఈ మూడు మంత్రాలు ఒకే సారి ఉపదేశం చేసేవారే కాదు. మంత్రం, మంత్రార్థం కూడా ఒకేసారి లభించేది కాదు. మరిలా అందరికీ చెబితే దాని విలువ పోదా అంటే, మనిషికి ఒకసారి అంటూ సంస్కారం ఏర్పడితే, లోన నిలిచి పోతుంది, క్రమేపి మనపై ప్రభావం చూపుతుంది. మానవ దేహం అనేది సులభంగా లభించలేదు. ఎన్నో జన్మల క్లేషాల తర్వాత వచ్చింది. ఈ మానవ శరీరం అనేది మెరుపు తీగ పాటి అంత కూడా లేదు అని చెబుతారు అళ్వార్లు. అందుకే సంస్కారం అంటూ ఎర్పడితే మానవ జన్మ కంటే క్రిందకి దిగజార కుండా ఉంటుంది. క్రమేపి బాగుపడే అవకాశం ఉందన్నది రామానుజాచార్యులవారు. ఆశించారు. అది మన పరంపర. రామానుజాచార్యుల నిర్హేతుక కృప వల్ల మనం ఈనాడు ఆ పరంపరని అనుభవిస్తున్నాం.

## తెలంగాణ రాజకీయాలను భ్రష్టు పట్టించిన కెసిఆర్

- **ఫోన్ ట్యాపింగ్ చేసి..సవాళ్లు విసురుతారా**
- **తప్పలను కప్పిపుచ్చుకుందామంటే కుదరదు**
- **కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హెచ్చరిక**

మహబూబ్‌నగర్,ఏప్రిల్13(అక్షరంన్యూస్)

: తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోన్న వ్యవహారంలో తవ్వేకొద్దీ కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. అయితే ఈ ఫోన్ ట్యాపింగ్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కెటిఆర్ చేస్తున్న సవాళ్లపై తీవ్రంగా స్పందించారు. తెలంగాణలో భ్రష్టు రాజకీయాలను ప్రవేశ పెట్టి సవాళ్లు విసరడం ద్వారా తప్పులను కప్పిపుచ్చలేరని అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నాడు ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి, ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... కేటీఆర్ మేనేజ్‌మెంట్ కోటాలో ఎమ్మెల్యే అయ్యారని ఎద్దేవా చేశారు. కల్వకుంట్ల కుటుంబం చేయరాని తప్పుడు పనులన్నీ చేసిందని మండిపడ్డారు. కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ చేశాడని సీఎం రేవంత్‌రెడ్డి అనలేదని.. సిరిసిల్లాలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందనే అనుమానాలున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారని అన్నారు. లై డిటేక్టర్ టెస్ట్‌కి రేవంత్ సిద్ధమా అని కేటీఆర్ అనడం తప్పని చెప్పారు. విచిత్రమైన, నీచమైన సంస్కృతిని తెలంగాణ రాజకీయాల్లో ప్రవేశపెట్టి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ధ్వజమెత్తారు. ఒక ముఖ్యమంత్రి మీద అవాకులు, చెవాకులు పేలడం కేటీఆర్, బీఆర్ఎస్ నేతలకు సరికాదన్నారు. కేటీఆర్ చెల్లి కవిత తీహార్ జైల్లో ఉందని.. ఇంకో వైపు ఫోన్ ట్యాపింగ్‌లు రోజుకోక మలుపు తిరుగుతున్నాయని అన్నారు. కేసీఆర్‌కి తెల్వకుండా ఇవ్వన్నీ జరిగే అవకాశం ఉండదన్నారు. తెలంగాణ రాకముందు కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎన్ని.. ఇప్పుడెన్ని ఉన్నాయని ప్రశ్నించారు. ఆస్తులు ఎలా సంపాదించారో దానిపై లై డిటేక్టర్ టెస్ట్‌కి కేటీఆర్ సిద్ధమా అని సవాల్ విసిరారు. నిజాయతీ గల పోలీసులను రేవంత్ ప్రభుత్వం నియమించిందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ ఎవరి ఆదేశాల మేరకు జరిగాయో త్వరలో బయటపెడతామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లామని ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ అన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీ చందర్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. ప్రతి పోలింగ్ బూత్ స్థాయి ఇన్‌చార్జిలు ఎంపీ ఎన్నికల కోసం కష్టపడాలని సూచించారు. పాంచ్ న్యాయ్, పచ్చిస్ గ్యారంటీలను ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ కచ్చితంగా నెరవేరుస్తారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి.. ఈ విజయాన్ని రేవంత్ రెడ్డికి బహుమానంగా ఇస్తామని సంపత్ కుమార్ తెలిపారు.

## కెటిఆర్ పిచ్చి పీక్ స్టేజికి వెళ్లింది

**ఘాటుగా స్పందించిన ఆది శ్రీనివాస్**

హైదరాబాద్,ఏప్రిల్13అక్షరంన్యూస్) మాజీ మంత్రి కేటీఆర్ సవాల్‌పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘాటుగా స్పందించారు. కేటీఆర్ నిజంగానే లై డిటెక్టర్ టెస్ట్‌కి సిద్ధంగా ఉంటే తాము ఏర్పాట్లు చేస్తామని సవాల్ విసిరారు. శనివారం నాడు గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కేటీఆర్ టైం, ప్లేస్ చెబితే

టెస్ట్‌కి తాము ఏర్పాట్లు చేస్తామని అన్నారు. డ్రగ్స్ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారని.. ఆయన సవాల్‌ని రేవంత్ స్వీకరించి గన్‌పార్క్‌కి వస్తే పత్తా లేకుండా పారిపోయారని ఎద్దేవా చేశారు. కేటీఆర్‌కి పిచ్చి ముదిరి పీక్ స్టేజ్ కెళ్లిందన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో నిజాలు బయటపడుతుంటే కేటీఆర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని సెటైర్లు వేశారు. భార్య భర్తలు, జడ్జీల ఫోన్లు కూడా కేటీఆర్ విన్నారన్నారు. తన ఫోన్ కూడా ట్యాపింగ్ చేశారని అన్నారు. తన ఫోన్ ట్యాప్ అవుతుందని రేవంత్‌కి మొన్నటి అసెంబ్లీ ఎన్నికలకు ఎనిమిది నెలల ముందే చెప్పానని గుర్తుచేశారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ చేసేంతా పరిస్థితి ఏముంది? అని ప్రశ్నించారు. రేవంత్ పోరాటయోధుడని కొనియాడారు. రేవంత్ బీజేపీలోకి వెళ్తాడని కేటీఆర్ ఇంకోసారి మాట్లాడితే బాగుండదని వార్నింగ్ ఇచ్చారు.


# అంబేడ్కర్‌ను ప్రధానిగా అంగీకరించని గాంధీ

- **నెహ్రూ ప్రభావంతో దూరం పెట్టిన మహాత్ముడు**

ముంబై,ఏప్రిల్13((అక్షరంన్యూస్)

దేశంలో అంబేద్కర్ ఎదుర్కొన్న వర్ణవివక్ష అంతాఇంతా కాదు. ఆయన జీవితమే అనుభవ పాఠంగా మారింది. స్వాతంత్ర్యానంతరం అంబేద్కర్‌ను ప్రధానిని చేసివుంటే దేశ పరిస్థితి మరోటా ఉండేది. గాంధీ సైతం ఈ విషయంలో అంబేద్కర్‌ను పక్కన పెట్టారనే చెప్పాలి. నెహ్రూ ప్రభావంతో ఆయన సుభాస్ చంద్రబోస్‌ను, స్వాతంత్ర్యానంతరం అంబేద్కర్‌ను పక్కన పెట్టారు.

1927లో అంబేద్కర్ 'బహిష్కృత భారతి' అనే మరాఠి పక్ష పత్రిక ప్రారంభించాడు. ఆ పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ అంబేద్కర్ ఇలా అన్నాడు. బాలగంగాధర్ తిలక్ గనుక అంటరానివాడుగ పుట్టివుంటే 'స్వరాజ్యం నా జన్మ హక్కు'అని ఉండేవాడు కాదంటాడు. అస్పృశ్యతా నివారణెళి నా ధ్యేయం, నా జన్మ హక్కు' అని ప్రకటించి ఉండేవాడని వ్రాశాడు. అంటే ఆనాడు అంబేద్కర్ కులతత్వవాదుల బాధను ఎంతగా అనుభవించాడో దీన్ని బట్టి తెలుసుకోవచ్చు. అయితే అంటరాని వారుగా చూడబడుతున్న కులాల వారు తమ ఆత్మగౌరవాన్ని త్యాగం చేస్తూ సమాజ బాగు కోసం తాము చేసే వృత్తులను చేస్తున్నారని అటువంటి వారిని ఇతర వర్ణాల వారందరూ గౌరవించాలని పేర్కొన్నారు. ఇలా కుల, అంటరానితన సమస్యకు గాంధీ సామాజిక,సాంస్కృతిక పరిష్కారం చూపగా అంబేద్కర్ ఈ విషయంలో గాంధీతో విభేదించాడు. ఎందుకంటే దాని పర్యవసానాలు ఎలా ఉన్నాయో ఈనాడు చూస్తున్నాం. దీనిని ఆనాడే అంబేద్కర్



మహాశయుడు ఊహించి ఉంటాడు. అందుకే ఆనాడే గాందీతో అంబేద్కర్ విభేదించాడు. నిజానికి ఆనాడే గాంధీ చిత్తశుద్ధితో ప్రయత్నం చేసివుంటే ఇవాళ సమాజం ఇంకెంతో ముందుకు..అంటే అంబేద్కర్ ఆశించిన విధంగా పోయి వుండేది. గాంధీజీతో అనేక విషయాలలో విభేదించినా తాను మతం మారదలచు కున్నప్పుడు మాత్రం దేశానికి చాలా తక్కువ ప్రమాదకరం అయిన దానినే ఎన్నుకుంటానని ప్రకటించాడు. బౌద్ధం భారతీయ సంస్కృతిలో భాగమని, ఈ దేశ చరిత్ర సంస్కృతులు, తన మార్పిడివల్ల దెబ్బతినకుండా చూచానన్నాడు. హిందువుగా పుట్టిన అంబేద్కర్ హిందువుగా మరణించలేదు. నిరంతర కృషితో సాగిన ఆయన జీవితం ఉద్యమాలకు ఊపిరిపోసింది. నిజానికి ఆయన అనుభవించిన కులవివక్ష కారణంగానే పట్టుదలతో సమాజంలో ముందుకు రాగలిగాడు. ఆయన అనుసరించిన లేదా ప్రవచించిన మార్గం సాకారం కావాలంటే దళితుల కు అధికారం దక్కాలి. వారు ధైర్యంగా పాలకులుగా నిలబడగలగాలి. అగ్రవర్ణాల పెత్తనంలో వారు మగ్గినంత కాలం ఈ దేశంలో కులవ్యవస్థ పోదు. కులరహిత సమాజం కోసం గట్టిగా పోరాడాలి. భారత సమాజంలో ఇంకా కులవ్యవస్థను ప్రోత్సహించే చర్యలకు మంగళం పాడాలి. అప్పుడే ఆర్థిక అసమానతలు లేని భారత్ ఉద్భవిస్తుంది. అదే అంబేద్కర్‌కు మనమిచ్చే నివాళి అవుతుంది.


# దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు

**బ్రిటిష్ సామ్రాజ్యంలోనే అంబేడ్కర్ పట్టు**

**విభేదించిన గాంధీ మహాశయుడు**

న్యూఢిల్లీ,ఏప్రిల్13అక్షరంన్యూస్)

: భారతదేశంలో1919 మాంటేగ్ చేమ్స్ ఫర్డ్ సంస్కరణలు ఎలా పనిచేస్తు న్నాయో అధ్యయనం చేయడానికి, నూతన రాజ్యాంగ సంస్కరణల కోసం సూచించేందుకు ఏర్పాటు చేసిన సైమన్ కమిషన్ భారతదేశాన్ని 1928లో పర్యటించింది. ఆ పర్యటన అనంతరం ఆ కమిటీ బ్రిటిష్ ప్రభుత్వానికి అందించిన నివేదికను చర్చించడానికి బ్రిటిష్ ప్రభుత్వం మూడు రౌండ్ టేబుల్ సమావేశాలను ఏర్పరచింది. ఈ సమావేశాలు 1930, 1931, 1932 లలో జరిగాయి. ఈ మూడు సమావేశాలకు అంబేద్కర్ హాజరు కాగా రెండవ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ తరపున గాంధీ హాజరు అయ్యారు. ఈ సమావేశాంలోనే గాంధీకి అంబేద్కర్‌కు మధ్య భేదాభిప్రాయాలు ఏర్పడ్డాయి. అంబేద్కర్ దళితులకు ప్రత్యేక నియోజక వర్గాలు ఇవ్వాలని పట్టుబట్టగా, అలా ఇస్తే హిందూ సమాజం




విచ్ఛిన్నమవుతుందని అందుకు గాంధి ఒప్పుకోలేదు. ఏకాభిప్రాయం కుదరక పోవడంతో రెండవ రౌండ్ టేబుల్ సమావేశం నుండి గాంధీ బయటకు వచ్చేసారు. 1932 లో రామ్సే మెక్ డోనాల్డ్ 'కమ్యూనల్ అవార్డు'ను ప్రకటించడం జరిగింది. దీని ప్రకారం దళితులకు ప్రత్యేక నియోజక వర్గాలు ప్రతిపాదించారు. ఈ ప్రకటన వెలువడే నాటికి గాంధి శాసనోల్లంఘన ఉద్యమంలో భాగంగా అరెస్ట్ అయి ఎరవాడ జైలులో ఉన్నారు. ఈ ప్రకటన గూర్చి తెలుసుకొని గాంధీ నిరాహారదీక్ష చేపట్టారు. అంబేద్కర్ పై నైతిక ఒత్తిడి పెరిగింది. చివరికి గాంధీకి అంబేద్కర్‌కు మధ్య పూనా ఒప్పందం కుదిరి కమ్యూనల్ అవార్డ్ కన్నా ఎక్కువ స్థానాలు ఉమ్మడి నియోజక వర్గాలలో ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. దీని తర్వాత గాంధి 'హరిజన్ సేవక్ సమాజ్' ఏర్పరచి అస్పృస్యత నివారణకు కృషి చేసాడు. అంబేద్కర్ ను కూడా ఇందులో భాగస్వామిని చేసాడు.. కాని అంటరానితన నిర్మూలనలో గాంధీకున్న చిత్తశుద్ధి మిగిలిన కాంగ్రెస్ నాయకులకు లేదు. దీనితో అంబేద్కర్ గాంధి ఉద్యమం నుండి బయటకు వచ్చి ప్రత్యేకంగా దళిత సమస్య పరిష్కారానికి ఆలిండియా డిప్రేస్సేడ్ క్లాస్ కాంగ్రెస్, ఆలిండియా షెడ్యూల్ కాస్ట్ ఫెడరేషన్ వంటి అనేక రాజకీయ పార్టీలను ఏర్పాటు చేసి దేశవ్యాప్తంగా దళితులను సమీకరించే ప్రయత్నం చేసారు. ఈ సందర్భంలో క్విట్ ఇండియా ఉద్యమం, ఆ తరువాత దేశ విభజనతో కూడిన స్వాతంత్య్రం రావడం జరిగాయి.

# దళితులంటే అప్పట్లో ఛీత్కారమే

**అంబేడ్కర్‌కూ తప్పని అవమానాలు**

**జీవితంలో అనేక ఒడిదుడుకులు**

ముంబై,ఏప్రిల్13అక్షరంన్యూస్)

1927లోనే మహాద్‌లో దళిత జాతుల మహాసభ జరిగింది. మహారాష్ట్ర గుజరాత్‌ల నుండి కొన్ని వేలమంది వచ్చారు. మహాద్ చెరువులోని నీటిని త్రాగేందుకు వీలు లేని కాలమది. అంటరానివారికి ఆ చెరువులో ప్రవేశం లేదు. అంబేద్కర్ నాయకత్వంలో వేలాదిమంది చెరువు నీరు స్వీకరించారు. ఈ సంఘటన మహారాష్ట్రంలో సంచలనం కలిగించింది. 1927లో ఛత్రపతి శివాజీ త్రిశతి జయంతి ఉత్సవాలు మహారాష్ట్ర అంతటా గొప్పగా జరిగాయి. కొలాబాలోని ఉత్సవ సంఘాధ్యక్షుడుగా ఉన్న బ్రాహ్మణుడైన పలాయ శాస్త్రి అంబేద్కర్‌ను సాదరంగా ఆహ్వానించాడు. ఆ ఉత్సవాలలో అంబేద్కర్ ప్రసంగిస్తూ పీష్వాల సామ్రాజ్య పతనానికి ముఖ్యకారణం అస్పృశ్యతను పాటించడమే అన్నాడు. ఈ ఒక్క మాట చూస్తే ఆనాడు అస్పృశ్యత ఎంత విశృంఖలంగా ఉందో చెప్పవచ్చు. బాల్యంలో అంబేద్కర్ ఎదుర్కొన్న అంటరానితన సమస్య అంతా ఇంతా కాదు. ఆనాడు మెహర్లను అస్పృశ్యులుగా పరిగణించిన కాలమది. వేసవిసెలవుల్లో మామగారున్న గోరెగావ్‌కు భీమ్‌రావ్, అన్న, మేనల్లుళ్ళతో పాటు వెళ్ళాడు. అనుకున్నట్లు, మామ స్టేషన్‌కు రాలేకపోయారు. స్టేషన్ నుండి, గ్రామానికి వెళ్ళటానికి బండిని కుదుర్చుకున్నాడు. కొంత దూరం వెళ్లిన తర్వాత బండివాడికి, వీళ్ళు మెహర్ కులస్థులని తెలిసింది. అందరినీ బండి నుండి దిగమన్నాడు. ఎండాకాలం. పిల్లలు ఆ బండివాణ్ణి బతిమాలుకొన్నారు. రెండింతలు బాడుగ ఇస్తామన్నారు. భీమ్‌రావ్ అన్న బండి తోలేటట్లు, బండివాడు నడచి వచ్చేటట్లు మాట్లాడుకున్నారు. ఆకలి దప్పులతో అలమటిస్తూ అర్ధరాత్రికి గోరేగావ్ చేరారు పిల్లలు.



వీధికుళాయి నీరు తాగుతూ వున్న భీమ్‌రావ్‌ను కొట్టి మంచినీరు త్రాగకుండా గెంటివేశారు. కులంపేర భీమ్‌రావ్‌ను అవమానాలకు గురిచేశారు. 16వ ఏటనే పెద్దలు అంబేద్కర్‌కు పెళ్ళి చేశారు. అంబేద్కర్ తన 56 ఏట సారస్వత బ్రాహ్మణ కుటుంబా నికి చెందిన కుమారి శారదా కబీర్ ను పెళ్ళి చేసుకున్నాడు. మొదటి భార్య 1935లో మరణించింది. 1956 అక్టోబరు 14న నాగ్‌పూర్‌లో అంబేద్కర్ బౌద్ధమతాన్ని స్వీకరించాడు. రామ్‌జీ సతారా వదలి పిల్లల చదువు కోసం బొంబాయి చేరాడు. భీమ్‌రావ్ ఎల్ఫిన్‌స్టన్ హైస్కూల్‌లో చేరి మెట్రిక్యులేషన్ పాసయ్యాడు. సంస్కృతం చదువుకోవాలని ఆశించాడు. కులం అడ్డు వచ్చింది. ఇష్టంలేకున్నా పర్షియన్ భాష చదివాడు. బరోడా మహారాజు శాయాజీరావ్ గైక్వాడ్ ఇచ్చిన 25 రూపాయల విద్యార్థి వేతనంతో 1912లో బి.ఏ. పరీక్షల్లో నెగ్గాడు. పట్టభద్రుడైన వెంటనే బరోడా సంస్థానంలో ఉద్యోగం లభించింది. కాని పై చదువులు చదవాలన్న పట్టుదలవల్ల ఉద్యోగంలో చేరలేదు. మహారాజుకు తన కోరికను తెలిపాడు. విదేశంలో చదువు పూర్తిచేసిన తరువాత బరోడా సంస్థానంలో పదేళ్లు పనిచేసే షరతుపై 1913లో రాజాగారి ఆర్థిక సహాయం అందుకొని కొలంబియా విశ్వవిద్యాలయం చేరాడు. 1915లో ఎం.ఏ. 1916లో పి.హెచ్.డి. డిగ్రీలను సంపాదించాడు. ఆనాటి సిద్ధాంత వ్యాసమే పదేళ్ల తర్వాత 'ది ఎవల్యూషన్ ఆఫ్ ప్రొవిన్షియల్ ఫైనాన్సస్ ఇన్ ఇండియా' అను పేరుతో ప్రచురించబడింది. 1917 లో డాక్టర్ అంబేద్కర్‌గా స్వదేశం వచ్చాడు. అప్పటికాతని వయస్సు 27 ఏళ్లు. అస్పృశ్యుడొకడు అంతగొప్ప పేరు సంపాదించుకోవటం ఆనాటి అగ్రవర్ణాలవారికి ఆశ్చర్యం కల్గించింది. ఒప్పందం మేరకు మహారాజాగారి మిలిటరీ కార్యదర్శి అయ్యాడు. కాని ఆఫీసులో నౌకర్లు కాగితాలు ఆయన బల్లపై ఎత్తివేసేవారు! కొల్హాపూర్ మహారాజు సాహూ మహరాజ్ అస్పృశ్యతా నివారణకెంతో కృషి చేస్తుండేవాడు. మహారాజా సహాయంతో అంబేద్కర్ 'మూక నాయక్' అనే పక్షపత్రిక సంపాదకత్వం వహించాడు. సాహు మహారాజు ఆర్థిక సహాయంచేసి అంబేద్కర్ ని పై చదువులకి విదేశాలకు పంపించిండు. 32 సంవత్సరాల వయసులో డా.అంబేద్కర్, బార్-ఎట్-లా, కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి. లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి పట్టాలను పొందాడు. కాని ఆఫీసు జవానులు కూడా ఈయనను అస్పృశ్యుడుగా చూచారు. ఆ తరవాత జరిగిన పరిణమాలు అంబేద్కర్‌ను గొప్ప నేతగా అంతా గౌరవించారు.

## మంత్రి పొంగులేటి వాహనం తనిఖీ



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఏప్రిల్ 13/ అక్షరం న్యూస్ :** త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తిమిరాయపాలెం మండలంలోని మాదిరి పురం వద్ద రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వాహనాన్ని చెక్ పోస్ట్ సిబ్బంది తనిఖీ చేశారు. శనివారం తిరుమలాయపాలెం మండలంలో మంత్రి పొంగులేటి పర్యటన సందర్భంగా మండలానికి వస్తుండగా ఖమ్మం జిల్లా సరిహద్దు ప్రాంతమైన తిరుమలాయపాలెం మండలంలో మాదిరి పురం వద్ద మంత్రి వాహనాన్ని చెక్ పోస్ట్ సిబ్బంది తనిఖీ చేశారు.

## హనుమాన్ ఆలయ పునర్నిర్మాణం కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ విరాళం



కరీంనగర్/సైదాపూర్,ఏప్రిల్13(అక్షరం న్యూస్):మండలంలోని వెన్నంపల్లి హనుమాన్ ఆలయ పునర్నిర్మాణం కోసం బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి మంజుల గార్లు రూపాయలు 50016 విరాళం అందజేశారు.ఇట్టి విరాళం మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి కీర్తిశేషులు పొన్నం సత్తయ్య గౌడ్ జ్ఞాపకార్థం అందజేశారు.వారికి గ్రామ ప్రజల తరపున,హనుమాన్ దేవాలయం పునర్నిర్మాణ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఇక్కడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంత సుధాకర్,మాజీ జడ్పీటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్,అబ్బిడి రవీందర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ చిరంజీవి,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాలకు సమకూరిన సీసీ కెమెరాలు..



**సూర్యాపేట/నేరేడుచర్ల/ఏప్రిల్ 13(అక్షరం న్యూస్):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు 2003-04 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు శనివార%శీ% రూ. 30,000/ లు వెచ్చించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి స్థానిక ఎస్సై రవీంద్ర నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు 20 సంవత్సరముల క్రితం తాము చదువుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల పట్ల ప్రేమాభిమానాలు గౌరవానికి సూచికగా సీసీ కెమెరాల ఏర్పాటు కార్యక్రమం తలపెట్టామని పాఠశాల భద్రతకై ప్రధానోపాధ్యాయులు బట్టు మధు కోరిన వెంటనే తమ బ్యాచ్ పూర్వ విద్యార్థులు అందరూ సహకరించగా 30 వేలతో ఇట్టి కార్యక్రమం చేపట్టామని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు ఎస్సై రవీంద్ర నాయక్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో విద్యాసంస్థల భద్రత దృష్ట్యా పాఠశాల పూర్వ విద్యార్థులు సిసి కెమెరాలు 30 వేల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ ప్రస్తుతం పాఠశాలలో రాత్రి కాపలాదారు లేక పాఠశాలలోగల విలువైన సామాగ్రి రికార్డుల భద్రత ఇబ్బందిగామారి వాటి భద్రత దృష్ట్యా పూర్వ విద్యార్థులను ఇటీవల పాఠశాలలో వారి ఆత్మీయ సమ్మేళనసమావేశంలో కోరగా స్పందించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల తోపాటు పాఠశాల ఏఏపీసి చైర్మన్ ఇ శ్రావణి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వై నరసకుమారి పి పద్మావతి ఎం సైదులు రషీద్ ఖాన్ కే వెంకటేశ్వరరావు సిహెచ్ ప్రభాకర్ రెడ్డి ఏ అన్నపూర్ణ ఎన్ నరసింహ రావు పి కళ్యాణి డి రవి ఎం కృష్ణ ప్రసాద్ కే శ్రీనివాసరావు కే స్రవంతి పి కల్పన కె శ్రీనివాస్ రెడ్డి జి సరస్వతి పాల్గొన్నారు

## ఎన్టిపిసిలో దుద్దిల్ల శ్రీపాదరావు వర్ధంతి..



**జ్యోతి నగర్ ఏప్రిల్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** స్వర్గీయ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 25వ వర్ధంతి ని శనివారం ఎన్ టి పి సి లో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలనీ వెంకటరెడ్డి, ముసిపట్ల సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సాయి సేవ సమితిలో శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సేవాసమితి ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 200 మందికి అన్నదానం చేశారు. శ్రీపాదరావు ఈ ప్రాంత అభివృద్ధికి చేసిన కృషిని పలువురు కొనియాడారు. శ్రీపాదరావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తండ్రి ఆశయాలను ముందుకు తీసుకు వెళ్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి, ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో వెంకట్ రెడ్డి సాగర్ రెడ్డి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఐసిహెచ్ చైర్మన్ రాజగోపాలన్‌కు ఐనిస్టీన్ యూనివర్శిటీ డాక్టరేట్ పట్టా



**జ్యోతినగర్, ఏప్రిల్ 13 :** ప్రముఖ ఇండియన్ కాఫీ వర్కర్స్ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలోని ఇండియన్ కాఫీ హౌజ్(ఐసీహెచ్) సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఒ.కె.రాజగోపాలన్ కు బిజిఎమ్ మేనేజ్మెంట్లో డాక్టరేట్ లభించింది. ప్రముఖ అంతర్జాతీయ యూనివర్శిటీ ఐన్స్టీన్ ఇంటర్నేషనల్ యూనివర్శిటీ రాజగోపాలాన్ కు డాక్టరేట్ పట్టాను అందజేసింది. వ్యాపార రంగంలో నైతికత,విలువలు, సమర్థత, ఉద్యోగుల సం క్షేమం తదితర అంశాలతో కూడిన తీసీస్ ను యూనివర్శిటీకి సమర్పించిన రాజగో పాలన్ కు డాక్టరేట్ ను ప్రకటించారు. రామగుండం ఎన్టీపీసీలో ఇండస్ట్రియల్ క్యాంటీన్%--% తో-పాటు దేశవ్యాప్తంగా ఎన్టీపీసీ ప్రాజెక్టులు, ఇతర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమలలో పదుల సంఖ్యలో ఇండస్ట్రియల్ క్యాంటీన్లను ఐసిహెచ్ నిర్వహిస్తోంది. ఐసీహెచ్(ఇండియన్ కాఫీ వర్కర్స్ కోపరేటివ్ సొసైటీ) సంస్థలో 50 ఏళ్లుగా వివిధ హోదాల్లో పని చేస్తూ, ప్రస్తుతం ఆ సంస్థ చైర్మన్ గా రాజగోపాలవ్ కొనసాగుతున్నారు. కాగా, సంస్థ చైర్మన్ రాజగోపాలన్ కు డాక్టరేట్ రావడంపట్ల ఎన్టీపీసీ ఐసీహెచ్ సీనియర్ మేనేజర్ ఎం.ఐ. బెన్ని,శశి మేనేజర్లు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# పల్లెల్లో బెల్ట్ షాపుల జోరు..

**- పట్టించుకోని అధికారులు**



**శంకరపట్నం/ కరీంనగర్/ ఏప్రిల్ 13( అక్షరం న్యూస్):** పట్టణాల్లో ఉండాల్సిన మద్యం దుకాణాలు నేడు పల్లెల్లో గల్లీ కొకటి వెలుస్తున్నాయి.మద్యం విక్రయితలు విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేస్తున్నారు.దీంతో ఉదయం నుంచి మొదలుకొని రాత్రి వరకు మద్యం అమ్మకాలు జోరుగా సాగుతుండడంతో బెల్టుషాపులలో మద్యం ఏరులై పారుతోంది.బెల్టుషాపులు లేవని అధికారులు చెబుతున్నా అవి లెక్కల వరకే పరిమితమవుతున్నాయి.నూతన ఎక్సైజ్ మద్యం పాలసీని తీసుకువచ్చి ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించేలా,కల్తీ మద్యాన్ని అరికట్టేలా చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడంతో బెల్టుషాపు నిర్వాహకులకు హద్దు లేకుండా పోతుంది.దీంతో వారి వ్యాపారం మూడు క్వార్టర్లు,ఆరు బీర్లుగా కొనసాగుతోంది.శంకరపట్నం మండంలో దాదాపుగా అన్ని గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహణ కొనసాగుతుందంటే ఎక్సైజ్ అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.గ్రామాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్టుషాపుల సమయపాలన లేకుండా తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు మద్యం అందుబాటులో ఉంటుంది.గ్రామాల్లోని కూలీ పనులు చేసుకునే నిరుపేదలు బెల్టుషాపులకు అలవాటుపడి కూలీ పనులకు సైతం పోకుండా నిత్యం గ్రామాల్లో మద్యం మత్తులో ఉంటున్నారు.కేశవపట్నం, మొలంగూర్, మెట్పల్లి లో మద్యం కొనుగోలు చేసి గ్రామాలకు తీసుకువెళ్లి ఒక మద్యం బాటిల్‌పై ఎంఆర్‌పీ రేటు కంటే రూ.30 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు.గ్రామాల్లో మద్యం అమ్మకాలు సిండికేట్‌గా మారడంతో బెల్టుషాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి.హోటళ్లు, కిరాణా షాపులు,బెల్టు షాపులుగా తయారవుతున్నాయి.టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు లాభార్జన ధ్యేయంగా గ్రామల వారికి విక్రయిస్తున్నారు.మద్యం షాపులను రహదారుల పక్కన నిర్వహించరాదని అధికారికంగా వెల్లడించినప్పటికి గ్రామాల్లో రోడ్ల పక్కనే దర్జాగా మద్యం విక్రయిస్తున్నా సంబంధిత ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో ఉండి పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహించడం వలన మద్యానికి బానిసైన కుటుంబాలు అప్పుల పాలై రోడ్డున పడుతున్నాయి. చేసిన కష్టమంతా తాగుడికే దారపోస్తున్నారు. ముఖ్యంగా యువత మద్యానికి ఆకర్షితులవుతున్నారు.గ్రామాల్లో ఎక్కువగా ప్రజల మధ్య అల్లరులు,గొడవలు జరుగడానికి మద్యం కారణమవుతోంది. బెల్టుషాపుల నిర్వాహకులపై వారిపై ఎక్సైజ్ అధికారులు చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పలువురు విన్నపం చేశారు.

# తమిళనాడు వెళుతున్న హోంగార్డ్ అధికారులకు సీపీ దిశనిర్దేశం





**జ్యోతి నగర్ ఏప్రిల్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయం లో శనివారం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) రామగుండం పోలీస్ కమీషనరేట్ నుండి తమిళనాడు సాధారణ ఎన్నికలు 19-04-2024 రోజు సందర్భంగా డ్యూటీపై వెళ్తున్న 64 మంది హోంగార్డ్ ఆఫీసర్స్ కి ఎన్నికల ప్రవర్తన నియమావళి మరియు ఎన్నికల రోజున విధులు అందరు తప్పని సరిగా పాటించవలసిన నిబంధనలు గురించి దిశ నిర్దేశం చేశారు. ఈసందర్భంగా సీపీ గారు మాట్లాడుతూ... క్రమశిక్షణ, సత్ప్రవర్తనతో విధులు నిర్వహించాలి, ఏలాంటి చెడు అలవాట్లు ఉన్న మనివేసుకోవాలని, అప్పగించిన విధులు నిబద్ధతతో పూర్తి చేసి తెలంగాణ పోలీస్, రామగుండం కమీషనరేట్ పోలీస్ శాఖ కు మంచి పేరు తీసుకురావాలి సిబ్బంది కి సూచించారు. విలువైన ఆభరణాలు, వస్తువులు వెంట తీసుకువెళ్ళకూడదు అని సూచించారు. మీరు అక్కడ విధుల్లో ఉన్నప్పుడు ఇంటి వద్ద కాని కుటుంబ సభ్యలకు గాని ఏదైనా అత్యవసర పరిస్థితి ఉంటే వెంటనే ఇక్కడ ఉన్న అధికారులకు సమాచారం అందిస్తే వెంటనే స్పందిస్తారు మీకు కుటుంబలకు అండగా ఉంటాం అని సిబ్బంది కి సీపీ గారు భరోసా అందించారు. సముద్ర తీరం మరియు ఎండ తీవ్రత ఎక్కువ ఉండే ప్రదేశము కావున తప్పని సరిగా ఎల్లపుడు నీరు ఎక్కువగా తీసుకోవాలి అని సూచించారు. 3 జతల యూనిఫాం తీసుకెళ్లాలి. ముఖ్యమైన మెడిసిన్ తీసుకెళ్లండి. మీకు డ్యూటీ పాస్ పోర్ట్ ద్వారా ఇవ్వబడిన డ్యూటీ ప్రాంతనికి ముందు రోజే ఎన్నికల బూతు ఉన్న ప్రాంతానికి చేరుకొవాలి. ఆ ప్రాంతం వాతావరణాన్ని ముందుగానే గమనించి అసాంఘిక సంఘటనలు జరిగే సూచనలు ఉన్నచో అధికారులకు ముందుగానే తెలియజేయాలి. డ్యూటీ స్థలాన్ని అత్యవసరమైన పరిస్థితులో అయినా సంబందించిన అధికారులకు చెప్పకుండా వదిలి వెళ్ళకూడదు. డ్యూటీకి నీట యూనిఫామ్ లో సరైన సమయంలో రిపోర్ట్ చేయాలి. అందరితో మర్యాదగా ప్రవర్తించాలి.మీ దగ్గరలో ఉన్న పోలీసుస్టేషన్, ఫైర్ స్టేషన్ లోని సీనియర్ ఆఫీసర్ల ఫోన్ నంబర్లు కలిగి ఉండాలి. స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఎక్కడ ఉన్నది తెలుసుకొని ఉండాలి వారితో సమాచార సంబంధాలను కలిగివుండాలి. బందోబస్త్ లోని ఒక విభాగం మొబైల్ పార్టీగా నిర్దేశించబడి ఉంటుంది, వారు తమకు ఇవ్వబడిన పరిధిలో పెట్రోలింగ్ చేస్తూ అసాంఘిక సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలి.

డ్యూటీ కి వెళ్తున్న సిబ్బంది కి అత్యవసరమైన మెడిసన్ కిట్స్, మాస్కిటో నెట్స్, కాయిల్స్ అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమములో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ఎఆర్ ఎసిపిలు ప్రతాప్,సురేంద్ర ఆర్ఐ హోం గార్డ్స్ మలేశం , ఆర్ఎస్ఐ , తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా ప్రజలంతా బాగుండాలి: నామ





**- ఖానాపురం స్వయంభూ శ్రీ అభయ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు..**

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 13 (అక్షరంన్యూస్):** 'ఏ కార్యక్రమం మొదలు పెట్టినా దేవుడి పూజలతో ఆరంభిస్తాం. ఖమ్మం నగరంలోని ఖానాపురం హవేలి, యుపీహెచ్ కాలనీలో కొలువైన స్వయంభూ శ్రీ అభయ వెంకటేశ్వరస్వామి వారి 20వ వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆలయ కమిటీ ఆహ్వానం మేర వచ్చి పాల్గొనడం నాకు చాలా ఆనందంగా ఉంది" అని ఖమ్మం సిట్టింగ్ ఎంపీ, పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఖానాపురం స్వయంభూ శ్రీ అభయ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నామ ప్రత్యేక పూజలు చేశారు. భగవంతుడి ఆశీస్సులుంటే మనం అన్ని రంగాల్లోనూ ముందుకు పోవచ్చునని నామ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలంతా బాగుండాలని భగవంతుడిని మనస్ఫూర్తిగా కోరుకున్నానని ఆయన చెప్పారు. భగవంతుడితోపాటు ఖమ్మం జిల్లా ప్రజలు, అక్కా, చెల్లెళ్లు, అన్నదమ్ముల ఆశీస్సులు నాకుండాలని నామ అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, రైతాంగం, అన్ని వర్గాల వారు సుభిక్షంగా ఉండాలని భగవంతుడిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర , ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ , నగర మేయర్ నీరజ , డీసీసీబీ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం ,సుడా మాజీ ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్ , కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి , ఆలయ పాలకవర్గ చైర్మన్ బొల్లి కొమరయ్య సహా తదితరులు ఉన్నారు.

# బిటీ రోడ్ల పనులను వెంటనే ప్రారంభించాలి



**వరంగల్ జిల్లా/నర్స%శీ%పేట డివిజన్ /ఏప్రిల్ 13 అక్షరం న్యూస్:** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కృషితో గత ప్రభుత్వ హయాంలో బీట్ రోడ్లు మంజూరై పనులు ప్రారంభం కాకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తు పనులు ప్రారంభం కానీ ఇటుకాలపల్లి ధబ్బిడిపేట వరకు 2' 50 లక్షలు జంగాలపల్లి నుండి 365 బిటి రోడ్డు వరకు చింతగడ్డబి రాజుపేట బాంజిపేట నుండి ఇటుకాలపల్లి వరకు నాగుర్లపల్లి నుండి నారాయణ తండా వరకు బాంజీపేట నుండి బోజ్య నాయక్ తండ వరకు నాగుర్లపల్లి నుండి కమలాపురం వరకు నాగుర్లపల్లి నుండి ఎన్టీఆర్ నగర్ వరకు కమ్మ పెల్లి నుండి మహందాపురం వరకు దాసరిపల్లి నుండి బాంజీపేట వరకు శివాని పబ్లిక్ స్కూల్ నుండి రామవరం వరకు గ్రామాల్లో బీటీ రోడ్డు పనులు ఆగిపోవడం వలన ప్రస్తుత ఎమ్మెల్యే వెంటనే ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వం తరపున ఈ ఎండా కాలంలోపే పనులు ప్రారంభం అయ్యేలా కాంట్రాక్టర్లు, అధికారుల పై ఒత్తిడి తీసుకు రావాలని నర్సంపేట రూరల్ బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ గ్రామస్తులు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు..లేదంటే ఎండా కాలం తర్వాత వర్షాకాలంలో పనులు చేయడం సాధ్యం కాదని తద్వారా నిధులు ల్యాప్స్ అయ్యే ప్రమాదం ఉందని గుర్తు చేశారు..

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నర్సంపేట రూరల్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహ రాములు నర్సంపేట రూరల్ క్లస్టర్ బాధ్యులు కోమండ్ల గోపాల్ రెడ్డి మోతె పద్మనాభరెడ్డి తాళ్లపల్లి రాంప్రసాద్ భూక్య వీరన్న కడారి కుమార స్వామి స్థానిక సర్పంచ్ మండల రవీందర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ మాజీ అధ్యక్షుడు లకిడే రాజేశ్వరరావు మాజీ ఉపసర్పంచ్ జమండ్ల చంద్రమౌళి కన్నెబోయిన రాజు ఉల్లి రావు సాంబయ్య ఉల్లి రావు నరసింగం సొనబోయిన కుమార్ స్థానిక రైతులు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అసత్యపు ఆరోపణలు చేయడం సిగ్గుచేటు



**- కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డ్ నెంబర్ అజ్మీరరాజు నాయక్**

**వరంగల్ జిల్లా/ఖానాపురం మండలం/ ఏప్రిల్ 13 అక్షరం న్యూస్:** గత బిఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేసిన నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అడ్డుకుంటున్నాడని బిఆర్ఎస్ నాయకులు అసత్యపు ఆరోపణలు చేయడం సిగ్గుచేటని కొత్తూరుకాంగ్రెస్ పార్టీ మాజీ వార్డ్ నెంబర్ రాజు నాయక్ అన్నారు. ఖానాపురం నుంచి రంగాపురం వరకు రోడ్డు ఐదు సంవత్సరాలు ప్రజలు ఇబ్బంది పడ్డారు. కానీ మనం గ్రామంలో నుంచి ఎంపిటిసిగా గెలిచి ఎంపీపీగా చేస్తున్నారు కానీ ఎరోజు ప్రజల సమస్య రోడ్డు సమస్య పట్టించుకోలేదు పదవులు అనుభవిస్తున్నారు . అవన్నీ మర్చిపోయి పూలు చల్లి నిరసన తెలుపడం సిగ్గుచేటు.. బి ఆర్ఎస్ ప్రభుత్వంలో బిల్లులు రాక సర్పంచులు చనిపోవడం జరిగింది. గత ప్రభుత్వం పాలన కొత్తూరు గ్రామంలో గత సంవత్సరం కింద రాళ్ల వాన పడి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందియలేదు ?ఈ టిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ముఖం పెట్టుకొని నిరసన చేస్తుంది. బిఆర్ఎస్ నాయకులు నిరసన తెలుపాడన్ని ఆయన ఖడించారు. గత ప్రభుత్వం ఈ రోడ్డు పనులకు గతంలో టెండర్లను పిలిచిన ఎవరు టెండర్లలో పాల్గొనలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనులను అడ్డుకుంటుందని బిఆర్ఎస్ నాయకులు నిరసన తెలుపడం సరికాదన్నారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు టెండర్లు పిలువకూడదని విషయం కూడా తెలియని తెలివి తక్కువ దద్దమ్మలు టిఆర్ఎస్ నాయకులు.ఎన్నికల అనంతరం టెండర్ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తున్నారు గతంలో పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రతి కాంట్రాక్టర్ దగ్గర ఐదు శాతం కమిషన్ తీసుకొని దొంగ జీవోలు ఇచ్చి పబ్బను గడిపారన్నారు. నిధులు రాకపోవడంతో ఎంతోమంది కాంట్రాక్టర్లు ఇబ్బందులు పడుతున్నారని కాంట్రాక్టర్ల నుండి తప్పించుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిధులను అడ్డుకుంటుందని అసత్యపు ఆరోపణలు చేస్తున్నారన్నారు. గ్రామాల్లో ఎక్కడా కూడా బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులు, రోడ్లు కనిపించడం లేదని కేవలం జీవోలతో మాత్రమే ఎన్నికల ముందు హడావుడి చేశారన్నారు. కమ్యూనిటీ హాళ్ళు మహిళా సంఘాల భవనాలు నిర్మాణ కోసం ప్రభుత్వం నిధులు కేటాయించిందని ఎన్నికల ముందు జీవోలు చూపించి రాజకీయంగా లబ్ధి పొందలని చూశారన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెప్పారని అయినప్పటికీ బిఆర్ఎస్ నాయకులు బుద్ధి మారడం లేదన్నారు. అసత్యపు ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే ప్రజల మనిషిదొంతి మాధవరెడ్డి పై కాంగ్రెస్ ప్రభుత్వంపైఅసత్యపు ఆరోపణలు చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## ఓటు నమోదుకు నేడు చివరి అవకాశం

**జ్యోతి నగర్ ఏప్రిల్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు 18 ఏళ్ళు నిండిన వయోజనులు ఈ నెల 14 వరకు ఓటరు నమోదు చేసుకునేందుకు అవకాశముందనీ పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మహమ్మద్ రహీం తెలిపారు. కావున 18 సంవత్సరాలు నిండిన వారు మరియు ఓటు హక్కు లేని వారందరూ ఓటరు గా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. చిన్నపాటి నిర్లక్ష్యంతోనే అనేకమంది ఓటు నమోదు చేసుకునే అవకాశాన్ని కోల్పోతున్నారని ఆయన అన్నారు. చివరి అవకాశం ఉంది వినియోగించుకుంటే పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు వేసే అవకాశం ఉంటుందని ఆయన యువతను కోరారు.

## సఖీ ఉమెన్ ప్రొటెక్షన్, వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలిగా వాసర్ల నాగమణి



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/ఏప్రిల్ 13/అక్షరం న్యూస్ :** సఖీ ఉమెన్ ప్రొటెక్షన్ , వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలిగా కొత్తగూడెం పట్టణానికి చెందిన సామాజిక సేవకురాలు వాసర్ల నాగమణి ని నియమిస్తూ జాతీయ అధ్యక్షురాలు సుష్మా రారియన్ ఉత్తర్వులు జారీ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయం శనివారం జరిగిన కార్యక్రమంలో నియమకపు ఉత్తర్వులు, సంస్థ ఐడి కార్డునుఅందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం గత రెండు దశాబ్దాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు, పోరాటాలు చేసిన తనకు సఖీ జిల్లా అధ్యక్షురాలిగా నియమించడం ఇంక తన భాధ్యతను పెంచిందని, మహిళా సాధికారత కోసం, ఆపదలో ఉన్న మహిళలకు అన్ని వేళల్లో అందుబాటులో ఉండి రక్షణ కల్పించేందుకు సంస్థ ద్వారా కృషి చేస్తామని, బాల్య వివాహాలు అరికట్టడం కోసం మారుమూల గ్రామాల్లో సైతం సంస్థ ద్వారా ప్రచార కార్యక్రమలు నిర్వహిస్తామని, మహిళలు కు ఏలాంటి కష్టాలు కలిగిన అన్ని వేళల్లో అండగా ఉంటామని నాగమణి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కోడెం. సీతా కూమారి, జిల్లా కార్యదర్శి కోదురుపాక నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## రండి ! పండుగ ఆనందం కలిసి పంచుకుందాం

**-జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు షేఖ్ అబ్దుల్ బాసిత్....**





**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/చుంచుపల్లి/ఏప్రిల్13 /అక్షరం న్యూస్ :** మనందరి సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే. మనమంతా ఒక్కటేనని, కులమతాలకు అతీతంగా ఒకరి సుఖదుఃఖాలను మరోకరు పంచుకుంటూ కలిసి మెలిసి జీవించినప్పుడే సమాజం లో శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తాయని జమాతే ఇస్లామి హింద్ రుద్రంపూర్, రామవరం శాఖా అధ్యక్షులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా శనివారం ఉదయం రాంపూర్ గ్రామం లో, పనికి ఆహారం పథకం కింద పనిచేస్తున్న కార్మికులకు జమాతే ఇస్లామి హింద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన "ఈద్ మిలాఫ్ " కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ, మనుషులంతా ఒక్కటేనని, కులమతాల హెచ్చుతగ్గులు లేవని, ఉన్నదాంతో తృప్తి పడుతూ, మంచివారిగా జీవించాలి రంజాన్ ఉపవాసాలు శిక్షణ ఇస్తాయని, ఒకరి పండుగలు పర్వదినాలు మరోకరు పంచుకుంటే ప్రేమానురాగాలు ఆప్యాయత అనుబంధాలు పెరుగుతాయని అన్నారు. కష్టపడి జీవించడం లోనే ఆనందం ఉంది అని, ఉన్న దాంట్లో కుటుంబ సభ్యులు అందరూ సర్దుకుని జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం అధ్యక్షురాలు ఫాతిమా, పర్వీన్, షేహ్నాజ్, పర్వీన్ సుల్తానా, అనీష్, రజీయా, యాకుబ్ బీ, లలీత, లక్ష్మీ, నిర్మలమ్మ, పార్వతీ, జమాత్ సభ్యులు షమీం, అజ్మత్, రబ్బానీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పంచముఖ ఆంజనేయస్వామి ఉత్సవాలు

**- ధ్వజ స్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి.**



**నాగర్ కర్నూల్ జిల్లా/తెల్కపల్లి /ఏప్రిల్ 13(అక్షరం న్యూస్):** తెల్కపల్లి మండల పరిధిలోని ఆలేరు. బొప్పెల్లి. గ్రామాల శివారు ఉన్న పంచముఖ ఆంజనేయస్వామి ఉత్సవాలు ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమం శనివారం అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. శితిలావస్థలలో పాత దేవాలయాన్ని ఆలేరు గ్రామానికి చెందిన శ్రీమతి శ్రీదేవి సత్యనారాయణ ముప్పై లక్షల భూరి విరాళం తోపాటు మరికొంతమంది దాతల సహకారంతో దేవాలయం నూతనంగా నిర్మించి ధ్వజ స్తంభం ప్రతిష్టించారు ఈసందర్భంగా వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు భజనపోటిలు బండ లాగుడు పోటీలు నిర్వహించారు కార్యక్రమంలో ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ దైవం కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని ఎంతో సుందరంగా నిర్మించారని నిర్వాహకులను ఆయన అభినందించారు అభివృద్ధికి తన చాయ శక్తుల కృషి చేస్తానని ఆలేరు. బొప్పెల్లి గ్రామాలనుండి పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం వరకు వేర్వేరు గా ఉన్న మట్టి రోడ్ల ను మరమ్మతు చేయించి సి సి రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయిస్తానని అదే విధంగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో జెడ్పీ టిసి సులోచన ఎంపిటిసి జింకల ఈశ్వరయ్య మాజీ సర్పంచ్ జ్యోతి మాజీ ఉప సర్పంచ్ పి. కర్ణాకర్ ఆలయ అభివృద్ధికి కమిటీ నాయకులు రమణ గౌడ్ వంశ వర్ధన్ రావు. వెంకట్ స్వామి .నిరంజన్ మల్లాచారి .తిరుపతయ్య. బంగారయ్య. ఇరు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రారంభానికి ముందే కాలి బూడిదైన తల్లాడ పల్లె ప్రకృతి వనం..








**- ప్రభుత్వ లక్షలాది సొమ్ము దుర్వినియోగం..**
**- మొదట్నుంచి పల్లెప్రకృతి వనంపై దృష్టి సారించని పాలకవర్గం.. అధికారులు..**

**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 13 (అక్షరంన్యూస్):** ప్రారంభానికి ముందే తల్లాడ పల్లె ప్రకృతి వనం ఖాళీ బూడిదైంది. శనివారం రాత్రి ప్రమాదవశాత్తు వనంలో గడ్డికి నిప్పు అంటుకొని ఆహుతి అయింది. గత పాలకవర్గం పట్టించుకోకపోవడం, అధికారులు కూడా చూసి చూడనట్లుగా వదిలేయటంతో లక్షలాది రూపాయల ప్రభుత్వ సొమ్ము బూడిద పాలు అయింది. గత ప్రభుత్వ హయాంలో పల్లె ప్రకృతి వనంకు లక్షలాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేశారు. తల్లాడ మేజర్ పంచాయతీతో పాటు మంగాపురం, గాంధీనగర్ తండాల కలిపి ఈ పల్లె ప్రకృతి వనాన్ని నిర్మించారు. కానీ తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ పాలకవర్గం పట్టించుకోకుండా వనంలో సౌకర్యాలు ఏర్పాట్లు నిర్లక్ష్యం చేశారు. గత ప్రభుత్వంలోని జిల్లా కలెక్టర్ గౌతమ్ ఈ పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి త్వరతగతిన పూర్తి చేయాలని, ప్రజలకు అందుబాటులోకి తేవాలని పాలకవర్గాన్ని, అధికారులను ఆదేశించారు. అయినప్పటికీ వారు పట్టించుకోకుండా నిరుపయోగంగా ఉంచటంతో గడ్డిపెరిగి అగ్నికి ఆహుతి అయింది. బూడిద అదేవిధంగా వనంలో చేసిన మొక్కలు పెరిగినప్పటికీ మంటలు ఎక్కువగా రావడంతో చెట్లన్నీ కాలిపోయాయి. దీంతో ప్రభుత్వ సొమ్ము బూడిద పాలు కావడంతో పాలకవర్గం, అధికారుల తీరుపై ఈ ప్రాంత వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**మంటలను ఆర్పేసిన ఫైరింజన్ సిబ్బంది..**

పల్లె ప్రకృతి వనం కాలిపోతుందన్న విషయం తెలుసుకున్న ఫైర్ ఇంజన్ అధికారులు హుటా హుటీన చేరుకొని మంటలను ఆర్పేశారు. ఫైర్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ నాగులు మీరా, రవితోపాటు సిబ్బంది అక్కడకు చేరుకొని మంటలను ఆర్పేశారు. వారితో పాటు స్థానిక గ్రామపంచాయతీ సిబ్బంది, మంటలను ఆర్పటంలో సహాయం అందించారు.

# ఎమ్మెల్యే దొంతిపై చౌకబారు విమర్శలు మానుకోవాలి

**- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి**



**వరంగల్ జిల్లా/నల్లబెల్లి మండల/ఏప్రిల్ 13అక్షరం న్యూస్:** మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పత్రిక విలేకర్ల సమావేశం లో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజులుగా బి ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం నర్సంపేట ఎమ్ ఎల్ ఏ దొంతి మాధవ రెడ్డి పై చేస్తున్న చౌక బారు విమర్శల్ని మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ఖండిస్తున్నాం. లిమాజీ ఏమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తను గెలిచినా తరువాత నియోజకవర్గని పట్టించుకోకుండా ఎన్నికల ముందు హడావిడిగా జి ,ఓ లు తీసుకొచ్చి తన పార్టీ నాయకులకుకాంట్రాక్ట్ పనులను ఇప్పి%శీ%చుకొని వారివద్దనుండి ఐదు శాతం కమిషన్తీసుకొని పనులను ప్రారంభించారు ఎన్నికలలో ఓటమి చెందిన తరువాత మతి భ్రమించి చిల్లర రాజకీయాలకు పాల్పడుతు తాను కాంట్రాక్ట్ పనులు ఇప్పించిన నాయకులచేత పనులను నిలిపివేంచి దొంతి మాధవ రెడ్డి మీద పనులను అడ్డుకుంటున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు ఇప్పటికైనాపెద్ది సుదర్శన్ రెడ్డి చౌక బార్ రాజకీయాలు మానుకొని ప్రజలకి కల్గించిన అసౌకర్యానికి క్షమాపణ చెప్పి తాను పనులు ఇప్పించిన నాయకుల చేత రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయించని యెడల ప్రజల చేతిలో మరోసారి భంగపాటు తప్పదు ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాలఅశోక్ ఇస్త్రారి శేఖర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి శివారెడ్డి మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ చరణ్ సింగ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురుషోత్తం సురేష్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెంతల కొమురరెడ్డి ఎస్ టీ సెల్ మండల అధ్యక్షులు బౌసింగ్ మండల కార్యదర్శి జెట్టి రామూర్తి మాజీ సర్పంచ్ ఎరుకల రవీందర్ బత్తిని మల్లయ్య వడ్లురి రమేష్ పోగుల కుమారస్వామికృష్ణ ఇమ్మడి కుమారస్వామి మధు కొలిపాక రఘుపతి వైనాలపవన్ నల్లగొండ సుధాకర్ గండు మహేందర్ అంగోత్ రఘు బోట్ల కుమారస్వామి సారయ్య మొగిలి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అండగా ఉంటా..అభివృద్ధి చేసి చూపిస్తా..





**- పోరిక బలరాం నాయక్**

**ములుగు/నూగూరు వెంకటాపురం/ఏప్రిల్ 13/ అక్షరం న్యూస్:** మారుమూల ప్రాంత ప్రజల సంక్షేమం,అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని మహ బూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ అధ్య క్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణలతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పదేళ్లపాటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు అవకాశం ఇస్తే ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని విస్మరించారన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎంపీలుగా ఉన్న సీతారాం నాయక్,కవితలు ఈ ప్రాంత అభివృద్ధికి పైసా ఖర్చు చేయలేదని విమర్శించారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు ఈ ప్రాంత అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశానన్నారు. పూసూరు వద్ద బ్రిడ్జి నిర్మాణం,పాలెం వాగు ప్రాజెక్టు నిర్మాణం, మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాల,జాతీయ రహదారి నిర్మాణం తాను ఎంపీగా ఉండి సాధించానన్నారు. మరోసారి తనను గెలిపిస్తే కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. ఏజెన్సీ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. పాలెం వాగు ప్రాజెక్టు కాలువలను పునర్నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. పొదెం వీరయ్య మాట్లాడుతూ... గెలుపోట ములు సహజ సిద్ధమని అన్నారు. గతం మరిచి ఎంపీ ఎన్నికల్లో కార్యకర్తలు అందరూ కష్టపడి పనిచేయాలని పిలుపు నిచ్చారు. రాహుల్ గాంధీని ప్రధాని మంత్రిగా చేయటమే లక్ష్యంగా పనిచేయాలని కార్య కర్తలకు దిశానిర్దేశం చేశారు. బలరాం నాయక్ ను గెలిపించాలని కార్యకర్తలను కోరారు. మాజీ ఎమ్మెల్సీ బాలసాని మాట్లాడుతూ.. కార్యకర్తలు మితిమీరిన ఆత్మవిశ్వాసంతో ఉండొద్దని హెచ్చరించారు. బలరాం నాయక్ ను గెలిపించేంత వరకు ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన లోపాలను సమీక్షించుకొని గెలుపు కోసం పని చేయాలన్నారు. భేదాభిప్రాయాలను పక్కనపెట్టి అందరూ ఏకతాటిపై కృషి చేస్తే విజయం తప్పక వరిస్తుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి తన లక్ష్యమన్నారు. ఎల్లప్పుడూ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని బాలసాని లక్ష్మీనారా యణ అన్నారు. ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకువెళ్లి బలరాం నాయక్ ను గెలిపించేంతవరకు ప్రతి కార్యకర్త విశ్రమించోద్దని అన్నారు. ఈ సమావేశంలో భద్రాచలం నియోజకవర్గం సమన్వ యకర్తలు నల్లపు దుర్గాప్రసాద్,జేష్ఠ సత్యనా రాయణ,వెంకటాపురం జడ్పిటిసి పాయం రమణ,భద్రాచలం మండల అధ్యక్షులు శ్రీనివాస్, ములుగు జిల్లా నాయకులు చింతిర్యాల రవికుమార్,మన్యం సునీల్, చిడెం మోహన రావు,చిడెం సాంబశివరావు,వాజేడు మండల అధ్యక్షులు బొల్లె దేనార్జన్,యువజన నాయ కులు బాలసాని వేణు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు,గార్లపాటి రవి,తదితరులు పాల్గొన్నారు.

# జోరందుకున్న వరి కోతలు



**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 13 (అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని యాసంగి సీజన్లో సాగు చేసిన వరి పంట కోతలు ప్రారంభమయ్యాయి సీజన్ ప్రారంభంలో వేసిన పంట చేతికందితుండగా మిగతా చోట్ల కొంత ఆలస్యం కానున్నాయి కొన్ని గ్రామాలలో పైర్లు ఇప్పుడిప్పుడే ఈయనకి దశలో ఉంది ప్రస్తుతం వాతావరణం అనుకూలంగా ఉండడంతో అన్నదాతకు వరి కోతపై దృష్టి సాధించారు వరి కోతలు క్రమంగా ఊపందుకుంటుంది అధికారులు సైతం దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు చేతికి అందిన పంట కొందరు కొనుగోలు కేంద్రాలకు తరలిస్తుండగా మరికొంతమంది నేరుగా మిల్లర్లకు విక్రయిస్తున్నారు మిల్లర్లు సైతం పచ్చి వడ్లను కొనుగోలు చేయడం కోసం మొగ్గు చూపుతున్నారు అదేవిధంగా తెగుళ్ల ప్రభావంతో కొంత దిగుబడి తగ్గిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వాతావరణంలో మార్పుల వల్ల వరిలో మోగి పురుగు ఉధృతంగా ఆశించి దీంతో కంకి ఊసపోవడం తెల్లగా మారిందని అత్యధిక శాతం విస్తీర్ణంలో వరి పొలాలుకు ఈ మోగి పురుగు బారిన పడ్డాయి అలాగే వరి కంకి పూత దశలో మోగి పురుగు తెగులు పంటకు సోకింది ఈ శిలీంద్రం కంకి కింది భాగాన ఆశించడంతో గింజ పాలు పోసుకోకుండా తాలు పోయి ఈ తెగుళు వల్ల దిగుబడి తగ్గిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కొంతమంది రైతులు ఎన్నిసార్లు పురుగుల మందు పిచికారి చేసిన మోగి పురుగు మెడ విరుపు తెగులు ఉధృతి తగ్గలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనా చేతికందిన పంటను రైతులు వెనువెంటనే కోసి కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు అదేవిధంగా మ్యాచరు వచ్చిన ధాన్యాన్ని వెంటనే ఎప్పటికప్పుడు కొనుగోలు చేపట్టాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని పలు రైతుల కోరుతున్నారు.

# అబద్దాల పునాదులపై కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

**-కొట్లాడి సాధించిన తెలంగాణలో పది ఏళ్లలో అభివృద్ధి చేశాం..**
**-ఐదేళ్లలో బండి సంజయ్ కరీంనగర్ కు గుడి...బడి తేలేదు..**
**-కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్..**

**హుస్నాబాద్ /సిద్దిపేట ఏప్రిల్ 13(అక్షరం న్యూస్ ):** హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ విద్యార్థి యువజన చైతన్య సదస్సును గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ఉద్దెర మాటలు,అడ్డగోలు హామీలిచ్చి ఆరు గ్యారెంటీల అబద్దాల పునాదులపై కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని,ప్రజలను మాయచేసి మభ్యపెట్టిందని, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేయకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.నీళ్లు,నిధులు, నియామకాల కోసమే 2001లో తెలంగాణ ఉద్యమం పుట్టిందని, 14 ఏళ్ళు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గోదావరి, కృష్ణ నదులపై కాళేశ్వరం, పాలమూరు -రంగారెడ్డి ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మాణం చేసి కోటి ఎకరాలకు సాగునీళ్లు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులు తేవడం జరిగిందని, పదేళ్ళలో 1.61లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగిందని, మరో 30 వేల ఉద్యోగాలకు గత ప్రభుత్వం పరీక్షలు కూడా నిర్వహించిందని తెలిపారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే కరెంటు కోతలు మొదలయ్యాయని అన్నారు.2014 లో నేను ఎంపీగా గెలిచిన తర్వాత కొత్తపల్లి నుంచి మనోహర బాద్ వరకు రైల్వే లైన్, కరీంనగర్ చుట్టుపక్కల నాలుగు జాతీయ రహదారులు, వెయ్యి కోట్లతో కరీంనగర్ కు స్మార్ట్ సిటీ తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు.నేను ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ లో ట్రిబుల్ ఐటీ మంజూరు చేయించి, 50 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయిస్తే ప్రస్తుత ఎంపీ బండి సంజయ్ పట్టించుకోక పోవడంతో బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు తరలించిందని అన్నారు.

కరీంనగర్ పార్లమెంట్ పరిదీలో బండి సంజయ్ ఒక్క గుడి తేలేదు,ఒక్క నవోదయ పాఠశాల తేలేదని పేర్కొన్నారు. బండి సంజయ్ కి యువకులు, విద్యార్థుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా కూడా కేంద్రం నుంచి నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఎందుకు తేలేదని ప్రశ్నించారు.హైదరాబాద్ కు ఇతర రాష్ట్రాల వారు వివిధ స్కిల్ డెవలప్ మెంట్ కోర్సులు నేర్చుకుని వచ్చి 30లక్షల మంది ఉద్యోగాలు చేస్తున్నారని అన్నారు.తెలంగాణ లో నలుగురు బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ ఇంకా 23 నవోదయ విద్యాలయాలు ఎందుకు తీసుకురాలేకపోయారని అన్నారు.కేంద్రంలో 400ల సీట్లు వస్తున్నాయని ప్రధాని మోడీ అంటున్నారు..అందులో బండి సంజయ్ లేకున్నా అయ్యేది ఏం లేదన్నారు.

ఐదేళ్లలో ఐదు రూపాయలు కూడా తీసుకురాని బండి సంజయ్ ఏ అర్హతతో ప్రజలను ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు.పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతు వినిపించాలంటే ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది.**
-తెలంగాణఉద్యమకారుడు,రాజకీయవిశ్లేషకుడు వి.ప్రకాష్..

కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో అబద్దాలు అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టిందని అన్నారు.రెండు లక్షల రైతు రుణమాఫీ, రైతుభరోసా?15000, మహిళలకు?4000ల పెన్షన్, నిరుద్యోగ భృతి, ఐదు వందలకు సిలిండర్, రైతుకూలీలకు ?12000లు వంటి హామీలు ఇచ్చి ఇప్పుడు అమలు చేయడం లేదన్నారు.ఐదేళ్ల కాలంలో కరీంనగర్ ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఒక్క గుడి.. బడి తేలేదన్నారు. పార్లమెంట్ లో ప్రజా సమస్యలపై బండి సంజయ్ ఎన్నడూ మాట్లాడలేదని బండి సంజయ్ కి ప్రజల సమస్యలు పట్టవని పార్టీ కోసమే బండి సంజయ్ పని చేస్తారని పేర్కొన్నారు.పార్లమెంట్ లో ప్రజల సమస్యలపై రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రశ్నించే గొంతు ఉండాలంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బోయినపల్లి వినోద్ కుమార్ ని ఎంపీగా గెలిపించాలని కోరారు.

**వినోదన్నను గెలిపిస్తేనే,పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతు వినిపిస్తుంది: ఎమ్మెల్సీ తక్కళ్ళపల్లి రవిందర్ రావు..**

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బోయినపల్లి వినోద్ కుమార్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు.కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ ఐదేళ్లలో ఐదు కొత్తలు తేలేదని.కరీంనగర్ ను స్మార్ట్ సిటీ చేయడంతో పాటు అన్నీ రంగాల్లో అభివృద్ధి చేసిన బోయినపల్లి వినోద్ కుమార్ నే గెలిపించాలన్నారు.

**బీజేపీ తెలంగాణ లో నయాపైసా అభివృద్ధి చేయలేదు: మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్..**

కేంద్రంలో పదేళ్లు బీజేపీ అధికారంలో ఉంది.. ఈ పదేళ్ళలో బీజేపీ తెలంగాణ లో నయాపైసా అభివృద్ధి చేయలేదు.ఐదేళ్లు బండి సంజయ్ ఎంపీగా ఉండి ఐదు రూపాయలు నిధులు తేలేదు.పార్లమెంట్ లో తెలంగాణ ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతు వినిపించాలంటే బోయినపల్లి వినోద్ కుమార్ ని ఎంపీగా గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కళ్ళపల్లి రవిందర్ రావు, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, రాజకీయ విశ్లేషకులు వి.ప్రకాష్, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కర్ర శ్రీవారి,దరువు ఎల్లన్న, ఏనుగుల రాకేష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు,మాజీ సర్పంచ్ లు, విద్యార్థి నాయకులు యువకులు పాల్గొన్నారు.





# స్వర్గీయ శ్రీపాదరావు 25వ వర్ధంతి సభలో మండల నాయకులు

**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 13 (అక్షరం న్యూస్):** మంథని నియోజకవర్గ స్థాయిలో సర్గీయ శ్రీ పాదరావు 25వ వర్ధంతి సందర్భంగా ఓదెల మండల కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ఉద్యమకారులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో స్వర్గీయ శ్రీపాదరావుకు ఘనంగా నివాళులర్పించారు అనంతరం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం శివకిరన్ గార్డెన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు ఈ కార్యక్రమనికి హాజరై రాష్ట్ర ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిసి వారిని సాలువతో సన్మానం చేసి పలు డిమాండ్లతో కూడిన పత్రాన్ని ఇచ్చిరు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఉంటుందని పెద్దపెల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు ప్రజా ప్రభుత్వంలో తమను గుర్తించి న్యాయం చేయాలని కోరారు... ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల పొరం రాష్ట్ర కన్వీనర్ మరియు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం , మంథని డివిజన్ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి , పెద్దపల్లి పార్లమెంటు కన్వీనర్ బత్తుల శంకర్ , రాష్ట్ర కార్యదర్శి అక్కపాక లక్ష్మి , దొబ్బేటి చంద్రకళ , మూషిక ఈశ్వర్ అక్క , జిల్లా కార్యదర్శి బుర్ర స్వరూపా , అడ్వైజర్ , బొల్లవరం భాస్కర్ రావు , జాడి జంపయ్య , పల్లే రాజయ్య , ఇట్టేం గట్టయ్య యాదన్ , జిమ్మిడి కొండయ్య , కాజీపేట సాంబయ్య , రామడుగు మారుతి , మంథని విజయకుమార్ , కందుల సదాశివ్ , కందుల అశోక్ , వీర్ల రవీందర్ , తాటి బుచ్చయ్య గౌడ్ , మట్ట రాజయ్య , మాస్క్ రాజు , గుర్రం దేవేందర్ , రోడ్డ లింగయ్య , గాజుల శ్రీనివాస్ , టూన్ల సారయ్య , గుడిసె గట్టయ్య , గొర్రె రమేష్ , కుడిమెథ సరస్వతి , చంటి నరసమ్మ , గుర్రం స్వరూప , జాడి విజయ , పరశ విజయ , ఎండి ఖలీజా , మారం సువచ్చల , లింగన్నపేట సారదా , కండెల సమ్మయ్య , అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# డిస్ట్రిక్ట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో 3723 కేజీల నిషేధిత గంజాయి దహనం

**- దీని విలువ 9 కోట్ల 31 లక్షల రూపాయలు...**
**- ఎస్పీ రోహిత్ రాజు...**

**భద్రాద్రి కొత్త గూడెంజిల్లా/కొత్తగూడెం/ఏప్రిల్13/అక్షరం న్యూస్ :** జిల్లాలోని 13 పోలీస్ స్టేషన్లలో నమోదైన 55 కేసుల్లో వివిధ సందర్భాల్లో నిందితుల వద్ద నుండి సీజ్ చేసిన 3,723 కేజిల నిషేధిత గంజాయిని శనివారం హేమచంద్రాపురం గ్రామ శివార్లలోని నిర్మానుష అటవీ ప్రాంతంలో పర్యావరణ కాలుష్య నియంత్రణా నిబంధనలను పాటిస్తూ జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేశారు. దహనం చేసిన నిషేధిత గంజాయి విలువ సుమారుగా 9 కోట్ల 31 లక్షల రూపాయలు ఉంటుంది. జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ రోహిత్ రాజు, సభ్యులైన భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కోర్టు వారి అనుమతి తీసుకుని ఈ నిషేధిత గంజాయిని శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు దశల వారీగా విభజించి దహనం చేశారు. ముందుగా జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ అయిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, పోలీస్ స్టేషన్ల వారీగా కొన్ని భాగాలుగా విభజించిన గంజాయిని హెడ్ క్వార్టర్స్ నందు తూకం వేసి పరిశీలించారు. అనంతరం దహనం కొరకు సిద్ధం చేసిన మొత్తం గంజాయిని దగ్గర్లోని అటవీ ప్రాంతానికి తరలించి తగలబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ లోని నియమ నిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయిని దహనం చేయడం జరిగిందనన్నారు. కొందరు అక్రమార్జనలో భాగంగా గంజాయిని విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్నారని,ఈ విధంగా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం జిల్లా వ్యాప్తంగా రహస్య బృందాల్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపై మత్తుకు బానిసలై గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజు, డిఎస్పీలు రెహమాన్,సతీష్ కుమార్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, సీఐ శ్రీనివాస్, ఆర్ఐలు,సీఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## శనీశ్వర స్వామికి తిల తైల అభిషేక పూజలు



**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 13(అక్షరం న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా బిజినెపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో శ్రీ క్రోదినామ సంవత్సరం చైత్రమాసం పంచమి శనివారం శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల అభిషేకాలు పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధానఅర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ శ్రీక్రోధీనామ సంవత్సరంలో నవ నాయకులలో శనేశ్వర స్వామి వారు మంత్రిగా వ్యవహరిస్తున్నారని,ఈ సంవత్సరంలో శనేశ్వరుని అన్ని రాశుల వారు, అన్ని నక్షత్రాల వారు తప్పనిసరిగా శనేశ్వర స్వామి దర్శనం,పూజించడం శ్రేష్టకరమని అన్నారు.శనేశ్వర స్వామికి,పరమ శివునికి పూజలు చేయడం విశేషపుణ్య ఫలితం అన్నారు.శనివారం అష్టమి,నవమి, త్రయోదశి,చతుర్దశి అమావాస్య తిథులు వచ్చిన రోజు స్వామివారిని పూజించడం విశేష శ్రేష్టకరమని, ఆతిథులలో ప్రత్యేకత అన్నారు.భక్తుల జన్మ రిత్యా,గోచార రీత్యా అర్థాష్టమ శని,అష్టమశని, ఏలినాటి శనిగ్రహదోషాలు తొలగుటకు,శనిగ్రహ శాంతి కొరకు శనేశ్వర స్వామినీ నువ్వులనూనె,జిల్లేడుపూలు,జమ్మి ఆకులతో ఈరోజు పూజించారని అన్నారు.తదుపరి భక్తులు బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే రుద్రాభిషేక పూజలు,అర్చనలు ప్రత్యేకంగానిర్వహించినట్లు ఆయనతెలిపారు.గణపతి,నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.వివిద ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తెల్లవారు జముననుండి స్వామివారికి ప్రత్యేకంగా అభిషేకాలు,అష్టోత్తర, అర్చనలు పూజలుచేశారు.శివ స్వాములు పరమశివుని పూజలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలోఆలయ చైర్మన్ గోపాలరావు,గ్రామ ఆలయకమిటీ సభ్యులు, వీరశేకర్,ప్రభాకర చారి, పుల్లయ్య,ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,జయంత్, గ్రామస్తులు రెవెల్లి శ్రీకాంత్ రెడ్డి,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు,మహిళలు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

## పోలీసుల కవాతు..



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 13 (అక్షరం న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు భీమదేవరపల్లి మండలంలో శనివారం కవాతు నిర్వహించారు. ఎల్కతుర్తి సీఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సీఆర్పీఎఫ్ బలగాలతో పాటు స్థానిక పోలీసులు మండలంలోని ముల్కనూర్, కొత్తకొండ, వంగర గ్రామాల్లోని పురవీధుల్లో కవాతు నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని సీఐ ప్రవీణ్ కుమార్ కోరారు. ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చట్టవిరుద్ధమైన కార్యక్రమాల సమాచారం అందించాలని ప్రజలను కోరారు.ముల్కనూర్, వంగర ఎస్సైలు సాయిబాబు, వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మరణించిన మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా ఏప్రిల్ 13 అక్షరం న్యూస్ :** మిత్రుడు మరణించడని తెలిసి వాళ్ల కుటుంబానికి ఏదో విధంగా ఆదుకోవాలనే ఉద్దేశంతో వారి కుటుంబానికి 2005 బ్యాచ్ కి చెందిన పదవ తరగతి మిత్రబృందం 20,000 వేల ఆర్థిక సహాయం అందించి కుటుంబాన్ని ఓదార్చి మానవత్వం చాటుకున్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన మెట్టు రాములు 35 ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.నిరుపేద కుటుంబం కావడంతో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో 2005 సంవత్సరం చదివిన అతని మిత్రబృందం ఆయన కుటుంబానికి 20,000 వేల రూపాయలను శనివారం రోజున ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఆర్థిక సహాయం అనంతరం వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోలి నరేష్, వడ్లూరి సాగర్, జనగామ అన్వేష్, కల్వల సందీప్, కొంతం మధుకర్ ఉన్నారు

## ట్రైకోడెర్మా విరిడెతో తెగుళ్ల నివారణ

**మెదక్,బ్యూరో, చిలిపిచేడ్, ఏప్రిల్12, అక్షరం ( న్యూస్):** రైతులు తమ పొలాలలో ట్రైకోడెర్మా విరిడె వాడుకోవాలని వ్యవసాయ కళాశాల విద్యార్థులు తెలిపారు. తాడ్వాయి మండలం కృష్ణాజివాడి గ్రామంలోని రైతుల పొలంలో విద్యార్థులు ట్రైకోడెర్మా విరిడె తో తెగుళ్ల నివారణ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ వివిధ పంటల్లో శిలీంధ్రపు తెగుళ్లైన ఎండు తెగులు, వేరుకుళ్లు తెగుళ్లను సమర్ధవంతంగా అరికట్టటానికి ట్రైకోడెర్మావిరిడి జీవ శిలీంధ్రం ఎంతో ఉపయోగపడుతుంది అని తెలిపారు. తెల్లటి పొడి రూపంలో మార్కెట్లో వివిధ పేర్లతో రైతులకు అందుబాటులోవుంది అని తెలిపారు. దీన్ని పశువుల ఎరువులో కలిపి భూమిలో తేమ వున్నప్పుడు దుక్కిలో వెదజల్లితే భూమి ద్వారా వ్యాప్తిచెందే శిలీంద్రపు తెగుళ్లను నాశనంచేస్తుంది అని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు భాను రాజు,భాను ప్రసాద్,రాకేష్,రమేష్,సుంకరి రమేష్ , నవీన్ విద్యార్థులు శిరీష,శ్రావణి, సరితా, సారిక సాయి ప్రియ తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు కాంగ్రెస్ దే..



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఏప్రిల్ 13/ అక్షరం :** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి అఖండ మెజార్టీతో గెలవడం ఖాయమని దేశంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాస్తవానికి గ్రామానికి నలుగురు చొప్పున ముఖ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని తలిచిన అది సాధ్యం కాకపోవడంతో ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చి చూస్తుండగానే వంద రోజులు దాటిపోయిందని ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేస్తామని తెలిపారు. ఒక పద్ధతి ప్రకారం గ్రామీణ ప్రాంతంలో సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. క్లస్టర్లుగా విభజించి సమస్యలన్నీ పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు కక్ష సాధింపులు ఉండమన్నారు. వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు వస్తాయని సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాలు గెలుచుకోవడం లక్ష్యంఅన్నారు తాను ఏ రకంగా సహకరించాలని తెలుసుకోవడానికి ఈ సమస్యను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇకపై వారానికి రెండు రోజులు నియోజకవర్గంలో పర్యటించి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో నాలుగు మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు జొన్నలగడ్డ రవి బండి జగదీష్ చావా రామకృష్ణ ఏనుగు వెంకటరెడ్డి ప్రతాపనేని రఘు బోడ వెంకన్న కొప్పుల చంద్రశేఖర్ అశోక్ నాయక్ తమ్మినేని నవీన్ మద్ది వీరారెడ్డి యాదల లింగయ్య అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఎవరైనా భారీ మెజారిటీతో గెలిపించాలి

- పార్టీ నిర్ణయానికి కట్టుబడి గాంధీ కుటుంబానికి విధేయత చాటాలి....
- మిషన్ భగీరథ పేరుతో గత ప్రభుత్వం 45 వేల కోట్ల ప్రజా సొమ్ము కొల్లగొట్టింది మంత్రి : పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ ఏప్రిల్.13/ అక్షరం న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి ఎవరైనా క్రమశిక్షణతో పని చేసి భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. కొత్తగూడెం పర్యటనలో భాగంగా శనివారం చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీ లోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాపు కార్యాలయంలో కొత్తగూడెం నియోజకవర్గంలోని కొత్తగూడెం, పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండలాల వారిగా కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసారు. అనంతరం ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి ఎవరైనాసరే ప్రతి కార్యకర్త చిత్తశుద్ధితో పనిచేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ నిర్ణయానికి కట్టుబడి క్రమశిక్షణతో గాంధీ కుటుంబానికి విధేయత చాటాలని పిలుపునిచ్చారు. ఆనాడు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని అనుకుని ఉండి ఉంటే రెండు సార్లు ప్రధానమంత్రి గా కొనసాగే వారని ,కానీ దేశ ప్రజల బాగు కోసం, దేశ అభివృద్ధి కోసం ప్రధాని పదవిని కదన్నారని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ,రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని అనుకునే ప్రతి కార్యకర్త చిత్త శుద్ధితో పనిచేయాలని పిలుపునిచ్చారు. మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పొత్తులో భాగంగా సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు కు టికెట్ కేటాయించినప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త ఎన్ని ఇబ్బందులు ఉన్నా తట్టుకుని , నా పిలుపు మేరకు చిత్తశుద్ధితో కృషి చేసి గెలిపించారణి , కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత ప్రకటించిన ఆరు గ్యారెంటీ లలో ఐదు గ్యారంటీలను అమలు చేసిందని , చిత్తశుద్ధితో పనిచేసిన ప్రతి కార్యకర్తకు తగిన స్థానం కల్పిస్తామని భరోసానిచ్చారు. మిషన్ భగిరథ పేరుతో గత ప్రభుత్వం సుమారు 45 వేల కోట్ల ప్రజల సొమ్మును కొల్లగొట్టిందని .రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, తెల్లం వెంకటరావు, జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు ,డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ రావు, తుళ్లూరు బ్రహ్మయ్య, తూము చౌదరి, ఆళ్ల మురళి, పెద్ద బాబు, చీకటి కార్తీక్, పాల సత్యనారాయణ, బాల ప్రసాద్, సుందర్ లాల్ కోరి, ఐఎన్టియుసి నాయకులు ఎండి రజాక్, పితాంబరం, విప్లవ రెడ్డి, సోమిరెడ్డి, నాగిరెడ్డి, ప్రభాకర్, కిరణ్, విజేందర్, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎన్నికల సన్నాహక సమావేశం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 13:** పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ ఘనవిజయానికి నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పార్టీ నేతలు కోరారు. శనివారం మండలంలోని కోడూర్, కంచనపల్లి, గబ్బెట, రామన్న గూడెం, కన్నాయపల్లి, భాంజీపే గ్రామాల్లో క్లస్టర్ ఇంచార్జీ ముసిపట్ల విజయ్, జాఫర్ గూడెం, మంగళిబండతండా, పత్తేషాపురం గ్రామాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్ పార్టీ శ్రేణులతో కలసి జనగామ ఎమ్మెల్యే, స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం ఇంచార్జీ పల్లా రాజేశ్వర్రెడ్డి ఆదేశాల మేరకు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో వారు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణా స్పూర్తితో పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన భాధ్యత అందరి పై ఉందని దీనికి అనుగుణం పనిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జీ మేకల కళింగరాజు, నాయకులు కందుకూరి ప్రభా కర్, మడ్లపల్లి సుని త– రాజు, చిట్యాల స్వామి, నాగరాజు వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించాలి...

- కూరపాటి రంగారాజు



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 13 (అక్షరంన్యూస్):** ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన వనరులు సమకూర్చి వాటిని బలోపేతం చేయడం మన కర్తవ్యం అని టీఎన్జీవో పూర్వ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, కుర్నవల్లి గ్రామ వాస్తవ్యులు కూరపాటి రంగరాజు పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జె ఝాన్సీ రాణి అధ్యక్షతన నిర్వహించిన ఒక కార్యక్రమంలో రంగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడానికి,తగిన వనరులు,సౌకర్యాలు కల్పించడానికి ఎన్ ఆర్ ఐ లు, పూర్వ విద్యార్థులు విద్యావేత్తలు, విద్యాభిలాషులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ రాణి మాట్లాడుతూ గత సంవత్సరం ప్రమోషన్లలో ఖాళీ అయిన గణితం ఉపాధ్యాయ పోస్టు కు కూరపాటి సత్యనారాయణ రాజు వారి తల్లిదండ్రులు కూరపాటి కోటంరాజు, సీతారావమ్మ వారి పేర్ల మీద 50 వేల రూపాయల విరాళాన్ని గణిత బోధన చేసిన వాలంటీర్ కు అందజేయడం జరిగిందన్నారు.రాబోయే విద్యా సంవత్సరంలో కూడా పాఠశాల అవసరాలకు ఇతోదికంగా సహకరిస్తానని తెలియజేశారు. పాఠశాల విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకొని తమ భవిష్యత్తును తీర్చిదిదుకోవాలని కోరారు..ఈ కార్యక్రమంలో, గ్రామ పెద్దలు, విద్యావేత్తలు విద్యాభిలాషులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు పుల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, ఐలూరి శివారెడ్డి, కృష్ణార్జునరావ్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఓపి నిర్వహించిన జీవి.రాఘవయ్య



**భద్రాద్రికొత్తగూడెం,పినపాక, ఏప్రిల్ 13(అక్షరంన్యూస్ ) :** సీఆర్పీఎఫ్ ఇన్స్పెక్టర్ జీవి రాఘవయ్య ఆధ్వర్యంలో ఏడూళ్ల బయ్యారం హెడ్ కానిస్టేబుల్ దిలీప్ కుమార్ తో కలిసి ఆర్ఓపి నిర్వహించారు.బయ్యారం నుండి పినపాక, గోవిందపురం వరకు రోడ్ మార్చ్ నిర్వహించారు. బ్రిడ్జిలను కలవట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ప్లాటోన్ కమాండర్ ఇన్స్పెక్టర్ రాఘవయ్య సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిపి మండల్ సిఫార్సులు అమలు చేయాలి

- రెగ్యులేటర్ మార్కెట్ తో వినియోగదారులకు లబ్ధి
- జికెఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్
- పెద్దపల్లిలో జికెఎస్ఎస్ ఆవిర్భావ వేడుకలు.



**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 13 అక్షరం న్యూస్:** ప్రభుత్వానికి గొర్రె కాపరులకు మధ్య వారధిలా బిపి మండల్ సిఫార్సుల అమలు కోసమే గొర్రె కాపరుల సంక్షేమ సంఘం ఆవిర్భవించినట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ తెలిపారు గొఱ్ఱెల కాపరుల సంక్షేమ సంఘం 4వ ఆవిర్భావ దినోత్సవం బిపి మండల్ 42వ వర్ధంతిని పెద్దపల్లి జిల్లా కేంద్రం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద గొఱ్ఱెల కాపరుల సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు వేల్పుల నాగరాజు యాదవ్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు ముఖ్య అతిథిగా మారం తిరుపతి యాదవ్ హాజరై జెండా ఆవిష్కరణ చేశారు బిపి మండల్ 42వ వర్ధంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీమాన్ తో కలిసి మండల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా తిరుపతి యాదవ్ మాట్లాడుతూ గొర్రెల కాపరులకు సంక్షేమం అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తామని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రెగ్యులేటర్ మార్కెట్ ఆవశ్యకతపై వివరించామన్నారు. రెగ్యులేటర్ మార్కెట్ తో గొర్ల కాపరులు మాంస వినియోగదారులు తూకం పద్ధతిలో గొర్రెలను మేకలను కొనుక్కునే అవకాశం దొరుకుతుందని తద్వారా రైతులకు వినియోగదారులకు సరైన న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ మార్కెట్లను ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల అనుసంధానంతో నిర్వహించినట్లయితే సహకార సంఘాలు ఆర్థికంగా బలోపేతమవుతాయని ముఖ్యమంత్రికి వివరిస్తూ లేఖ రాయడం జరిగిందని అన్నారు రెగ్యులేటరీ మార్కెట్ ఏర్పాటు కోసం నిరంతరం పోరాటం చేస్తామని సంఘాల ఆర్థిక బలోపేతం కోసమే జికెఎస్ఎస్ పనిచేస్తుందని బిపి మండల్ సిఫార్సుల అమలు కోసం పోరాటం చేఇస్తామని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీమాన్ మాట్లాడుతూ బిపి మండల్ సిఫారసులు అమలయితే దేశంలో బీసీలు ఆర్థికంగా సామాజికంగా ప్రజా ప్రతినిధులుగా అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వేల్పుల నాగరాజు యాదవ్ మేకల నరసయ్య యాదవ్ అట్ల సాగర్ యాదవ్, ఆవుల రాజేష్, బత్తిని లక్ష్మణ్ తమ్మనవేని అంజి కొమ్మ లచ్చయ్య మల్లెత్తుల ఐలయ్య కాల్వ కొమురయ్య గంగనేని రఘు కొమ్మ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన మెట్టుపల్లి బిఆరెస్ నాయకులు..



**శంకరపట్నం/ కరీంనగర్/ ఏప్రిల్ 13 (అక్షరం న్యూస్):** శంకరపట్నం మండలం మెట్టుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొయ్యడ కుమార్ యాదవ్ పాటు బిఆరెస్ పార్టీ నాయకులు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి,కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరినారు.ఈ సందర్భంగా బండి సంజయ్ వారిని కాశాయ కండవలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మాజీ వార్డు సభ్యులు మాడ శ్రీకాంత్ రెడ్డి, చిప్పబత్తిని శ్రావణ్ కుమార్, కొత్త సారయ్య లతోపాటు మాడ రవీందర్ రెడ్డి, కొండపాక రాజయ్య, కానుగంటి నారాయణరెడ్డి, కొక్కొండ నరేందర్, ఇట్టవేణి రాజయ్య, ఊకంటి తిరుపతి, తాటికొండ సంపత్, సూరం రాజంబాబు, బోనగిరి ప్రవీణ్, అర్కండ్ల గ్రామానికి చెందిన నెదురు అనిల్ చేరినారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గొంగడి కృష్ణారెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు ఎనిగుల అనీల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, మండల నాయకులు దొంగల రాములు, దాసారపు నరేందర్, సారయ్య, కొయ్యడ అశోక్, జైపాల్, చెర్ల శ్రీనివాస్ రాసమల్ల శ్రీనివాస్ లతో పాటు వివిధ గ్రామాల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## విందు ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం...



**ఖమ్మం/ వైరా ఏప్రిల్ 13 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా వైరాలో ని తల్లాడ రోడ్డులో వేబ్రిడ్జి పక్కన నూతనంగా ఏర్పాటుచేసిన విందు ఫ్యామిలీ రెస్టారెంట్ ను రెస్టారెంట్ నిర్వాహకులు చెరుకూరు వెంకటేశ్వరరావు మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ ప్రారంభించారు .ఈ సందర్భంగా రెస్టారెంట్ ప్రారంభం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులు వెంకటేశ్వరరావు గోపి మాట్లాడుతూ పట్టణ మరియు గ్రామీణ ప్రాంత ప్రజలకు అనుగుణంగా పసందైన వంటకాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ చెరుకూరి చలపతిరావు, వర్తక సంఘం ప్రముఖులు వనమా విశ్వేశ్వరరావు, రామకృష్ణ, మిట్టపల్లి కిరణ్ , విజయ్, రామకృష్ణ, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డితో ఇందిర భేటీ



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 13:** హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు ఆయనను శనివారం టిపిసిసి ప్రధానకార్యదర్శి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిరా మర్యాదపూర్వకంగా కలిశారు, ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు వరంగల్ఎంపీ అభ్యర్థి కడియం కావ్యకు సహకరించి ఆమెగెలుపు కొరకు కృషి చేయవలసిందిగా సింగపురం ఇందిరా ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు, అదేవిధంగా తప్పకుండా ప్రభుత్వంలో ఉన్నతమైన స్థానం సింగపురం ఇందిరా కు కల్పిస్తానని, కార్యకర్తలు ఎవరు ఆందోళన చెంద వద్దని, వారికి అండగా ఉండి, అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని, త్వరలోనే ఇందిరాకు సముచిత, స్థానం కల్పిస్తానని సీఎం రేవంత్ రెడ్డి భరోసానిచ్చారు. ఈభేటీలో మంత్రి కొండా సురేఖ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609